RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం


PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 22 నవంబర్ 2025 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:145

## రాష్ట్రపతికి స్వాగతం పలికిన సీఎం రేవంత్, గవర్నర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్ పర్యటనకు వచ్చిన రాష్ట్రపతితి ద్రౌపదీ ముర్ముకు బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, నగర మేయర్ విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## 25న తెలంగాణ కేబినెట్

హైదరాబాద్,నవంబర్ 21 తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవడానికి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25న కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలు, బీసీలకు 42% కోటా విషయంలో చట్టపరమైన సవాళ్లు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి వంటి కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. కేబినెట్ సమావేశం సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర సెక్రటేరియట్‌లో జరగనుంది. ఈ నెల 26న గ్రామ పంచాయతీల సర్పంచ్ ఎన్నికలకు మొదటి నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. తెలంగాణ ప్రభుత్వం, సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్ పరిమితిని పాటించేందుకు, డెడికేటెడ్ బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లను ఖరారు చేయనుంది. ఈ నివేదిక పంచాయతీలు, వార్డుల వారీగా ూఅ (సుమారు 15-16%), ూు (6-10%) మరియు ఃఅ (ప్రస్తుత 27% వరకు)లకు సిఫార్సులు చేస్తూ మొత్తం 50% మించకుండా ఉండేలా తెలంగాణ ప్రభుత్వానికి డెడికేటెడ్ కమిషన్ నివేదికసమర్పించింది.

ఈసీ డిసెంబర్ 20లోపు 3 విడతల్లో 12,733 గ్రామ పంచాయతీలు , 1,12,288 వార్డుల్లో పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధమైంది.తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు చాలా కాలం నుంచి ఆలస్యం అవుతున్నాయి. 2023 డిసెంబర్‌లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బీసీలకు 42% రిజర్వేషన్‌ను ప్రధాన హామీగా చేసింది. ఈ హామీని అమలు చేయడానికి ఆగస్టులో అసెంబ్లీలో 'తెలంగాణ మున్సిపాలిటీస్ (తృతీయ సవరణ) బిల్ 2025, 'తెలంగాణ పంచాయతీ రాజ్ (తృతీయ సవరణ) బిల్ 2025'లను పాస్ చేసింది. ఇవి 50% మొత్తం కోటా పరిమితిని తొలగించి బీసీలకు 42% కోటా గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు సహా అమలు చేయాలని ప్రతిపాదించాయి. అయితే, ఈ బిల్లులు గవర్నర్ పెండింగ ?లో పెట్టారు. రాష్ట్రపతికి పంపారు. అనుమతి ఆలస్యంతో, ప్రభుత్వం ఊ మి. నో. 9 జారీ చేసి 42% కోటాను అమలు చేసింది. తెలంగాణ హైకోర్టు ఈ ఊపై స్టే ఆదేశాలు జారీ చేసింది. ఇది 50% మొత్తం కోటా పరిమితిని మేల్కొల్పింది. ఫలితంగా, రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ూఇఅ) గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్‌ను ఆపేసింది. ఇది 14 ఓఖఆ పోస్టులు, 27 గ్రామ పంచాయతీలు, 246 వార్డుల్లో ఎన్నికలు ఆగిపోయాయి.సుప్రీంకోర్టు హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింకేబినెట్ సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)పై డీఐబీ కుంభకోణం, ఇతర కేసుల్లో ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరుతూ ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. రైతు భరోసా కేంద్రాలు, గిగ్ వర్కర్స్ బిల్‌లో సవరణలు, తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ప్రారంభం వంటి అంశాలు కూడా అజెండాలో ఉన్నాయి.

## తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి

వార్తా 2 లో




## మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను అభినందించిన రేవంత్ రెడ్డి



**జూబ్లీహిల్స్ (ప్రజాబలం ప్రతినిధి )** జూబ్లీహిల్స్: 4వ EMRSనేషనల్ స్పోర్ట్స్

మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు.

4వ EMRS నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ

అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను సాధించిన తెలంగాణ.

నవంబర్ 15, 2025న ఒడిశాలో జరిగిన 4వ EMRS నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025

పోటీల్లో పాల్గొన్న తెలంగాణలోని 23 EMRS సంస్థలకు చెందిన విద్యార్థులు.


దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్న 22 రాష్ట్రాలలోని 499 EMRS సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు.

మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా%ా% ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు - 07

తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో పాల్గొన్న 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు.వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను ప్రదర్శించిన తెలంగాణ విద్యార్థులు.

మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న తెలంగాణ.

## తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌లు బదిలీ




**హైదరాబాద్ నవంబర్ 21 (ప్రజాబలం ప్రతినిధి ) :** తెలంగాణలో 32 మంది ఐపీఎస్‌లు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అడిషనల్ డీజీగా జయేంద్రసింగ్ చౌహాన్, సీఐడీ డీజీగా పరిమళ హన నూతన్ జాకబ్, పోలీసు అకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా చేతన్ మైలబత్తుల, మహేశ్వరం జోన్ డీసీపీగా కే నారాయణ రెడ్డి, తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా పీవీ పద్మజ, నాగర్‌కర్నూల్ ఎస్పీగా సంగ్రామ్ సింగ్, హైదరాబాద్ సౌత్ జోన్ డీసీపీగా కిరణ్ ప్రభాకర్, మహబూబాబాద్ ఎస్పీగా శబరీష్, కుమ్రంభీం ఆసిఫాబాద్ ఎస్పీగా నిఖిత, టీజీ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఎస్పీగా గిరిధర్, వికారాబాద్ ఎస్పీగా స్నేహా మిశ్రా బదిలి అయ్యారు.హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ డీసీపీగా గైక్వాడ్ వైభవ్, ములుగు ఎస్పీగా కేకన్ సుధీర్ రామ్‌నాథ్, జయశంకర్ భూపాలపల్లి ఎస్పీగా సంకీర్త్, గవర్నర్ ఏడీసీగా పాటిల్ కాంతిలాల్ సుభాష్, పెద్దపల్లి డీసీపీగా రామ్ రెడ్డి, మల్కాజ్‌గిరి డీసీపీగా సీహెచ్ శ్రీధర్, భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్, భువనగిరి అడిషనల్ ఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, జగిత్యాల అడిషన్ ఎస్పీగా శేషాద్రిని రెడ్డి, ములుగు అడిషనల్ ఎస్పీగా శివం ఉపాధ్యాయ, ఆదిలాబాద్ అదనపు ఎస్పీగా మౌనిక, ఏటూరు నాగారం ఏఎస్పీగా మనన్ భట్, నిర్మల్ ఏఎస్పీగా సాయికిరణ్, వేములవాడు ఏఎస్పీగా రుత్విక్ సాయి, సత్తుపల్లి ఏసీపీగా యాదవ్ వసుంధర, టీజీ ట్రాన్స్‌కో ఎస్పీగా శ్రీనివాస్, వనపర్తి ఎస్పీగా సునీత నియామకం అయ్యారు.

## భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలి

### బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్, నవంబరు21 భారతదేశంలో స్వదేశీ వస్తువుల వినియోగం పెరగాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సూచించారు. ప్రజల ఆలోచనా స్వదేశీ వస్తువులని వినియోగించేలా ఉండాలని కోరారు. భారతదేశం ఇతర దేశాల వస్తువుల మీద ఆధారపడకూడదని ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపునిచ్చారని గుర్తుచేశారు.ఇవాళ( శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో ఆత్మనిర్భర్ భారత్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో రామచంద్రరావు, బీజేపీ నేతలు చంద్రశేఖర్ తివారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. యాంటీ ఇండియా ఐడియాలజీ ఉన్నవారికి కాంగ్రెస్ నిన్న ఇందిరా గాంధీ అవార్డులు ఇవ్వడం దుర్మార్గమని మండిపడ్డారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా మనమందరం ముందుకెళ్లాలని సూచించారు. చైనా, అమెరికా తమ ఉత్పత్తులను పెంచి.. ప్రపంచ దేశాలను తమ గుప్పిట్లో పెట్టుకున్నాయని విమర్శించారు. గతంలో మాదిరిగా ఇప్పుడు ఎవరి మీద భారతదేశం ఆధారపడే పరిస్థితి లేదని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ స్వదేశీ ఆయుధాలతో జరిగిందని.. అందుకే ఈ ఆపరేషన్ అంత సక్సెస్ అయ్యిందని రామచంద్రరావు పేర్కొన్నారు.

## భూ భారతి.. భూ హారతిగా మారిందా....నిలదీసిన హరీష్ రావు



హైదరాబాద్ నవంబర్ 21 ఒక్క రైతు కూడా భూ సమస్య వల్ల ఆత్మహత్య చేసుకోకూడదు... రైతుల భూమి హక్కులు 100 శాతం కాపాడతాం అని ఎన్నికల ప్రచారంలో అదరగొట్టిన సిఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయాల వద్ద, తహసిల్దార్ కార్యాలయాల వద్ద జరుగుతున్న రైతు ఆత్మహత్యాయత్నాలు కనిపించడం లేదా..? అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు ప్రశ్నించారు. అధికారంలోకి వస్తే 3 నెలల్లో భూమి సమస్యలు పరిష్కరిస్తామని అన్న హామీ ఏమైందని నిలదీశారు. ఈ మేరకు శుక్రవారం భూమి రిజిస్ట్రేషన్, ఇతర భూ సమస్యలతో ఆత్మహత్యయత్నాలకు పాల్పడుతున్న ఘటనలపై హరీష్‌రావు ప్రకటన విడుదల చేశారు. 'ధరణి'పై అడ్డగోలుగా మాట్లాడి గొప్పగా తెచ్చిన 'భూ భారతి' భూముల సమస్యలు పరిష్కరించడంలో ఎందుకు విఫలమైంది..? అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలు, అడ్డగోలు వసూళ్లతో భూ భారతి 'భూ మేత' అయ్యిందా... భూ భారతి.. భూ హారతిగా మారిందా..? అని నిలదీశారు.

## కాంగ్రెస్ పార్టీకి రివేంజ్ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదు

### రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్ నవంబర్ 21 కాంగ్రెస్ పార్టీకి రివేంజ్ రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఫార్ములా- ఈ రేసు కేసులో కెటిఆర్ నిబంధనలు ఉల్లంఘించారని ఆయన అన్నారు. ఇందులో ఎవరికీ ఎటువంటి అనుమానం అవసరం లేదన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందని ఆయన తెలిపారు. కెటిఆర్‌పై రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, కుట్రపూరితంగానే ఫార్ములా-ఈరేసు కేసులో ఇరికిస్తున్నారని బిఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను మంత్రి కోమటిరెడ్డి ఖండించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు తమను నమ్మి అధికారం ఇచ్చారని, ప్రస్తుతం రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు.

# ప్రజాబలం

22 నవంబర్ 2025 శనివారం


## మాకు లక్ష్మణరేఖ ఉంది...

రాష్ట్ర శాసనసభలు ఆమోదించిన బిల్లులకు సమ్మతి తెలిపే విషయంలో గవర్నర్లకు, రాష్ట్రపతికి న్యాయస్థానం కాలపరిమితిని నిర్దేశించలేదని సుప్రీం కోర్టు తెలిపింది. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నలకు జవాబిస్తూ.. పెండింగ్ బిల్లుల ఆమోదంపై గడువు విధించడం రాజ్యాంగానికి తగదని కోర్టు స్పష్టం చేసింది. అయితే ఈ తీర్పు ద్వారా గవర్నర్‌కు అపరిమిత అధికారం లభించలేదని ధర్మాసనం తేల్చి చెప్పింది. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణ అధికారం ఉన్నప్పటికీ.. కారణం చెప్పకుండా బిల్లులను శాసనసభకు తిరిగి పంపడం కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.ఆర్టికల్ 143 కింద పంపిన ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై సుప్రీంకోర్టు స్పందిస్తూ బిల్లులపై నిర్ణయం తీసుకునేందుకు రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదని తెలిపింది. గవర్నర్ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేశారని పేర్కొంటూ సుప్రీంకోర్టు బిల్లును ఆమోదించలేదని కూడా కోర్టు పేర్కొంది. ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్ పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, ఆర్టికల్ 200/201 ప్రకారం బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు గవర్నర్, రాష్ట్రపతికి కోర్టు కాలపరిమితిని నిర్ణయించలేమని కోర్టు తెలిపింది. బిల్లుపై నిర్ణయం తీసుకునేందుకు వారిని కాలపరిమితిలో బంధించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొంది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లును ఆమోదించవచ్చు, అసెంబ్లీకి తిరిగి పంపవచ్చు లేదా రాష్ట్రపతికి పంపవచ్చు, అయితే అసెంబ్లీ ఏదైనా బిల్లును తిరిగి పంపితే, గవర్నర్ దానిని ఆమోదించాల్సి ఉంటుందని కోర్టు తెలిపింది.బిల్లులకు ఆమోదం తెలిపేటప్పుడు రాష్ట్రపతి లేదా రాష్ట్ర గవర్నర్లు నిర్ణీత సమయాలను పాటించాలని బలవంతం చేయరాదని సుప్రీంకోర్టు బుధవారం ఒక ముఖ్యమైన తీర్పు ఇచ్చింది. వారి చర్యలు "న్యాయబద్ధమైనవి" కాదని, బిల్లు చట్టంగా రూపొందించిన తర్వాత మాత్రమే న్యాయ సమీక్ష ప్రారంభించవచ్చని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టం చేసిందిఆర్టికల్స్ 200 ,201 ప్రకారం కోర్టులు కాలపరిమితితో కూడిన చర్యను నిర్దేశించవచ్చా లేదా అనే దానిపై స్పష్టత కోరుతూ రాష్ట్రపతి సూచనకు ప్రతిస్పందిస్తూ, అటువంటి గడువులను విధించడం రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం అభిప్రాయపడింది. చట్టాన్ని నిర్వహించేటప్పుడు రాజ్యాంగ అధికారులు నిర్ణీత వ్యవధిలో చర్య తీసుకోవాలని న్యాయపరంగా బలవంతం చేయవచ్చనే భావనను ఈ తీర్పు సమర్థవంతంగా పక్కన పెడుతుంది.న్యాయ పరిశీలన పరిమితులను వివరిస్తూనే, కోర్టు నిష్క్రియాత్మకతకు వ్యతిరేకంగా బలమైన హెచ్చరిక జారీ చేసింది. గవర్నర్ నిర్ణయం యోగ్యతలను పరిశీలించలేకపోయినా, "బిల్లులను నిరవధికంగా నిలిపివేయడం, విధానపరమైన ప్రతిష్టంభనలను సృష్టించడం రాజ్యాంగానికి విరుద్ధం" అని అది నొక్కి చెప్పింది.భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవై, న్యాయమూర్తులు సూర్యకాంత్, విక్రమ్ నాథ్, పిఎస్ నరసింహ, ఎఎస్ చందూర్కర్‌లతో కూడిన ధర్మాసనం పది రోజుల పాటు విచారించింది. సెప్టెంబర్ 11న కోర్టు తన అభిప్రాయాన్ని రిజర్వ్ చేసింది.తమిళనాడు గవర్నర్ కేసులో ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ఇచ్చిన తీర్పు కారణంగా ప్రెసిడెన్షియన్ రిఫరెన్స్ వివాదం మేలో వెలుగులోకి వచ్చింది. ఈ తీర్పు ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్లు నిర్ణయం తీసుకోవడానికి కాలపరిమితిని నిర్దేశించింది. ఇప్పుడు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పు అధికారిక మార్గదర్శకత్వాన్ని అందించనుంది. తమిళనాడు అసెంబ్లీ ఆమోదించి పంపిన 11 బిల్లుల్ని అక్కడి గవర్నర్ బీఎన్ రవి ఆమోదించకుండా పక్కనబెట్టేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అలాగే పంజాబ్, కేరళ గవర్నర్లు కూడా తమ అసెంబ్లీలు పంపిన బిల్లుల్ని ఆమోదించలేదు. వీటిపై దాఖలైన పిటిషన్లపై స్పందించిన సుప్రీంకోర్టు.. రాష్ట్రపతి, గవర్నర్లు మూడు నెలల్లో బిల్లుల్ని ఆమోదించి పంపాల్సిందేనని, లేకపోతే ఆటోమేటిగ్గా అవి ఆమోదం పొందినట్లేనని కీలక తీర్పు ఇచ్చింది. అప్పటికే తమిళనాడు గవర్నర్ పెండింగ్ లో పెట్టిన 11 బిల్లుల్ని ఆటోమేటిగ్గా అమోదిస్తూ ఆదేశాలు కూడా ఇచ్చింది.దీనిపై ఆ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సుప్రీంకోర్టు వివరణ కోరారు. రాజ్యాంగంలో ఈ మేరకు ఉన్న నిబంధనల్ని ఓసారి పరిశీలించాలని కోరారు. దీంతో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.రాష్ట్రపతి, గవర్నర్లకు బిల్లుల ఆమోదం విషయంలో గడువులు పెట్టలేమని తేల్చిచెప్పేసింది. బిల్లులను ఆమోదించే విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లు సమయపాలనకు కట్టుబడి ఉండలేరని సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు ఇచ్చింది. ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం.. రాష్ట్రపతి లేదా గవర్నర్ల చర్యలు న్యాయబద్ధమైనవి కాదని, బిల్లు చట్టంగా మారినప్పుడే న్యాయ సమీక్షను ప్రారంభించవచ్చని తేల్చేసింది.రాష్ట్రపతి.. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 కింద బిల్లును తనకు సమర్పించినప్పుడు అందుబాటులో ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటూ కేబినెట్ అందించే సాయం, సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉంటారా అని అడిగారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 361ని ఆమె ఉదహరించారు. రాజ్యాంగంలోని అధికరణం 143(1) కింద 14 ప్రశ్నలను సుప్రీంకోర్టుకు సంధించి.. న్యాయ సలహా కోరారు. ఏదైనా ప్రజాప్రాముఖ్యం ఉన్న అంశంపై 143(1) ప్రకారం సుప్రీంకోర్టు నుంచి న్యాయసలహా కోరే అధికారం రాష్ట్రపతికి ఉంది. దీంతో ఈ విషయంపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అత్యున్నత న్యాయస్థానం కోరింది. రాష్ట్రాల నుంచి స్పందన స్వీకరించిన సుప్రీంకోర్టు ఇరువైపుల వాదనలు విని తీర్పును రిజర్వ్ చేసింది. ఈ వివాదం ఇలా ఉండగానే అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ కోర్సుల ప్రవేశ బిల్లుపై రాష్ట్రపతి తీసుకున్న నిర్ణయంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడం ఆసక్తికరంగా మారింది.ఇది రాష్ట్రపతి లేదా గవర్నర్ అధికారాలు , విధులను నిర్వర్తించడంలో ఏ కోర్టుకు జవాబుదారీగా ఉండరని చెబుతోంది. దీంతో భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఇవాళ ఇలా డెడ్ లైన్లు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని తేల్చేసింది.అలాగే బిల్లుల విషయంలో గవర్నర్‌కు 3 ఎంపికలు మాత్రమే ఉంటాయని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. బిల్లు ఆమోదం, అసెంబ్లీకి తిరిగి పంపడం, రాష్ట్రపతికి పంపటమే గవర్నర్ ముందు ఉన్న 3 ఎంపికని సుప్రీంకోర్టు పేర్కొంది. మూడు అధికారాలు కాకుండా నాలుగో అధికారం గవర్నర్‌కు లేదని తెలిపింది. ఆర్టికల్ 200 కింద గవర్నర్ ముందు నాలుగో ఎంపిక లేదని వెల్లడించింది. అలాగే బిల్లులను సుదీర్ఘకాలం పెండిసీగ్‌లో పెట్టడం సరికాదని సీజేఐ జస్టిస్ గవాయ్ ధర్మాసనం అభిప్రాయపడింది. పున:పరిశీలనకు పంపకుండా నిలిపివేయడం సమాఖ్యవాదాన్ని ఉల్లంఘించడమేనని తెలిపిం

## తెలంగాణఈశాన్య రాష్ట్రాల సినీ బంధానికి నాంది

### గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా »Telangana-North East Connectµ చిత్రోత్సవం ప్రారంభం







21 నవంబర్ 2025 హైదరాబాద్‌ప్రసాద్ ఐమ్యాక్స్, హైదరాబాద్‌లో »Telangana - North East కనెక్ట్' రెండు రోజుల చిత్రోత్సవం నేడు ఘనంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ చిత్రోత్సవాన్ని ప్రారంభించి, త్రిపుర చిత్రమైన 'యార్వింగ్' తొలి ప్రదర్శనను వీక్షించారు. ఈ చిత్రానికి జాతీయ పురస్కార గ్రహీత ఫాదర్ జోసెఫ్ దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ౹ ఈశాన్య రాష్ట్రాలు, తెలంగాణల మధ్య సాంస్కృతిక, సాంకేతిక, యువశక్తి, మహిళా సాధికారత, ఐటీ, ఆరోగ్య రంగాల్లో విస్తృత భాగస్వామ్యానికి ఈ వేదిక తోడ్పడుతుందని తెలిపారు. ఈశాన్య భారత వైవిధ్యం, తెలంగాణ చైతన్యం కలిస్తే మరింత బలోపేతమైన జాతీయ ఐక్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

"సినిమా సరిహద్దులు లేని భాష. అది ప్రాంతాలు, భాషలు, జాతులు దాటి మనుషులను ఏకం చేస్తుంది" అని గవర్నర్ అన్నారు. డిజిటల్ మీడియా ద్వారా అడవి కొండల్లోని దూర గ్రామాలవరకు కూడా తెలుగు సినిమాలు చేరి విపరీతమైన ఆదరణ పొందుతున్నాయని, ఇది సినీ శక్తికి నిదర్శనం అని అభిప్రాయపడ్డారు.

త్రిపుర, మణిపూర్, అస్సాం తదితర రాష్ట్రాల కథలు, సంస్కృతి దేశవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందాలని అభిలషిస్తూ ౹ ఈ చిత్రోత్సవం ద్వారా సహ%-%నిర్మాణాలు, సాంకేతిక మార్పిడి, సృజనాత్మక ప్రయోగాలు పెరగాలని సూచించారు. హైదరాబాద్ సృజనాత్మకతకు కేంద్రబిందువై ఎదుగుతున్న నేపథ్యంలో, ఈ చిత్రోత్సవం రెండు ప్రాంతాల సినీ ప్రపంచాల మధ్య దీర్ఘకాలిక బంధాలకు పునాది వేస్తుందని పేర్కొన్నారు.

Spl CIPR and MD TG

ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ శ్రీమతి సీహెచ్ ప్రియాంక

ముందుగా ప్రతినిధులను, అతిథులను స్వాగతించి %ు+ఖీణజ% లక్ష్యాలు మరియు పరిధిని వివరించారు.

ఈ చిత్రోత్సవం 'టెలంగాణ నార్త్ ఈస్ట్ కనెక్ట్' కార్యక్రమంలో భాగమని, రెండు రోజుల పాటు త్రిపుర, మణిపూర్, అస్సాం, మెఘాలయ, సిక్కిం మరియు తెలంగాణ రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే పన్నెండు చిత్రాలను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. జాతీయ అవార్డులు పొందిన చిత్రాలతో పాటు, తెలంగాణ గ్రామీణ జీవనవిధానం, కళాశైలులు మరియు సాంస్కృతిక వైవిధ్యాన్ని ప్రతిబింబించే ప్రముఖ తెలుగు చిత్రాలను ప్రత్యేకంగా క్యూరేట్ చేసి ప్రదర్శిస్తున్నామని వివరించారు.

## తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి

**2047 తెలంగాణ విజన్ డాక్యుమెంట్ లో విద్య, స్కిల్స్, ఉపాధి రంగాలకు పెద్దపీట**
**దేశాన్ని ముందుకు నడిపించిన వ్యక్తులను సృష్టించింది జేఎన్టీయూ**
**చెడు వ్యసనాలకు దూరంగా ఉండండి, పుస్తకాలు ల్యాబ్ లకు దగ్గరగా ఉండండి**
**స్టార్టప్ లకు కేంద్రంగా తెలంగాణ సిద్ధమైంది**
**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీతో టెక్నికల్ ఎడ్యుకేషన్ ను ఆధునికరిస్తున్నాం**
**జేఎన్టీయూ సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుంది**
**జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల ప్రారంభ సభలో**
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్లో విద్య, నైపుణ్యాలు, ఉపాధికి పెద్దపీట వేస్తున్నాం, తెలంగాణ గ్లోబల్ గ్రోత్ ఇంజన్ కావాలి, ఆ ఇంజన్ ను ముందుకు నడిపేది జేఎన్టీయూ అనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా సావనీర్ ను ఆవిష్కరించి, పూర్వ విద్యార్థులను సన్మానించిన అనంతరం ప్రసంగించారు. గత అరవై ఏళ్లలో లక్షలాది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పరిపాలకులు, స్వప్నదృష్టులను తీర్చిదిద్దిన ఈ పవిత్ర స్థలంలో నిలబడి మాట్లాడటం ఒక అపూర్వమైన ఆనందం అని డిప్యూటీ సీఎం అన్నారు.

జేఎన్టీయూ సంస్థకు భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరు ఉండడం ఎంతో సార్థకమైందనీ అభిప్రాయ వ్యక్తం చేశారు. ఎందుకంటే, భారత భవిష్యత్తు విజ్ఞానంపై, ఆధునిక సంస్థలపై, యువత ధైర్యంపై నిర్మితమవుతుందని పండిట్ జవహర్లాల్ నెహ్రూ విశ్వసించారు అని తెలిపారు. సాంకేతిక విశ్వవిద్యాలయాలు దేశ పురోగతికి ఇంజిన్‌గా మారాలి అని ఆయన కలగన్నారు, 1965లో నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కాలేజ్‌గా ప్రారంభమై, 1972లో దేశ మొదటి సాంకేతిక విశ్వవిద్యాలయంగా ఎదిగి, నేడు 100 ఎకరాల కూకట్‌పల్లి క్యాంపస్‌గా jntu ప్రపంచ ఖ్యాతిని పొందింది అన్నారు. %జీచీుఖ% ఆ కలను మాత్రమే కాదు, దానిని అధిగమించి అనేక విజయాలను సాధించింది అన్నారు.

గన్‌ఫౌండ్రీ, మసాబ్ ట్యాంక్ నుండి AI, క్వాంటమ్ టెక్నాలజీ, గ్లోబల్ ఇన్నోవేషన్ వరకు JNTUప్రస్థానం దేశ చరిత్రలో లిఖించదగిన గొప్ప సాహసోపేతమైన అధ్యాయం అన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం jntu కి సంబంధించిన ప్రస్థానాన్ని ఒక సామెత ద్వారా వివరించారు.

"సిలికాన్ వాలీలో ఒక రాయి విసిరితే అది IITian లేదా JNTU అలుమ్ని మీద పడుతుంది."

సర్కార్ ప్రతినిధిగా నేను రాళ్లు విసరమని చెప్పలేను%ొ% కానీ ఆ గణాంకం మాత్రం వాస్తవమని jntu విద్యార్థుల ప్రస్థానం గురించి చతురొక్తులతో సబిక్కులను నవ్వించారు.

ISRO నుండి Google వరకు, DRDO నుండి Tesla వరకు, పబ్లిక్ సెక్టార్ నాయకత్వం నుండి డీప్-టెక్ స్టార్టప్‌ల వరకు JNTU భారతదేశాన్ని ముందుకు నడిపించిన తరాలను సృష్టించిందనీ డిప్యూటీ సీఎం వివరించారు.

జేఎన్టీయూ పూర్వ విద్యార్థుల జాబితాను ఒకసారి పరిశీలిస్తే

అలుమ్ని జాబితా ఒక హాల్-ఆఫ్-ఫేమ్ మాదిరిగా ఉంది అన్నారు. డా. జి. సతీష్ రెడ్డి, డా. టెస్సీ థామస్,డా. అవినాష్ చంద్రా, మహేందర్ రెడ్డి మరియు నిత్యం నిశ్శబ్దంగా దేశ నిర్మాణంలో భాగస్వాములవుతున్న వేలాది ఇంజనీర్లు ఇక్కడి వారే అని వివరించారు.

Jntu ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదు, ఒక జాతీయ ఆస్తి డిప్యూటీ సీఎం అభివర్ణించారు.

JNTU ఎల్లప్పుడూ తెలంగాణకు బలమైన భాగస్వామి

నిజాయితీతో ప్రవేశ పరీక్షలు, అనుబంధ కాలేజీలకు నైతిక మార్గనిర్దేశం, రాష్ట్రాన్ని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చే ప్రభుత్వ లక్ష్యానికి అపూర్వ సహకారం అందిస్తుందని తెలిపారు.

ప్రస్తుతం 215 కాలేజీలు, 3.5 లక్షల విద్యార్థులు JNTU కుటుంబంలో భాగమవడం దాని ప్రభావం, వ్యాప్తిని తెలియజేస్తుందని అన్నారు.

ప్రతీ వర్షంలో మేము మరమ్మతు చేసే గుంతల కంటే ఎక్కువ ఇంజనీర్లను %జీచీుఖ% తయారు చేసింది%ొ!

%ఈ రెండూ తెలంగాణ అభివృద్ధికి అత్యవసరం అని ప్రభుత్వ ప్రతినిధిగా తాను భావిస్తున్నట్టు తెలిపారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్యా రంగ పునర్నిర్మాణం జరుగుతోందనీ తెలిపారు.

తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం రిక్రూట్మెంట్ పరీక్షలో నమ్మకాన్ని, పారదర్శకతను, గౌరవాన్ని పునరుద్ధరించాము అన్నారు.

యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో టెక్నికల్ ఎడ్యుకేషన్ ను ఆధునికీకరిస్తున్నాం, ITIs ను అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నాం, ఇండస్ట్రీ 4.0 యుగానికి యువతను సిద్ధం చేస్తున్నాం అని తెలిపారు. 65 ఐటిఐ లను ఇప్పటికే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం రాష్ట్రంలో మొత్తం 104 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చి రాష్ట్ర యువతకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జేఎన్టీయూ సరి సమానంగా భారత్ స్కిల్ యూనివర్సిటీని నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం వివరించారు.

విద్య ఖర్చు కాదు, అది భవిష్యత్తు మీద పెట్టుబడి అన్నారు.

JNTU యొక్క న్యాయమైన సమస్యలైన

భూమి లీజ్ సమస్య పరిష్కారం,

లీజ్ రెంట్, ప్రాపర్టీ ట్యాక్స్ మినహాయింపు,

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పునరుద్ధరణకు ?800 కోట్లు వీటన్నిటినీ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుంది అన్నారు.

ఉద్యోగం కోరేవారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగండి,

ఇంజనీరింగ్‌లో సమయాన్ని సెమిస్టర్లలో కొలుస్తారు ఒత్తిడిని బ్యాక్‌లాగ్‌లలో కొలుస్తారు అని నాకు తెలుసు!

కానీ మార్కుల కంటే ముఖ్యమైనది ౹ ఆసక్తి, ధైర్యం, ఆవిష్కరణ కానీ ప్రస్తుత విద్యార్థులకు డిప్యూటీ సీఎం పలు సూచనలు చేశారు.

ప్లేస్‌మెంట్లు ముఖ్యం, ప్యాకేజీలు ముఖ్యం.

కానీ భవిష్యత్తు అవకాశాలు సృష్టించే వారికి చెందుతుంది, వేచి చూసేవారికి కాదు అన్నారు.

2027 నాటికి భారతదేశంలో 1000o యూనికోర్న్ స్టార్టప్‌లు ఎదగనున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఈ విప్లవానికి ప్రధాన కేంద్రంగా మారడానికి సిద్ధమైంది అని తెలిపారు.

Jntu లో ఇప్పటికే రోల్ మోడల్స్ ఉన్నారు జాతీయ గుర్తింపు పొందిన. నితిన్ వంటి స్టార్టప్ నాయకులు.

ఇలాంటి కథలు మరిన్ని %యత్బ% నుంచి రావాలని ఆశిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

%జుణజ%, టెక్ బిజినెస్ ఇన్‌క్యూబేటర్, J-Hub అన్నిటిని ఉపయోగించండి.

ప్రభుత్వం మీతో పాటు నడుస్తుంది అని భరోసా కల్పించారు.

మీ స్టడీ టైమ్ కంటే స్క్రీన్ టైమ్ ఎక్కువైతే, మీ డిగ్రీ ప్రమాదంలో ఉంటుంది%ొ% మరియు మీ బ్యాటరీ మాత్రం ఖచ్చితంగా తగ్గుతుంది,

చెడువ్యసనాలకు దూరంగా ఉండండి. పుస్తకాలు, ల్యాబ్‌లు, మెంటర్‌లు, అవకాశాలకు దగ్గరగా ఉండండి అని ప్రస్తుత విద్యార్థులకు ప్రేమ పూర్వక సలహా ఇస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

%జీచీుఖ% విద్యార్థులు ఇండియాను నడిపించాలి, ఇండియా పరుగులు తీస్తున్నప్పుడు మొబైల్ స్క్రోలింగ్‌లో ఉండకండి అన్నారు.

భవిష్యత్ అవసరాలు

ప్రపంచం వేగంగా మారుతోంది. పరిశ్రమకు నైపుణ్యవంతులైన, ఇన్నోవేటివ్, ఇండస్ట్రీ-రెడీ ఇంజనీర్లు కావాలి.

కరికులం రిఫార్మ్, ఇంటర్న్‌షిప్‌లు, ఇండస్ట్రీ భాగస్వామ్యం, మల్టీ-డిసిప్లినరీ అభ్యాసం మరింత బలపడాలి అన్నారు.

కొత్త టెక్నాలజీలతో పాటు కోర్ బ్రాంచ్‌లను బలపరచాలి అని డిప్యూటీ సీఎం సూచించారు.

ఈ రాష్ట్రాన్ని నిర్మించడంలో, ఈ దేశాన్ని సేవించడంలో ముందుండే ఒక గొప్ప సంస్థను నిర్మించినందుకు అధ్యాపక వర్గానికి, పూర్వ విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు.

సాహసంగా కలలు కనండి, భయంలేకుండా ఆవిష్కరించండి. వినయంతో సమాజానికి సేవ చేయండి అని డిప్యూటీ సీఎం విద్యార్థులకు సూచించారు.మొదటి 60 సంవత్సరాలకంటే వచ్చే 60 సంవత్సరాలు మరింత మహోన్నతంగా jntu ఉండాలనీ మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, జేఎన్టీయూ వీసీ కిషన్ కుమార్ రెడ్డి, హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డి, యూనివర్సిటీ రెక్టార్ విజయ్ కుమార్, రిజిస్టర్ కే వెంకటేశ్వరరావు, ఉన్నతాధికారులు కృష్ణ ఆదిత్య, గణపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు బిగ్ షాక్ -

హైదరాబాద్, నవంబర్ 21 హైదరాబాద్‌లో ఫేమస్ స్టూడియోస్ అయిన అన్నపూర్ణ, రామానాయుడు స్టూడియోలకు ఉఊఓఅ షాక్ ఇచ్చింది. ట్రేడ్ లైసెన్స్ ఫీజు పేరుతో భారీగా పన్ను ఎగవేతలకు పాల్పడినట్లు గుర్తించిన అధికారులు రెండు స్టూడియోలకు కూడా నోటీసులు ఇచ్చారు. స్టూడియోలు చూపించిన విస్తీర్ణం కంటే నిజానికి చాలా పెద్దవిగా ఉన్నట్లు గుర్తించారు. వ్యాపార విస్తీర్ణాన్ని కావాలనే తక్కువగా చూపిస్తూ ఏళ్లుగా తక్కువ ఫీజులు చెల్లిస్తున్నట్లు తెలిపారు.స్టూడియోలు ఉన్న విస్తీర్ణం కంటే తక్కువగా చూపిస్తూ ట్రేడ్ లైసెన్స్ ఫీజు తక్కువగా చెల్లిస్తున్నారంటూ బల్దియా అధికారులు నోటీసులు జారీ చేశారు. వాస్తవానికి అన్నపూర్ణ స్టూడియోస్ రూ.11.52 లక్షలు చెల్లించాల్సి ఉండగా కేవలం రూ.49 వేలు మాత్రమే చెల్లిస్తోంది. లక్షా 92 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో బిజినెస్ చేస్తూ కేవలం 8,100 చదరపు అడుగులే చూపిస్తున్నారు. అలాగే, రామానాయుడు స్టూడియో రూ.2.73 లక్షలు చెల్లించాల్సి ఉండగా... కేవలం రూ.7,600 మాత్రమే చెల్లించినట్లు అధికారులు గుర్తించారు. 68,000 చదరపు అడుగుల్లో వ్యాపారం చేస్తూ కేవలం 1900 చదరపు అడుగులకు మాత్రమే ట్యాక్స్ ప్లే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే, స్టూడియోస్ చాలా పెద్దవిగా ఉండడంతో పే చేయాల్సిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులో భారీ తేడా ఉన్నట్లు స్పష్టంగా కనిపించింది. దీనిపై సీరియస్ అయిన ఉఊఓఅ సర్కిల్ - 18 అధికారులు పూర్తి ట్రేడ్ లైసెన్స్ ఫీజ్ చెల్లించాలని నోటీసులు ఇచ్చారు. అలాగే, పూర్తి వివరణతో పాటు అసలైన విస్తీర్ణం ఆధారంగా ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు.

# నన్ను అరెస్ట్ చేసే ధైర్యం ఉందా



హైదరాబాద్, నవంబర్ 21 ఫార్ములా ఈ రేసు కేసులో తనను అరెస్టు చేసే దమ్ము రేవంత్ రెడ్డికి లేదని కామెంట్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్. తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కలిసి నడుపుతున్న జాయంట్ వెంచర్ ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. వాళ్లు ఎవరిపైనైనా కేసులు పెడతారని అసత్య ఆరోపణలు చేస్తారని అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పడుతుందని జీహెచ్ఎంసీ ఎన్నికల తర్వాత ఉపఎన్నికలు వస్తాయని చెప్పుకొచ్చారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన అనంతరం కేటీఆర్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్‌లో చాలా విషయాలు ప్రస్తావించారు. ఫార్ములా ఈ రేసుకేసులో ఏం లేదని రేవంత్ రెడ్డితోపాటు అందరికీ తెలుసని అన్నారు. అందుకే ఆ కేసులో తనను అరెస్టు చేసే ధైర్యం రేవంత్ రెడ్డి చేయరని అన్నారు. ఈ కేసు విషయంలో చట్టం తన పని తాను చేసుకొని వెళ్తుందని అన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని అందుకే లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని అన్నారు. మీడియా సమక్షంలోనే తనకు, రేవంత్ రెడ్డికి లైడిటెక్టర్ పరీక్షలు చేయాలని ఛాలెంజ్ చేశారు. ఇదే విషయంలో తాను ఎన్నిసార్లు సవాల్ చేసినా రేవంత్ రెడ్డి స్పందించలేదని అన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న వాళ్లపై కచ్చితంగా అనర్హత వేటు పడుతుందని అన్నారు కేటీఆర్. ఈ విషయం తెలిసే ఇప్పుడు రాజీనామాలు అంటు కొత్త డ్రామాకు తెర తీస్తున్నారని ఎద్దేవా చేశారు. ముందు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌పై వేటు తప్పదని అన్నారు. ఇక్కడ కడియం శ్రీహరిని రక్షించేందుకు దానం నాగేందర్‌తో రాజీనామా చేయించాలనే ప్లాన్ చేస్తున్నారని అన్నారు. ఎవరు ఎన్ని రకాలుగా ప్రయత్నించిన ఆ పది స్థానాలకు ఉపఎన్నికలు రావడం ఖాయమన్నారు. ముందు జీహెచ్ఎంసీ ఎన్నికలు వస్తాయని ఆ తర్వాత పది స్థానాలకు ఉపఎన్నికలు వస్తాయని తెలిపారు. అంతకు ముందు మీడియాతో మాట్లాడిన కేటీఆర్ రాష్ట్ర రాజధానిలోని పారిశ్రామిక భూముల రేగులరైజేషన్ పేరుతో ఐదు లక్షల కోట్ల రూపాయల స్కామ్‌కు రేవంత్ రెడ్డి తెరలేపారని ధ్వజమెత్తారు. “ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద భూ కుంభకోణం. పారిశ్రామిక భూముల రెగ్యులరైజేషన్ పేరుతో కొత్త పాలసీ అంటూ భారీ కుంభకోణానికి రేవంత్ తెర లేపారు. దేశంలో చరిత్రలో అతిపెద్ద ఐదు లక్షల కోట్ల రూపాయల భూములకు కుంభకోణం కాంగ్రెస్ పాల్పడుతోంది. హైదరాబాద్ నగరంలో ఉన్న 9,292 ఎకరాల భూమిపై రేవంత్ కన్నేశారు. కేవలం 30 శాతం ప్రభుత్వ రిజిస్ట్రేషన్ విలువ చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవాలని ఈ పాలసీ ద్వారా కుంభకోణం చేయబోతున్నారు. గతంలో మా ప్రభుత్వం కనీసం 100% నుంచి అత్యధికంగా 200% ఎస్ఆర్ఓ రేట్లు చెల్లించాలని నిర్దేశిస్తే కాంగ్రెస్ కేవలం 30 శాతం మాత్రమే చెల్లిస్తే సరిపోతుంది అంటూ కొత్త పాలసీ తెచ్చింది. క్యాబినెట్ మీటింగ్‌లో ఈ భారీ స్కామ్‌కు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే ఈ భూములకు సంబంధించి రేవంత్ రెడ్డి అన్నదమ్ములు, అనుచరులు కొనుగోలు ఒప్పందాలు చేసుకున్నారు. అందుకే ఆగమేఘాల మీద కేవలం ఏడు రోజుల్లో దరఖాస్తు, ఏడు రోజుల్లో ఆమోదం, 45 రోజుల్లో రెగ్యులరైజేషన్ అంటూ హడావిడి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన హైదరాబాద్ పారిశ్రామిక భూముల ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ అనేది కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌కు ఏటీఎంగా మారింది.” అని అన్నారు. ఈ భూములు తీసుకున్న వారికి చిక్కులు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్‌లో ఇబ్బంది పడాల్సి ఉంటుందన్నారు. “ఈ భూములు కొనుగోలు చేసిన, రెగ్యులరైజ్ చేసుకున్న పారిశ్రామికవేత్తలకు భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ప్రజల ఆస్తిని అప్పనంగా కొట్టేస్తామంటే కుదరదు. ఈ అంశంలో బిఆర్ఎస్ పార్టీ అవసరమైతే న్యాయపోరాటం చేస్తుంది. ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ లావాదేవీలన్నింటిపైన పూర్తి విచారణ ఉంటుంది, బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. కేవలం రేవంత్ రెడ్డి అవినీతి కోసం ఈ పాలసీలో భాగస్వాములై భవిష్యత్తులో ఇబ్బందులు పడవద్దు. పరిశ్రమలు తీసుకువచ్చేందుకు రూపొందించిన టి.ఎస్ఐపాస్ విధానాన్ని పారిశ్రామిక భూములు అమ్మేందుకు కాంగ్రెస్ వాడుతోంది.” అని వార్నింగ్ ఇచ్చారు.

## పరిపాలనను ప్రజల చెంతకు తెచ్చిన ఘనత కె.సి.ఆర్ .

**వనపర్తి. ముందు చూపుతో ఉత్పత్తులు,జీవనోపాధి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగైనాయి.**

**హామీలు అమలు చేయలేని సి. ఎం.కు ఓట్లు అడిగే నైతికత లేదు.**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది.**

**సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి**




రెవెల్లి మండల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం ఈరోజు నాగపూర్ గ్రామములో జరిగింది.ఇట్టి సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు 420హామీలు ఇచ్చి ఒక్కటంటే ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే నైతికత లేదని గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.

కె.సి.ఆర్ తెలంగాణ సాధించిన తర్వాత ప్రణాళిక బద్దంగా రాష్ట్ర అభివృద్ధి సాధించారని రైతాంగానికి సాగునీళ్లు,ఉచిత కరెంట్,పెట్టుబడి సాయం చేస్తూ కోటి ఎకరాలకు సాగు నీరు అందించారని కొనియాడారు ఉత్పత్తులు పెరిగి జీవనోపాధి కలిగి రైతులు రాజులా బ్రతికారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా అందకు సాగునీళ్ళు,కరెంట్ అందక 700మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశములో రైతు బంధు,రైతు రుణ మాఫీ,రైతు బీమా అందించిన గొప్ప నాయకుడు కే.సి. ఆర్ అని 1000గురుకులాలు స్థాపించి ఎస్.సి,ఎస్.టి,బి. సి,మైనార్టీలకు ఉన్నత విద్యావంతులను చేశారని ప్రజలకు పాలన అందుబాటులోకి రావాలి అని జిల్లా కలెక్టరేట్ లు అందుబాటులోకి తెచ్చారని అన్నారు. పాలమూరు రంగారెడ్డినీ పాడవు పెట్టింది కాంగ్రెస్. 32వేల కోట్లు ఖర్చు పెట్టీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కె.సి.ఆర్ గారు 90శాతం పూర్తి చేశారని కేవలం 1000కోట్లు ఖర్చు పెడితే ప్రాజెక్ట్ పూర్తి అయి 12లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని కానీ కాంగ్రెస్ పార్టీకి పాలమూరు పచ్చబడడం ఇష్టం లేక పడావు పెట్టారని నిరంజన్ రెడ్డి ఆరోపించారు.

పరిపాలన సౌలభ్యం కోసం మండలాల ఏర్పాటు.

ఉమ్మడి గోపాల్ పేట మండలములో పరిపాలన ప్రజల చెంతకు రావాలని రెవెల్లి,ఎద్దుల మండలాలు ఏర్పాటు చేశానని,ఆంజనేయుని గుడిలోని గ్రామము లేనట్లుగానే మన అభివృద్ధి పథకం తెలీని గ్రామము కూడా లేదని పునరుద్ఘాటించారు. పంచాయతీ ఎనికలకోసం మహిళలకు చీరలు అని కాంగ్రెస్ కపట నాటకం ఆడుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండి బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండి స్థానిక సంస్థలలో గెలిపించాలని అన్నారు. నాయకులు కష్టపడి పని చేయాలి.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అందుకే ప్రజల సమస్యలు తెలుసుకొని అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు కష్టపడి పనిచేస్తే బి.ఆర్.ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు.

ఈ సమావేశములో నాగం.తిరుపతి రెడ్డి,జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,మాజీ జెడ్.పి.టి.సి.భీమన్న,మాజీ ఎం.పి.పి సేనాపతి,మాజీ వైస్ ఎం.పి.పి మధుసూదన్ రెడ్డి,శివరామి రెడ్డి,ఖాజా,శ్రీనివాస్ రెడ్డి,పాపులు,జగదీష్,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణలో ఆర్కే పాలన...

హైదరాబాద్, నవంబర్ 21 మాజీమంత్రి కేటీఆర్ ప్రాసిక్యూషన్ కు గవర్నర్ అనుమతివ్వడాన్ని స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. ఇన్నాళ్లు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే అని ఎన్నికలకు ముందు ఆరోపించిన సీఎం ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. . రాష్ట్రంలో ఆర్కే అంటే రేవంత్ రెడ్డి, కేటీఆర్ పాలన కొనసాగుతోందన్నారు. వినీతికి పాల్పడే వాళ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ మోదీ ప్రభుత్వం సహించదు. కచ్చితంగా చర్యలుంటాయన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అర్బన్ నక్సల్స్, కమ్యూనిస్టు పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి నిప్పులు చెరిగారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కన్పించని కబోధులని అభివర్ణించారు. అమాయకులను రెచ్చగొట్టి ఆయుధాలు చెతపట్టించి వారు చావులకు కారకులైన అర్బన్ నక్సల్స్ సాధించిందేమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించిందని ఆ పార్టీకి మద్దతిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వాములయ్యారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వాళ్లకు ఏమాత్రం నైతికత ఉన్నా... ఆ పదవులకు రాజీనామా చేసి బయటకు వచ్చి వాస్తవాలు మాట్లాడాలని డిమాండ్ చేశారు. నగరాల్లో, పట్టణాల్లో ఏసీ రూముల్లో ఉంటూ బూటకపు ఎన్ కౌంటర్ల గురించి మాట్లాడుతున్న సోకాల్డ్ కమ్యూనిస్టులు, అర్బన్ నక్సల్స్ ఎన్నడైనా లొంగిపోవాలని చెప్పారా? వాళ్లు చనిపోయాక మాత్రం బూటకపు ఎన్ కౌంటర్లని మాట్లాడుతూ పాటలు పాడి శవాలకు నివాళి అర్పించడం తప్ప వాళ్లు చేసిందేమిటి?. ఒకవైపు రాజ్యాంగాన్ని కాపాడాలని వాళ్లే ఆందోళనలు చేస్తారు. ఇంకోవైపు అదే రాజ్యాంగానికి వ్యతిరేకంగా తుపాకీ పట్టి నక్సలిజంలో చేరాలని అమాయకులను రెచ్చగొడతారు? ఇదేం ద్వంద్వ నీతి. అసలు వాళ్లకు స్పష్టత, లక్ష్యం ఉందా? అని ప్రస్నించారు. బీజేపీకి ఒక లక్ష్యం ఉంది. బ్యాలెట్ ను నమ్ముకుని బీజేపీ వరుసగా కేంద్రంలో అధికారంలోకి వచ్చింది. దాదాపు 20 రాష్ట్రాల్లో అధికారంలో కొనసాగుతోంది. కోట్లాది మందికి అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అందిస్తున్నం. 25 కోట్ల మందిని పేదరికం నుండి బయటకు తీసుకొచ్చినం. కోట్లాది మందికి ఉచితంగా రేషన్ సహా సంక్షేమ పథకాల లబ్ది చేకూరుస్తున్నం. ఆర్దిక ప్రగతిలో భారత్ ను 4వ స్థానానికి తీసుకొచ్చి అమెరికా, రష్యా, చైనా, జపాన్ సరసన చేర్చినం. మా లక్ష్యం 2047 నాటికి వరల్డ్ నెంబర్ వన్ దేశంగా భారత్ ను మార్చేందుకు వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్నాం... మరి మీ లక్ష్యం ఏమిటో చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని ఎగ్గొట్టారు? భూమలిచ్చారా? ఉద్యోగాలిచ్చారా? నిరుద్యోగ భ్రుతి ఇచ్చారా? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఇచ్చారా? వృద్దులకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? మరి కాంగ్రెస్ ప్రభుత్వంలో మీకు నచ్చింది ఏమిటి? ఎందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు తీసుకుని భాగస్వాములు అవుతున్నారు.? ఆయుధం పట్టిన వాళ్లకు ఆనందం ఉండదు. జీవితాంతం టెన్షనే. తిండి తిప్పలు లేక కుటుంబ సభ్యులకు దూరమై అల్లాడుతుంటే అర్బన్ నక్సలైట్లు మాత్రం ఏసీ గదుల్లో ఎంజాయ్ చేస్తూ మావోయిజం వర్ధిల్లాలి...తాడిత పీడిత వర్గాలు ఏకం కావాలంటూ మాయ మాటలు చెబుతూ పబ్బం గడుపు కుంటున్నారు. చిన్నపిల్లలకు తుపాకులిచ్చి కాల్చమని చెప్పడం ఏం సిద్దాంతమని ప్రశ్నించారు.

# మత్తు పధార్ధాలపై ఉక్కుపాదం

## మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరు జిల్లా



ఏలూరు యువత ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసే గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమి సమావేశపు హాలులో శుక్రవారం మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశంలో కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత జిల్లాగా ఏలూరు జిల్లాను రూపొందించేందుకు సమాజంలోని ప్రతీ ఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు జోలికి వెళితే భవిష్యత్తు అంధకారమవుతుందని యువతలో అవగాహన కలిగించి, యువత మాదకద్రవ్యాల జోలికి పోకుండా చూడాలన్నారు. మాదకద్రవ్యాలతో పట్టుబడితే కఠిన శిక్షలు తప్పవనన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు కలిగివున్నా , వినియోగం, రవాణా చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించడం జరుగుతుందన్నారు. ఉద్యోగాలకు, పాస్పోర్ట్ ల జారీ కి అనర్హతతో పాటు శాశ్వత క్రిమినల్ రికార్డు కలిగి ఉంటారని, భవిష్యత్తు మొత్తం అంధకారం అవుతుందన్నారు. మాదకద్రవ్యాల వినియోగంపై దుష్ప్రభావాలు, దుష్పరిణామాలపై ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కలిగించేందుకు ప్రతీ పాఠశాల, కాలేజీలలోనూ పోస్టర్ల ద్వారా తెలియజేయడంతోపాటు సమావేశాలు ఏర్పాటుచేసి అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు సేవిస్తున్నా, పెడ్లర్స్ సమాచారాన్ని 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి అడిక్షన్ సెంటర్ల ద్వారా చికిత్స అందించడం జరుగుతుందన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ విచ్చలవిడిగా విక్రయించకుండా ఔషధ దుకాణాలను తనిఖీ చేయాలన్నారు. ట్రైన్లు, రవాణా వాహనాల ద్వారా గంజాయి, డ్రగ్స్ రవాణాని నియంత్రించేందుకు ఆపరేషన్ విజయ్ ద్వారా గట్టి నిఘా పెట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏఎస్పీ నక్కా సూర్యచంద్ర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జె. అమృతం, జిల్లా విద్యాశాఖ అధికారి యం.వెంకటలక్ష్మమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, ఎక్సయిజ్ శాఖ సూపరింటెండెంటు ఏ.ఆవులయ్య , విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు బి.రామ కుమార్, జిల్లా ప్రజా రవాణాధికారి షబ్నమ్, ఈగిల్ టీమ్ ఇంచార్జి బి. ఉదయభాస్కర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు జగన్ లేఖ

విజయవాడ, నవంబర్ 21 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి 9 పేజీల బహిరంగ లేఖ రాశారు. కృష్ణా నది జల వాటాల పునఃపంపిణీపై కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ -2 (ఐచిఱు-ఎఎ) ముందు రాబోయే విచారణల్లో ఆంధ్రప్రదేశ్ హక్కులను కాపాడుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కృష్ణా నదిలో 63 టీఎంసీ డిపెండబుల్ నీటిని తమకు కేటాయించాలని డిమాండ్ చేస్తోంది.

ఈ డిమాండ్‌ను ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఆంధ్రప్రదేశ్‌కు తీరని అన్యాయం జరుగుతుందని జగన్ హెచ్చరించారు. ఉమ్మడి ఏపీకి నికరంగా 512 టీఎంసీ కేటాయించింది. ఇప్పుడు ఒక్క టీఎంసీ కూడా తగ్గితే దానికి టీడీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. అల్మట్టి డ్యామ్ ఎత్తు పెంపు విషయంలో చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే కర్ణాటకకు అనుమతి దక్కిందని జగన్ ఆరోపించారు. 1996లో చంద్రబాబు ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉండగా, అల్మట్టి ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు మొదలయ్యాయి. అప్పటి వ్యతిరేకత, రైతు ఉద్యమాలను పట్టించుకోలేదని, దాంతో బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటకకు అనుమతి ఇచ్చిందని ఆరోపించారు. 2014లో టీడీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు కృష్ణా జలాల్లో ఏపీ హక్కులను తెలంగాణకు వదులుకున్నట్టు వ్యవహరించిందని జగన్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబే సీఎం అయిన సమయంలో ఏపీ కీలక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, రాయలసీమ ప్రాజెక్టుల పట్ల టీడీపీ ఎప్పట్నుంచో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. టీడీపీ-జనసేన-బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం రాష్ట్ర హక్కులను కాపాడేందుకు పూర్తి నిబద్ధతతో పోరాడాలని జగన్ కోరారు. క్విడ్-2 ట్రిబ్యునల్ ముందు ఏపీ తుది వాదనలు బలంగా సమర్పించి, పునఃకేటాయింపును అడ్డుకోవాలన్నారు. తెలంగాణ ప్రధాన డిమాండ్: 811 టీఎంసీలో 70 శాతం వాటా. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 811 టీఎంసీ వాటాల్లో తెలంగాణ ఏర్పాటు తర్వాత 2014లో 299 టీఎంసీలు తెలంగాణకు ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీ లు కేటాయించారు. ఇది క్యాచ్‌మెంట్ ఏరియా (68%), పాపులేషన్ (41%) మరియు ఇతర పారామీటర్ల ఆధారంగా ఉంది. తెలంగాణలో కృష్ణా బేసిన్‌లో కేవలం 15% కల్చబుల్ ల్యాండ్‌కు మాత్రమే అసూర్డ్ ఇరిగేషన్ లభిస్తోంది, ఆంధ్రప్రదేశ్‌లో 95% శాతానికి లభిస్తోందని తెలంగాణ వాదిస్తోంది. ఆంధ్రప్రదేశ్ 323 టీఎంసీ ను బేసిన్ బయట పోలవరం, పట్టీసీమ కు డైవర్ట్ చేస్తోందని.. తె . ఇది అన్యాయమని, ఐచిఱు-ఎ సూత్రాల ప్రకారం బేసిన్ లోపల ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని వాదిస్తోంది. ఏపీ 66:34 రేషియోను మెయింటైన్ చేయాలని, 50:50 అమలు అయితే 105 టీఎంసీకోల్పోతామని వ్యతిరేకిస్తోంది.

## మార్కెట్ లో హోండా సరికొత్త ఎస్యూవీ 'ఎలివేట్ ఏడీవీ'

హైదరాబాద్ హోండా కార్స్ ఇండియా సరికొత్త ఎస్యూవీ 'ఎలివేట్ ఏడీవీ' ని మార్కెట్లో ప్రవేశపెట్టింది. యువతను ఆకట్టుకునేలా దీనికి అనేక అధునాతన ఫీచర్లు జోడించినట్టు మార్కెటింగ్ అండ్ సేల్స్ వైస్ ప్రెసిడెంట్ కునాల్ బెహల్ చెప్పారు. రెండు వెర్షన్లలో లభించే ఈ కారు ఎక్స్ షోరూమ్ ధర హైదరాబాద్లో రూ.15.20 లక్షల నుంచి రూ.16,66,800 వరకు ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలు తమకు అత్యంత కీలక మార్కెట్లని తెలిపారు. తమ మొత్తం అమ్మకాల్లో ఈ 2 రాష్ట్రాల వాటా ఏడు శాతం వరకు ఉంటుందన్నారు. వచ్చే ఏడాది అల్ఫా ఈవీ: వచ్చే ఆర్థిక సంవత్సరం అల్ఫా ఈవీ కారును భారత్లోనూ విడుదల చేయబోతున్నట్టు వెల్లడించారు. ఇందుకోసం ఇప్పటికే చార్జింగ్ పాయింట్ ఆపరేటర్లతో చర్చిస్తున్నట్టు కునాల్ చెప్పారు. ఈ ఈవీ కారును భారత్లో తయారుచేసి జపాన్తో సహా అనేక దేశాలకు ఎగుమతి చేయబోతున్నట్టు తెలిపారు.

# జగన్ కు బ్యాడ్ టైమేనా



విజయవాడ, నవంబర్ 21, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై నమోదయిన కేసుల విషయం చివరి దశకు చేరుకున్నట్లే కనిపిస్తుంది. ఇప్పుడు బీజేపీ కూడా జగన్ కు సాయం చేసే పరిస్థితుల్లో కనిపించడం లేదు. ఆంధ్రప్రదేశ్ లో సొంతంగా అధికారంలో రాకపోయినా దానికి టీడీపీ, జనసేన అండగా ఉంది. అందుకే జగన్ ను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టే అవకాశాలున్నాయని అనేక మంది సీనియర్ రాజకీయ విశ్లేషకులు కూడా అభిప్రాయపడుతున్నారు. జగన్ వల్ల బీజేపీకి ప్రత్యక్షంగా ప్రయోజనం ఉండదు. అలాగని ఇప్పటి వరకూ నష్టం లేదు. పరోక్షంగా జగన్ తమకు అన్ని రకాలుగా సహకరిస్తున్నాడు. ఆ ఒక్క కారణంతోనే ఇన్నాళ్లు కేసుల విషయంలో చూసీ చూడనట్లు భారతీయ జనతా పార్టీ వ్యవహరించిందంటున్నారు. ఇప్పటి వరకూ ప్రధాని నరంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆశీస్సులు జగన్ కు పుష్కలంగా ఉన్నాయి. అందుకే ప్రధాని నరేంద్ర మోదీ ఏపీకి ఇన్ని సార్లు వచ్చినా జగన్ ను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. జగన కూడా రాష్ట్రంలో తన ప్రత్యర్థి పార్టీలు బీజేపీతో జత కట్టినా బీజేపీని ఒక్క మాట అనడం లేదు. అలాగే కేంద్ర ప్రభుత్వానికి ఏం అవసరమొచ్చినా కమలం పక్కనే నిలబడుతున్నారు. కాంగ్రెస్ తనకు ప్రధాన శత్రువు కావడంతో బీజేపీకి మద్దతు ఇస్తుండవచ్చు. అందుకే ఏ బిల్లు విషయంలోనైనా,రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికల్లోనైనా జగన్ నేరుగానే మద్దతిచ్చి మోదీ కి ఇష్టమైన వ్యక్తిగా మారాడు. అలాగే బీజేపీ విషయంలో ఒక్క విమర్శ కూడా చేయకుండా జాగ్రత్త పడుతున్నారు. కానీ బీజేపీ తన వైఖరి మార్చుకోవడానికి అనేక కారణాలుంటాయి. బీజేపీకి కూడా దక్షిణాదిన అందులో ఆంధ్రప్రదేశ్ లో తమ బలం పెంచుకోవడం అవసరం. అది జగన్ వల్ల సాధ్యం కాదు. కూటమితో ఉంటే సీట్ల సంఖ్య పెంచుకోవచ్చు. అధికారంలో ఒక రాష్ట్రంలో ఉన్నామన్న సంతృప్తి పొందవచ్చు. కానీ జగన్ వల్ల రాజకీయ ప్రయోజనం కొన్నింటికే పరిమిమై ఉంటుంది. ఈ విషయం గ్రహించిన బీజేపీ తన పంథాను మార్చుకోవచ్చన్న సూచనలు బలంగా అందుతున్నాయి. తమకు జగన్ కంటే రాజకీయ ప్రయోజనాలు ముఖ్యమని భావిస్తే జగన్ కు రానున్న కాలంలో కష్టాలు తప్పవన్న సంకేతాలు ఇప్పటికే వస్తున్నాయి. జగన్ నేడు సీబీఐ కోర్టుకు కొన్నేళ్ల తర్వాత హాజరవ్వడాన్ని కూడా ఈ కోణంలోనే చూడాల్సి ఉంటుంది. అందుకే జగన్ కు రానున్నకాలం కష్టకాలమేనని ఖచ్చితంగా చెప్పొచ్చు.

# బోర్డర్స్ లో అడగడుగునా నిఘా

విజయనగరం, నవంబర్ 21, .ఆంధ్రా-ఒడిశా బోర్డర్.. షార్ట్‌కట్‌లో ఏవోబీ. ఈ ప్రాంతంలో మావోయిస్ట్‌ల కదలికలు..గత చరిత్ర అని ఇంతవరకూ భావించారు ఏపీ పోలీసులు. అయితే వరుసగా రెండు రోజులు జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లు.. పోలీసుల ఆలోచనను మార్చేశాయి. దీంతో ఏవోబీలో ఇకపై నో మోర్ గేమ్స్ అంటూ వేట మొదలుపెట్టారు.వరుస ఎన్‌కౌంటర్లు.. మావోయిస్ట్ అగ్రనేతల కదలికలతో యాఃలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. రెండు రోజుల పాటు జరిగిన ఎదురు కాల్పుల్లో మోస్ట్ వాంటెడ్ హిడ్మా సహా ఆరుగురు మవోయిస్ట్‌లు హతం కాగా.. మరునాడు బుధవారం ఉదయం జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో టెక్ శంకర్‌తో పాటు మరో ఆరుగురు మావోయిస్ట్‌లు ప్రాణాలు కోల్పోయారు. మరోవైపు ఏపీలోని వివిధ జిల్లాల్లో తలదాచుకున్న మరో 50 మంది మావోయిస్టులు పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఏపీలో మళ్లీ హైటెన్షన్ మొదలయింది. ఏవోబీని షెల్టర్‌జోన్‌గా మార్చుకోవడానికి మావోయిస్టులప్రయత్నిస్తున్నారని..అందుకోసం ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారిని రిక్రూట్‌మెంట్ చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు.ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టులు ఏపీలోకి తరలిరావడంతో పోలీసుల నిఘా ఒక్కసారిగా పెరిగింది. ఏవోబీతోపాటు తూర్పు గోదావరి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతాల్లో భారీగా కూంబింగ్ నిర్వహిస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లోనూ మావోయిస్టులు ఉన్నారేమోనన్న అనుమానంతో హైఅలర్ట్ ప్రకటించారు. ఇతర రాష్ట్రాల నుంచి ఏపీవైపు మావోయిస్ట్‌లు చొరబడకుండా పటిష్ట నిఘా వేసినట్టు పోలీస్ అధికారులు చెబుతున్నారు.2026 మార్చి నాటికి మావోయిస్టులు లేకుండా చేయాలన్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆదేశాలతో 2024 జనవరి నుంచి దండకారణ్యంలో 'ఆపరేషన్ కగార్' మొదలైంది. ఈ క్రమంలో జరిగిన ఎన్‌కౌంటర్లలో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. 2014లో 126 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండగా.. 2024 నాటికి 38 జిల్లాలకు తగ్గిపోయింది. ఆ తర్వాత ఏడాదిన్నర వ్యవధిలోనే చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాంకేర్, నారాయణపూర్, సుక్మా, జార్ఖండ్‌లోని వెస్ట్‌సింగ్ భూమ్, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలకు మాత్రమే మావోయిస్టు పార్టీ పరిమితమైంది. దీంతో ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న మావోయిస్టులు.. సేఫ్‌జోన్ కోసం పట్టణాలు, నగరాల బాట పట్టారు. ఈ క్రమంలో అలెర్ట్ అయిన ఏపీ పోలీసులు.. మావోయిస్ట్‌లకు బోర్డర్‌లోనే నోఎంట్రీ బోర్డు పెడుతున్నారు

# క్షేత్రస్థాయి సంగతేంటీ... పవన్



విజయవాడ, నవంబర్ 21, జనసేన పార్టీ సంస్థాగతంగా ఆంధ్రప్రదేశ్ లో బలంగా లేదు. పవన్ కల్యాణ్ క్రేజ్.. ఇమేజ్ మీదనే అది ఆధారపడి ఉంది. అయితే మొన్నటి వరకూ ఒక ఎత్తు. పవన్ కల్యాణ్ ను పవర్ లో ఎవరూ చూడలేదు. అధికారంలో లేనప్పుడు ఉండే క్రేజ్ కంటే అధికారంలో ఉన్నప్పుడు ఉండే ఇమేజ్ కు చాలా తేడా ఉంటుంది. మైండ్ సెట్ లోనూ నాయకుల్లో మార్పు వస్తుంది. అధికారంలోకి రాకముందు ప్రశ్నించడానికే వచ్చామంటారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశ్నించడమే మానేస్తారు.క్షేత్ర స్థాయిలో ఉన్న ప్రజాభిప్రాయానికి అనుగుణంగా నడుచుకుంటేనే పార్టీ మనుగడ సాధ్యమవుతుంది. ఈ విషయం అనేక రాష్ట్రాల్లో అనేక మంది విషయాల్లో వెల్లడయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నారు.ఉపముఖ్యమంత్రిగా మాత్రం... జనసేన అధినేతగా పవన్ కల్యాణ్ నిజాయితీ పరుడే.ప్రశ్నించే తత్వం ఉన్న నాయకుడే. కానీ ఉప ముఖ్యమంత్రిగా ఆయన నోరు విప్పితే ప్రతిపక్షంపైనే విరుచుకుపడుతున్నారని, అధికార పార్టీ నేతల అరాచకాలను ప్రశ్నించలేకపోతున్నారన్న ఆవేదన, ఆక్రోశం క్యాడర్ లోనూ, కాపు సామాజికవర్గంలోనూ ఉంది. అనేక విషయాల్లో పవన్ కల్యాణ్ మౌనంగా ఉండటం దాదాపు అన్ని నియోజకవర్గాల్లో జనసేన నేతలను, క్యాడర్ ను ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోకపోవడాన్ని వారు ప్రశ్నిస్తున్నారు. తాము కష్టపడి పనిచేసిన దానికి ఫలితం లేకుండా పోయిందన్న ఆవేదన, నిరాశ, నిస్పృహలు పార్టీ ముఖ్య కార్యకర్తల్లోనూ, పవన్ వీరాభిమానుల్లోనూ వ్యక్తమవుతున్నాయి.కూటమి పార్టీలు కలసి ఉంటే గెలుస్తామని బిందాస్ గా కూర్చోవడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. గత ఎన్నికల్లో అందరం కలసి పనిచేస్తేనే హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ వచ్చిందని, ఇప్పుడు వందకు పైగా నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన పనిచేసే పరిస్థితులు లేవన్నది పవన్ కల్యాణ్ గుర్తిస్తే మంచిదన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు జరిగి రెండేళ్లు కాకముందే ఈ పరిస్థితి ఉంటే రాను రాను ఇది మరింత పెరుగుతుందని, అది పార్టీకి నష్టం చేకూరుతుందని కొందరు పార్టీ అభిమానులు సోషల్ మీడియా వేదిక ద్వారా వార్నింగ్ చేస్తున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పటికైనా నియోజకవర్గాల్లో క్యాడర్, నేతల విషయంలో సీరియస్ యాక్షన్ కు దిగాల్సిందేనని పట్టుబడుతున్నారు. మరి ఏం జరుగుతందో చూడాలి.

## కేడర్ లో కుమ్ములాటలు

తిరుపతి, నవంబర్ 21, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం అమలు చేయడంపై దృష్టి సారిస్తుంటే.. నియోజకవర్గాల్లో తెలుగు తమ్ముళ్లు కొట్టుకుంటున్నారు. అనేక నియోజకవర్గాల్లో టీడీపీలో గ్రూపులు బయలుదేరాయి. కొత్తగా చేరిన వారికి, పాతగా వచ్చిన వారికి మధ్య గ్యాప్ ఏర్పడింది. ఎన్నికయిన ఎమ్మెల్యేల తప్పిదం కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తుంది. ఎమ్మెల్యేలు తమకు అనుకూలురైన కొందరికే కాంట్రాక్టు పనులతో పాటు నామినేటెడ్ పదవులను ఇస్తుండటంతో ఇక దక్కని వారు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని భావించినా అది సాధ్యం కావడం లేదు. మత్రి నారా లోకేశ్ కు ఈ విషయం చెప్పాలనుకున్నా అందుకు సమయం చిక్కడం లేదు..దీంతో అనేక నియోజకవర్గాల్లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పార్టీ అగ్ర నాయకత్వం తప్పిదం లేకపోయినా స్థానిక నాయకత్వం కారణంగానే ఇటువంటి తప్పిదాలు, విభేదాలు ఎక్కువవుతున్నాయని తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలే సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. నియోజకవర్గంలో తాము పడుతున్న ఇబ్బందులు పార్టీ హైకమాండ్ దృష్టికి వెళతాయని వారు సోషల్ మీడియాను ఆశ్రయిస్తున్నారు. దీంతో పార్టీ పరువు రోడ్డున పడుతుంది. అంతే కాదు.. సోషల్ మీడియాలో పడుతున్న వాటిని మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం కూడా చంద్రబాబు, లోకేశ్ దృష్టికి తీసుకెళ్లడం లేదన్న ఆరోపణలు కూడా చేస్తున్నారు. అసంతృప్తిని కప్పి ఉంచితే అది ఎన్నికల సమయానికి బయటపడుతుందన్న భావన టీడీపీ అభిమానుల్లో వ్యక్తమవుతుంది. తాజాగా సత్యవేడు నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలను ఆ పార్టీ కార్యకర్త నూతలపాటి హరిప్రసాద్ చౌదరి చేసిన పోస్టు వైరల్ గా మారింది. అతని పోస్టును చూసి చాలా మంది కార్యకర్తలు తమ నియోజకవర్గంలోనూ ఇంతేనని కామెంట్స్ పెడుతుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది. సత్యవేడు ఎమ్మెల్యేగా ఆదిమూలం ఉన్నప్పటికీ అక్కడ హేమలత, గంగాప్రసాద్, నరసింహయాదవ్, మునస్వామియాదవ్, పద్మరాజు నాటి తిరుగుబాటు అభ్యర్థి చెరుకురసం రమేష్ బాబులు పార్టీలో పనిచేసిన వారికి అన్యాయం చేస్తున్నారని హరిప్రసాద్ చౌదరి ఆరోపించారు. పార్టీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా అధిష్టానం నిర్ణయించిన శంకర్ రెడ్డి టీడీపీ ఓటమి కోసం పనిచేసిన వారిని పక్కన కూర్చొని పెట్టుకొని వారికి ప్రాధాన్యం ఇస్తూన్నారన్నారు. దీంతో పార్టీ కోసం నిజంగా కష్టపడ్డ నాయకుల్లో కష్టాలు అంతర్మథనం ప్రారంభమై తిరిగి గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయనిచెప్పారు. ఇదే పరిస్థితి అనేక నియోజకవర్గాల్లో నెలకొందని అనేక మంది సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

# మార్చి 15 నుంచి టెస్ట్ ఎగ్జామ్స్

తిరుపతి, నవంబర్ 21, పదోతరగతి పరీక్షలను మార్చి 15 లేదా 21 నుంచి నిర్వహించడానికి విద్యాశాఖ సన్నద్ధమైంది. ఈసారి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. పూర్తి సాంకేతికత వాడుకొని ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించారు. పరీక్ష సెంటర్ నిర్ణయం నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ అమరావతి నుంచి చేపట్టనున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. ఇంటర్ ప్రాక్టికల్స్‌కు, పండగలతో పదోతరగతి విద్యార్థులకు ఎక్కడా ఇబ్బంది రాకుండా పరీక్షల షెడ్యూల్‌ను నిర్ణయించనున్నారు. అందుకే మార్చి 16 లేదా 21 తేదీ నుంచి పరీక్షలు జరగనున్నాయి. 11 రోజుల పాటు జరిగే పరీక్షలకు ఆదివారం మినహా వేరే రోజు సెలవు రాకుండా ప్లాన్ చేస్తున్నారు.పదో తరగతి పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్‌ను ఇవాళ రేపు విడుదల చేసే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. పరీక్షల్లో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా సాఫీగా టెన్షన్ లేకుండా పరీక్షలు రాసుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. సెంటర్‌కు సులభంగా చేరుకునేలా సాంకేతికతను వాడుకోనున్నారు. విద్యార్థులకు కేటాయించిన పరీక్ష సెంటర్ అడ్రెస్‌ను క్యూఆర్ కోడ్ ద్వారా హాల్‌టికెట్‌పై ముద్రిస్తారు. దీంతో సెంటర్‌కు ఈజీగా చేరుకొనేలా ప్లాన్ చేస్తున్నారు. పరీక్ష కేంద్రం ఎంపిక నుంచి సిబ్బంది నియామకం వరకు అన్నింటినీ ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖాధికారులు పర్యవేక్షించే వాళ్లు. ఇప్పుడు ప్రభుత్వ పరీక్షల డైరెక్ట్ విభాగం వీటిని పర్యవేక్షిస్తోంది. రాష్ట్ర స్థాయి నుంచే కేంద్రం, కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బందిని నియామకం చేపడతారు. పరీక్షలు నిర్వహించేందుకు ఆసక్తి ఉన్న పాఠశాలలను ముగ్గురు ఉన్నతాధికారుల టీం పరిశీలిస్తుంది. అక్కడ ఉండే పరిస్థితులు, ఇతర సౌకర్యాలను తనిఖీ చేస్తుంది. అన్నీ అనుకూలంగా ఉంటే వారికి పరీక్ష కేంద్రం అనుమతి ఇస్తుంది. పదో తరగతి పరీక్షల టైంలోనే ఇంటర్ ప్రాక్టికల్స్ ఉన్నందున జూనియర్ కాలేజీలలో సెంటర్ ఇవ్వకూడదని నిర్ణయించారు. ఒక్క పరీక్ష కేంద్రాల ఎంపిక మాత్రమే కాకుండా పరీక్షలు సజావుగా సాగేందుకు సిబ్బంది నియామకం కూడా నేరుగా రాష్ట్ర స్థాయి నుంచే చేపడతారు. చీఫ్ సూపరింటెండెంట్లు, విభాగ అధికారులు, ఇన్విజిలేటర్లు అందర్నీ కూడా డీజీఈ కార్యాలయం నుంచే నియమిస్తారు. గ్రేడ్-2 హెచ్‌ఎంలు, స్కూలు అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఇతరుల వివరాలను ఆన్‌లైన్‌లో తీసుకుంటారు. వాటి ఆధారంగా నియామకాలు చేపడతారు. వాటిని ఆయ పాఠశాలలకు పంపిస్తారు. మరోవైపు తీసుకొని ఎంపిక చేసి, వాటి జాబితాలను జిల్లాలకు పంపనున్నారు.

# జనం ఉంటేనా బయిటకు వస్తారా...

నెల్లూరు నవంబర్ 21,జగన్మోహన్ రెడ్డి తన తీరు మార్చుకోవడం లేదు. తాను ఇంటి నుంచి బయటకు వస్తే జనం ఉండాల్సిందేనని చెబుతున్నారు. అది మృతుల కుటుంబాలకు పరామర్శకు వెళ్లినా.. లేకుంటే కోర్టు కేసులకు హాజరైనా.. బల ప్రదర్శన తప్పదు. చివరకు జైల్లో ఉన్న తమ వారిని పరామర్శించేందుకు వెళ్లినా అక్కడ జగన్ మామయ్య అంటూ గుక్క తిప్పుకునే ఏడ్చే సీన్లు ఉండాల్సిందే. ఎందుకంటే తాను ఎలివేట్ కాలేనన్న ఆందోళన జగన్మోహన్ రెడ్డిలో నిత్యం ఉంటుంది. అయితే తాజాగా ఆయన ఈరోజు హైదరాబాద్ వెళ్లారు. చాలా రోజులకు సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. ఈ క్రమంలో ఎక్కడికక్కడే జన సమీకరణ స్పష్టంగా కనిపించింది. చక్కటి చిరునవ్వుతో చేతులెత్తి నమస్కరిస్తూ వారిని ఉత్తేజపరిచారు జగన్మోహన్ రెడ్డి. తాను కోర్టుకు వెళుతున్నాం అన్న విషయం కూడా మరిచిపోయి చిరునవ్వుతో.. వెకిలి నవ్వుతో వారిని ఉత్తేజపరిచారు.ఎందుకో జగన్మోహన్ రెడ్డి జనాన్ని మరిచిపోలేకపోతున్నారు. జనం లేకపోతే తన నాయకత్వం మరింత బలహీనం అవుతుందని భావిస్తున్నారు. దానికి కారణాలు లేకపోలేదు. ఎందుకంటే జనం సెంటిమెంటు నుంచి పుట్టిందే ఆయన పార్టీ. రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో, అంతులేని సానుభూతి ఉన్న సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పునాదులు వేశారు జగన్మోహన్ రెడ్డి. అదే సెంటిమెంట్తో గోడలు కట్టారు. అడ్డగోలుగా స్లాబ్ కూడా వేశారు. ఇప్పుడు అందులో నిరంతరాయంగా నివాసం ఉండేందుకు అదే సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగిస్తున్నారు. అందులో భాగమే తాను ఇంటి నుంచి బయటకు అడుగుపెట్టిన మరుక్షణం జనం కనిపించాలన్న తపన ఆయనది. కానీ జనం దానిని కోరుకోవడం లేదు. జనం ఆలోచన అంతా గడిబిడి వాతావరణం కాదు. చాలా పీస్ ఫుల్ గా ఆలోచిస్తున్నారు ఏపీ ప్రజలు. దానిని గుర్తించలేని స్థితిలో ఉన్నారు జగన్మోహన్ రెడ్డి.ఒక ప్రభుత్వం ఎలా నడపాలో జగన్మోహన్ రెడ్డిని చూసి నేర్చుకోవచ్చు. అయితే ఆయన గొప్పలా పాలించారు అని చెప్పడం లేదు కానీ. జగన్ లా పాలించకపోవడం అసలైన పాలన. ఇప్పుడు చంద్రబాబుచేస్తోంది అదే. జగన్మోహన్ రెడ్డి మాదిరిగా హడావిడి లేదు. బయటకు వెళితే జన సమీకరణ లేదు. కేవలం ఒక్కరే చంద్రబాబు వాహనంలో వెళ్తున్నారు. ఒకే ఒక్క గ్రామ ప్రజల మధ్య పథకాలను ప్రారంభిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సైతం ఒంటరిగానే అడవికి వెళ్తున్నారు. రక్షణగా మందీ మార్బలం లేదు. ప్రభుత్వంలో ఉన్నామన్న దర్పం లేదు. అధికార పార్టీ వారు సింపుల్ గా ఉన్నారు. అధికారం నుంచి ప్రతిపక్షంలో మారిన వారు మాత్రం అదే దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈరోజు జగన్ హైదరాబాదులో అడుగుపెట్టిన మరుక్షణం భాగ్యనగరం ప్రజలకు చుక్కలు కనిపించాయి. అయితే జై కొట్టిన జనానికి ఇది కనిపించలేదు. జై కొట్టిన వారికి కనిపించలేదు. ఎటోచ్చి మిగతా ప్రజలే ఛీ కొడుతున్నారు.

# కొడాలి, వల్లభనేనిలకు స్మూత్ వార్నింగ్

విజయవాడ, నవంబర్ 21,వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి సీరియస్ గా ఉన్నారు. పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో కఠినంగానే వ్యవహరిస్తున్నారు. ఎదురుగా చూస్తుంటే బలమైన కూటమి. ఆపై కేంద్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం ఉంది. మొన్ననే బీహార్ ఎన్నికల ఫలితాలతో ఎన్డీఏ దూకుడుగా ఉంది. భవిష్యత్తులో ఏపీలో అటువంటి ఫలితాలు వస్తాయన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో తాను జాగ్రత్త పడకపోతే వచ్చే ఇబ్బందులు జగన్మోహన్ రెడ్డికి తెలుసు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి 175 నియోజకవర్గాలపై దృష్టి పెట్టారు. ముఖ్యంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలమైన నియోజకవర్గాల్లో పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అయితే అక్కడ ఏమంత పరిస్థితి బాగాలేదని తెలుసుకొని జగన్మోహన్ రెడ్డి ఆశ్చర్యానికి గురయ్యారట. ఓ 20 మంది నియోజకవర్గ ఇన్చార్జిలు పార్టీకి అందుబాటులో లేరని గుర్తించారట. వారందరినీ తాడేపల్లికి పిలిపించి పార్టీలో ఉంటారా? నియోజకవర్గ బాధ్యతలు చూస్తారా? లేకుంటే ప్రత్యామ్నాయం చూసుకోమంటారా? అని అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. అయితే ఇందులో జగన్మోహన్ రెడ్డికి అత్యంత ఇష్టమైన ఇద్దరు నేతలు ఉండడం ఇప్పుడు ప్రాధాన్యత సంతరించుకుంది.కొద్దిరోజులుగా మాజీ మంత్రి కొడాలి నానిగుడివాడ నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయన దారుణ పరాజయం చవిచూశారు. ఊహించని ఓటమి పొందారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి కొడాలి నాని కనిపించడం మానేశారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ కు పరిమితం అయ్యారు. గుండెపోటు రావడంతో ఆయన బొంబాయి లోని పేరు మోసిన ఆసుపత్రిలో చికిత్స పొందారు. అటు నుంచి హైదరాబాద్ వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు.

కానీ గుడివాడలో మాత్రం యాక్టివ్ కావడం లేదు. కేసుల భయంతోనే కొడాలి నాని నియోజకవర్గానికి దూరంగా ఉన్నారన్న టాక్ ఉంది. మూడు నెలల తర్వాత యాక్టివ్ అవుతానని చాలా రోజుల కిందట చెప్పారు నాని. ఇప్పుడు పార్టీ కార్యక్రమాలు సైతం గుడివాడలో నిర్వహించడం లేదు.

దీనిపైనే జగన్మోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే జగన్ ప్రశ్నించేసరికి కొడాలి నాని షాక్ కు గురైనట్లు సమాచారం.ఇక వల్లభనేని వంశీసైతం జగన్మోహన్ రెడ్డి పిలిచిన 20 మంది నేతల్లో ఒకరు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వల్లభనేని వంశీ పై కేసులు నమోదైన సంగతి తెలిసిందే. చాలా రోజులపాటు వంశీ రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. జైల్లో ఉన్నప్పుడే తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత గన్నవరంలో యాక్టివ్ అవుతానని చెప్పారు. అయితే కాలం గడుస్తున్నా.. వల్లభనేని వంశీ మాత్రం గన్నవరంలో క్రియాశీలకం కావడం లేదు. అక్కడ పార్టీ కార్యక్రమాలు కూడా జరగడం లేదు. దీంతో జగన్మోహన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యాక్టివ్ కాకుంటే ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని చూసుకుంటానని కూడా హెచ్చరించారట. ఈ పరిణామాన్ని ఊహించని వల్లభనేని వంశీ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారట.అయితే జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని సమర్థించే క్రమంలో కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ ప్రత్యర్థులపై విరుచుకుపడేవారు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు ఆయన కుమారుడు లోకేష్ విషయంలో ఈ ఇద్దరు నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలు మామూలుగా ఉండేవి కాదు. అయితే ఈ వ్యాఖ్యలే ప్రజల్లోకి బలంగా వెళ్లాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని పలుచన చేశాయి. వీరి విషయంలో జగన్మోహన్ రెడ్డికి కూడా అనేక రకాల అభ్యంతరాలు ఉన్నాయి. ఇప్పుడు పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉండడంతో వీరిద్దరికీ షాక్ ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో?

# శబరిమల యాత్ర భక్తుల పట్ల అమానుషంగా ప్రవర్తించిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలి

## శబరిమల క్షేత్రం ప్రాశస్త్యం దెబ్బ తీసే విధంగా నాస్తిక ఎల్ డీఎఫ్ వ్యవహరిస్తోంది

## ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ ఆగ్రహం

విజయవాడ.. నాస్తిక ఎల్డీఎఫ్ ప్రభుత్వ విధానాల వల్ల శబరిమలలో అయ్యప్ప భక్తులు పడుతున్న కష్టాలు చూసి నా హృదయం చలించిపోతందన్నారు. శబరిమల పవిత్ర క్షేత్రం పట్ల కనీస గౌరవం లేకుండా, భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేయడంలో కేరళ కమ్యూనిస్ట్ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. అయ్యప్ప సేవా సంఘం, అమృతానందమయి మఠం లాంటి ధార్మిక సంస్థలు సేవ చేయకుండా అడ్డుకోవడం ఈ ప్రభుత్వానికి హిందువుల పట్ల ఎంత వ్యతిరేకత ఉందో తెలియజేస్తుంది. హిందువుల మనోభావాలను గౌరవించని ఈ ప్రభుత్వం తక్షణం తమ వైఖరిని మార్చుకోవాలి. భక్తుల ఇబ్బందులకు కేరళ ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఎపి బిజెపి చీఫ్ పివిఎన్ మాధవ్ డిమాండ్ చేశారు. శబరిమల పవిత్ర తను దెబ్బ తీయడానికి ఎల్ డీఎఫ్ కుట్రలు

## బీజాపూర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం..ఒకరు మృతి






రంగారెడ్డి మొయినాబాద్ పరిధిలోని కనకమామిడి గేటు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. రెండు కార్లు ఎదురు ఎదురు వచ్చి ఢీకొనడంతో ఒకరు స్పాట్ లోనే చనిపోయారు. 9 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ బీజాపూర్ రహదారిపై నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి ఈ నెలలో బస్సు ప్రమాదం మరువక ముందే నిన్న లారీ ప్రమాదం జరిగింది. ఈరోజు కారు ప్రమాదాలు వాహనదారులు రోడ్డు పనులను వేగవంతం చేయాలన్నారు..

# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్!

## భారీ సంఖ్యలో లబ్ధిదారుల తొలగింపు;

న్యూఢిల్లీ, నవంబర్ 21, దేశంలో చాలా మంది ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్నారు. పేద, అవసరమైన ప్రజలకు రెండు పూటలా ఆహారం కూడా దొరకదు. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రభుత్వం నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ కింద వీరికి ఉచిత రేషన్ సౌకర్యం కల్పిస్తుంది.దేశంలో ఉచిత రేషన్, తక్కువ ధరలో రేషన్ పొందడానికి రేషన్ కార్డు తప్పనిసరి. ఇటీవల రేషన్ కార్డుల నుంచి పెద్ద సంఖ్యలో పేర్లు తొలగిస్తున్నారనే వార్త వచ్చింది. అర్హత లేని వారిని తొలగించాలని ప్రభుత్వం భావిస్తోంది. అయినప్పటికీ కార్డును ఉపయోగించుకుంటున్నారు.అనేక చోట్ల తనిఖీల్లో మరణించిన వ్యక్తుల పేర్లతో కూడా సంవత్సరాలుగా రేషన్ తీసుకుంటున్నట్లు తేలింది. ఇదంతా ఆపడానికి ధృవీకరణ వేగవంతం చేశారు. అనర్హులైన లబ్ధిదారులను నిరంతరం తొలగిస్తూనే ఉన్నారు. గత కొన్ని నెలల్లో ప్రభుత్వం ఉచిత రేషన్ పథకం నుంచి 2.25 కోట్ల పేర్లను తొలగించింది.ఆ పథకం కోసం అర్హత లేని వారిపైనే ఈ చర్య తీసుకున్నారు. లబ్ధి కేవలం అర్హులకే అందాలని మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. అందుకే అసలైన అవసరమైన వారు మాత్రమే వ్యవస్థలో కొనసాగేలా ప్రతి రాష్ట్రంలోనూ రికార్డులను మళ్లీ పరిశీలిస్తున్నారు.పరిశోధనలో చాలా మంది ప్రభుత్వ పథకాల ప్రయోజనం పొందడానికి మాత్రమే రేషన్ కార్డులు పొందారని తేలింది. కొంతమంది 6 నెలలుగా రేషన్ తీసుకోలేదు. దీని కారణంగా ప్రభుత్వం అలాంటి కుటుంబాలను ఖఆా జాబితా నుంచి తొలగించడానికి సిద్ధమవుతోంది.మీ పేరు కూడా జాబితా నుంచి తొలగించారని మీరు భావిస్తే ఆ విషయాన్ని తనిఖీ చేయడం సులభం. దీని కోసం నిటబజీ.ఱనీల.తిని ని సందర్శించండి. ఇక్కడ రేషన్ కార్డ్ ఎంపికను ఎంచుకోండి. తరువాత ఖీజీబితినీని అజీతీట ఆవబిజీతిశ్రీబ వాని ాబిజీబివ ఖనీతీబిజీశ్రీబపై క్లిక్ చేయండి. ఇప్పుడు మీ రాష్ట్రం, జిల్లా, బ్లాక్, పంచాయతీని ఎంచుకోండి. తరువాత మీ రేషన్ షాప్, కార్డ్ రకాన్ని ఎంచుకోండి.మీ ముందు ఒక జాబితా కనిపిస్తుంది. మీ పేరు ఉంటే, మీ కార్డు యాక్టివ్ గా ఉంది. లేకపోతే, పేరు తొలగించారో తెలుస్తుంది. ఒకవేళ మీ రేషన్ కార్డు యాక్టివ్గా లేకపోయే వ-ఖజఅ చేయడం మర్చిపోవద్దు. వ-ఖజఅ అప్డేట్ చేయని కార్డులు మొదట డీయాక్టివేట్ చేస్తారు. తర్వాత తొలగిస్తారు.

# ముందు నుయ్యి వెనుక గొయ్యి...

## కాంగ్రెస్ కిం కర్తవ్యం

హైదరాబాద్, నవంబర్ 21, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హతా పిటిషన్లపై విచారణ ముగిసే దశలో ఉంది. సుప్రీం కోర్టు ధిక్కరణ నోటీసు జారీ చేయడంతో విచారణ వేగం పెంచారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేల క్రాస్-ఎగ్జామినేషన్ పూర్తి అయింది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలుక తాజాగా నోటీసులు జారీ చేశారు. వీరిద్దరి విషయం పరిస్థితి మరింత సంక్లిష్టంగా ఉంది. ఈ ఇద్దరూ పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పార్టీ మారలేదని పిటిషన్లు తిరస్కరించడానికి అవకాశం లేకుండా పోయింది. 10 మంది ఫిరాయింపు ఎమ్మెల్యేపై 'అంటీ-డిఫెక్షన్ లా' కింద అనర్హతా పిటిషన్లు దాఖలు చేసింది. 10వ షెడ్యూల్ ప్రకారం, పార్టీ విప్ ధిక్కరించి మరో పార్టీలోకి చేరితే అనర్హతా వేటు వేయాలి. సుప్రీం కోర్టు జూలై 31, 2025న స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోమని ఆదేశించింది. అయితే, స్పీకర్ ఇంకా సమయంకోరారు. బీఆర్ఎస్ మళ్లీ సుప్రీంకోర్టులో ధిక్కరణ పిటిషన్ వేసింది. నవంబర్ 17న కోర్టు 'కాంటెంప్ట్' నోటీసు జారీ చేసి, "రాజకీయ పక్షపాతం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలి" అని హెచ్చరించింది. దీంతో స్పీకర్ వేగాన్ని పెంచుకుని, విచారణ పూర్తి చేస్తున్నారు. డిసెంబర్ 20లోపు నిర్ణయం ప్రకటించనున్నారు. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని వాంగ్మూలం ఇచ్చారు.

ఎనిమిది మంది ఎమ్మెల్యేలు క్రాస్-ఎగ్జామినేషన్‌లో "మేము బీఆర్ఎస్‌లోనే ఉన్నాం" అని చెప్పారు. వారు అఫిడవిట్‌లు సమర్పించి, "పార్టీ మార లేదు, ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాం అంతే" అని వాదించారు. బీఆర్ఎస్ వద్ద విప్ ధిక్కరణకు సంబంధించిన గట్టి ఆధారాలు లేకపోవడం వల్ల, ఈ ఎనిమిది మందిపై అనర్హతా వేటు వేయకపోవచ్చునని నిపుణులు అంచనా వేస్తున్నారు. "అంటీ-డిఫెక్షన్ లా ప్రకారం, పార్టీ మారినట్లు ప్రూఫ్ లేకుండా అనర్హతా వేయలేరు" అని నిపుణులు చెబుతున్నారు. స్పీకర్ బీఆర్ఎస్ పిటిషన్లను తిరస్కరించవచ్చు. వారు కోర్టుకు వెళ్తారా లేదా అన్నది తర్వాత విషయం. కానీస్పీకర్ అయితే నిర్మయం తీసుకుంటారు. కడియం శ్రీహరి, దానం నాగేందర్ విషయంలో బీఆర్ఎస్ వద్ద గట్టి ఆధారాలు ఉన్నాయి. శ్రీహరి కుమార్తె కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా గెలిచారు. ఆయన తాను బీఆర్ఎస్ లో ఉన్నానని చెప్పుకునేందుకు అంగీకరించడం లేదు. నాగేందర్ 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆ విషయాన్ని కాదనలేరరు. ఇద్దరూ నోటీసులకు స్పందించకుండా అదనపు సమయం అడిగారు. ఇప్పుడు అఫిడవిట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఈ ఇద్దరిపై నిర్ణయం తీసుకోవాలంటే అనర్హతా వేటు వేయాల్సిందే. అనర్హతా వేటు వేయాల్సిన పరిస్థితి వస్తే ఆ ఇద్దరితో రాజీనామాలు చేయించి ఉపఎన్నికలకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని రాజకీయవర్గాలుచెబుతున్నాయి. అనర్హాత వేటు కంటే.. రాజీనామా ద్వారా ఉపఎన్నికలకు వెళ్లడం కీలకం. అయితే పార్టీ మార్పు ద్వారా వచ్చిన ఉపఎన్నికల విషయంలో ప్రజలు వ్యతిరేకంగా స్పందించడానికి అవకాశాలు ఉంటాయి. అందుకే సీఎం రేవంత్ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపఎన్నికలు రావు అంటున్నారు. ఇలాంటి విషయాల్లో స్పీకర్ నిర్ణయమే ఫైనల్ అవుతుంది. అందుకే ఈ వివాదం.. సుప్రీంకోర్టులో కొనసాగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి.

## ఇంటర్ ఎగ్జామ్స్ కు అంతా సిద్ధం

హైదరాబాద్, నవంబర్ 21, తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్స్ పరీక్షలు ఇకపై మరింత కట్టుదిట్టమైన నిఘా నీడలో ప్రాక్టికల్స్‌లో మాస్ కాపీయింగ్ లేకుండా జరగనున్నాయి. ఈ మేరకు ఇంటర్ బోర్డు కఠిన చర్యలకు ఉపక్రమించింది. గత ఏడాది కూడా ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను అమర్చి.. ఇంటర్ బోర్డులోని కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ సారి ఫ్లయింగ్ స్క్వాడ్ల బృందాలను పెద్దసంఖ్యలో రంగంలోకి దించనున్నారు. అటు సీసీ కెమెరాలు.. ఇటు ఫ్లయింగ్ స్క్వాడ్లు నిఘాలో 'కమాండ్ కంట్రోల్' పరిధిలోని కళాశాలల్లోనే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ జరగనున్నాయి.వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి 21వ తేదీ వరకు ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈసారి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 4 లక్షల మంది ఈ పరీక్షలకు హాజరవుతారు. గత ఏడాది సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన నేపథ్యంలో బోర్డు నుంచి ప్రాక్టికల్స్ పర్యవేక్షణ కోసం డిపార్ట్‌మెంటల్ అధికారులను నియమించలేదు. చివరి నిమిషంలో ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల అనేక ప్రైవేట్ కాలేజీల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేసుకోలేని పరిస్థితి దాపురించింది. ఈ సారి అన్ని పరీక్షా కేంద్రాల్లో పక్కాగా సీసీ కెమెరాలు అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. డిపార్ట్‌మెంటల్ అధికారులతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను భారీ సంఖ్యలో ఏర్పాటు చేయనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఓ ప్రకటనలో తెలిపారు.కేజీబీవీలు, మోడల్ స్కూళ్లు పాఠశాల విద్యాశాఖ పరిధిలో గురుకులాలు ఆయా శాఖల పరిధిలో ఉన్నాయి. దీంతో వాటిల్లో సీసీ కెమెరాలున్నటికీ.. అవి బోర్డు కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయలేదు. ఈ స్కూళ్ల పరిధిలో ఏదైనా అక్రమం జరిగినా చర్య తీసుకునే అధికారం బోర్డుకు లేదు. అందుకే ఈ సారి వాటిల్లో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలను ఇంటర్ బోర్డు తొలగించింది. దీంతో అక్కడి విద్యార్థులంతా ప్రాక్టికల పరీక్షలకు ప్రభుత్వ కాలేజీలకు రావాల్సి ఉంటుంది. అయితే ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలు మాత్రం కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానమై ఉన్నందున వాటిల్లోనే ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. కాగా 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు కూడా ప్రాక్టికల్స్ నిర్వహించనున్నట్లు ఇటీవల సర్కార్ నిర్ణయించిన సంగతి తెలిసిందే.

# ఢిల్లీకి చేరిన కాంగ్రెస్ కర్ణాటక పంచాయితీ

బెంగళూరు, నవంబర్ 21, ఇప్పటికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దారుణంగా మారింది. కర్ణాటక , తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఆ పార్టీ అధికారంలో ఉంది. ఇటీవల బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహా ఘట్ బంధన్ గెలుస్తుందని.. అందులో కాంగ్రెస్ పార్టీకి సింహభాగం లభిస్తుందని అందరూ అనుకున్నారు. కానీ ఊహించిన విధంగా బీహార్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఫలితాలు రాలేదు. పైగా ఈసారి సింగిల్ డిజిట్ స్థానాలకు మాత్రమే కాంగ్రెస్ పార్టీ పరిమితం అయిపోయింది. ఒకరకంగా ఆ పార్టీ అగ్రనాయకత్వానికి బీహార్ ఎన్నికలు తీవ్ర ఇబ్బందికరంగా పరిణమించాయి.ఈ పరిణామాలు ఇలా ఉండగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి.. కర్ణాటక రాష్ట్రంలో సిద్ధరామయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. అయితే కొంతకాలంగా ఇక్కడ ముఖ్యమంత్రి మార్పు ఖాయమని ప్రచారం జరుగుతోంది. ఆ మధ్య సిద్ధరామయ్య ఓ భూ కుంభకోణంలో చిక్కుకున్నారు. దీనికి సంబంధించి సిద్ధరామయ్య, ఆయన కుటుంబ సభ్యులపై రకరకాల ఆరోపణలు వినిపించాయి. అయితే దీనిపై ఇప్పటికి విచారణ కొనసాగుతూనే ఉంది. ఇది ఇలా ఉండగానే సీతారామయ్య ను మార్చుతారని.. ఆయన స్థానంలో డీకే శివకుమార్ ను ముఖ్యమంత్రిగా చేస్తారని ప్రచారం మొదలైంది. అయితే నిన్నటి వరకు ఇది మీడియాలో ప్రచారంగా మాత్రమే ఉండేది. ఉన్నట్టుండి కర్ణాటక రాష్ట్రంలో ఊహించని విధంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. ముఖ్యంగా ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ చుట్టూ అక్కడి రాజకీయాలు కేంద్రీకృతమయ్యాయి.కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీ వెళ్లారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా రెండున్నర సంవత్సరాలు అవుతోంది. ఈ క్రమంలో పవర్ షేరింగ్ కోసం అధిష్టానం మీద ఒత్తిడి తీసుకురావడానికి డీకే శివకుమార్ ఢిల్లీ వెళ్ళినట్టు తెలుస్తోంది. బుధవారం రాత్రి ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తో, గురువారం తీసి వేణుగోపాల్ తో డీకే ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భేటీ అవతారని తెలుస్తోంది. జాతీయ మీడియాలో ప్రధానంగా ఈ వార్తలు ప్రసారం అవుతున్న నేపథ్యంలో కచ్చితంగా ముఖ్యమంత్రి మార్పు ఉంటుందని తెలుస్తోంది. అయితే ఈ పరిణామాలపై డీకే వర్గం ఇంతవరకు నోరు మెదపలేదు. ఢిల్లీ ఎందుకు వెళ్తున్నారని విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు.

కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన తర్వాత వాస్తవానికి డీకే శివకుమార్ కు ముఖ్యమంత్రి పీఠం ఇవ్వాలని అధిష్టానం నిర్మించినట్లు సమాచారం. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడానికి కూడా శివకుమారే ప్రధాన కారణం. అయితే అధిష్టానంలో కొంతమంది వ్యక్తులు సిద్ధరామయ్యకు అనుకూలంగా ఉండడంతో శివకుమార్ కు దక్కాల్సిన ముఖ్యమంత్రి పీఠం సిద్ధ రామయ్యకు సొంతమైంది. అయితే అప్పట్లో పవర్ షేరింగ్ ఒప్పందం కుదిరినట్టు సమాచారం. అందువల్లే డీకే శివకుమార్ ఆ విషయాన్ని గుర్తు చేయడానికి ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం.

# జోరుగా సాగుతున్న నీళ్ల వ్యాపారం

హైదరాబాద్, నవంబర్ 21, శుద్ధ జలం పేరిట కొందరు వ్యాపారులు మంచి నీళ్ల వ్యాపారంతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్ల నీళ్లను సరఫరా చేస్తున్నా.. నీళ్ల వ్యాపారం జోరుగానే సాగుతోంది. వాటర్ ప్లాంట్ కేంద్రాల నిర్వాహ కులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. కాలంతో సంబంధం లేకుండానే నీళ్ల వ్యాపారంతో యేటా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. సుమారుగా 50శాతం మంది ప్రజలు మినరల్ వాటర్ డబ్బా నీళ్లనే వినియోగిస్తున్నట్లు తెలుస్తుంది.వేసవిలో ఈ వ్యాపారం మరింత ఊపందుకుంటుంది. ఒకప్పుడు పట్టణాలకే పరిమితమైన మినరల్ వాటర్.. ప్రస్తుతం పల్లెలకు కూడా సరఫరా అవుతుంది. ప్రతీ గ్రామంలో ఒకటి, రెండు వాటర్ ప్లాంట్లు వెలుస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ఏర్పా టు చేసిన ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజలు మినరల్ వాటర్ వైపే మొగ్గు చూపుతున్నారు.మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేస్తున్న నీళ్లు శుద్ధ జలమని అధికారులు ఎంత చెబుతున్నా.. ప్రజలు ప ట్టించుకున్నట్లే కనిపించడం లేదు. క్షేత్రస్థాయిలో అక్రమంగా మంచినీళ్ల వ్యాపారం జరుగు తున్నా.. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కనిపించడం లేదు. అంతటా నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్లను నడుపుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు ప ట్టించుకున్న దాఖలాలే కనిపించడమే లేదు. ఏదైనా ఫిర్యాదులు వస్తే హడావుడి చేయడం, ఆ తర్వాత సైలెంట్ అయిపోవడం అధికారులకు అలవాటుగా మా రిందంటున్నారు. ఇంత జరుగుతున్నా.. జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కొంత మంది వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నేరుగా నీటిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. వాటర్ ప్లాంట్ కేంద్రాలలో నీటిని శు భ్రపర్చకుండానే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తుంది. చాలా చోట్ల శుద్ధి చేయని నీటి క్యాన్లలోనే నీళ్లను నింపుతూ ఇంటింటికీ సరఫరా చేస్తున్నారు. ఆ నీటినే మినరల్ వాటర్గా భావిస్తున్న ప్రజలు అనారోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటున్నారు. ప్రతీ నిత్యం ప్లాస్టిక్ డబ్బాలను శుభ్రపర్చాల్సి ఉండగా.ఏ వాటర్ ప్లాంట్ కేంద్రంలో నూ ఇలాంటి పరిస్థితి కనిపించడం లేదు.20లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ను ఆరు నెలల వరకు వినియోగిస్తే దానిని తిరిగి వాడకూడదనే నిబంధన ఉన్నప్పటికీ.. అంతటా రెండు, మూడేళ్లుగా ఒకే వాటర్ క్యాన్ను ఉపయోగిస్తూ నీటిని సరఫరా చేయ డం పరిపాటిగా మారింది. నాసిరకమైన ప్లాస్టిక్ డబ్బాలు, నొక్కులు పడి లోపలి భాగంలో నాచు, పాకురు పేరుకుపోతున్నా.. పట్టించుకోవడమే లేదని వినియోగదారులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలు పూర్తిగా నల్లబడిపోయి అధ్వానంగా కనిపిస్తున్నా.. మార్చే ప్రయత్నం కూడా చేయడం లేదు. నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు గురయ్యే అవ కాశముందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.వాటర్ ప్లాంట్ నిర్వాహకులు తన ఇంటి వద్ద, కానీ పొలంలో కానీ ఒక నీటి బావిని (అనగా బోర్ )వేయించుకో ఇష్టారాజ్యంగా నీటిని సరఫరా చేస్తున్నా.. అడిగే వారే కరువవుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. అసలు నిబంధనల ప్రకారం బీఐఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాం డర్డ్) నిర్దేశించిన ప్రమాణాల ప్రకారమే నీటిని శుద్ధి చేయాలి. అలాగే విశాలమైన గదులతో పాటు ఏయిర్ కండిషన్ ఉన్న గదులు, ప్రయోగశాల తప్పనిసరిగా ఉండాలి.

రసాయన శాస్త్రంలో గాని, మైక్రో బయాలజీ లో కనీసం డిగ్రీ పట్టా పొందిన వారు నీటి శుభ్రతను పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఎంత మోతాదులో కాల్షియం, మెగ్నిషియం ఉందో? గమనిస్తూ ఉండాలి.కానీ, ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని తెలుస్తుంది. కేవలం పదో తరగతి ఉత్తీర్ణత కాకపోయినా కొందరు యువకులను నియ మించుకొని యథేచ్ఛగా నీటివ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు. అర్హత, అను భవం ఉన్న వారు ఎక్కడా కనిపించడం లేదు.

అంతేకాకుండా నీటిని నింపడా నికి ముందు ప్లాస్టిక్ క్యాన్లను శుభ్రంగా కడిగి రివర్స్ ఆస్మోసిస్ వ్యవస్థ ద్వారా నీటిలో బ్యాక్టీరియాను నిర్మూలించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బయోలాజికల్ బ్యాక్టీరియా పరీక్షలు జరపాలని నిపుణులు పేర్కొంటు న్నారు. అయినా ఎక్కడా ఇలాంటి నిబంధనలు పాటించిన దాఖలాలే కపిపించడం లేదు.

# పత్తి రైతులకు నిరాశేనా



అదిలాబాద్, నవంబర్ 21, ఒకప్పుడు తెల్లబంగారంగా విరాజి ల్లిన పత్తి నేడు రైతుల జీవితాల్లో కల్లోలం సృష్టిస్తున్నది. అతివృష్టి, అనావృష్టులతో దిగుబ డులు తగ్గటం, ప్రభుత్వం ప్రకటిస్తు న్న మద్దతు ధర రైతులకు ప్రయోజనకరం గా లేకపోవటం, బహిరంగ మార్కెట్లో దళారుల జోక్యం, సిండికేట్ వ్యాపారుల కుమ్మక్కు, పాలకుల విధానాలు ఇందుకు కారణంగా ఉన్నాయి. ఇలాంటి పరిస్థితు ల మధ్య నేడు మార్కెట్లో లభిస్తున్న పత్తి ధరలు రైతాంగంలో తీవ్ర ఆందోళన కు గురి చేస్తున్నాయి.సీజన్ ఆరంభం నుంచి అన్నదాతకు కాలం పరీక్ష పెడు తూనే ఉంది. జూన్, జులై నెల లో వర్షాలు రైతులతో దాగుడు మూతలాడటంతో పాటు, మోంథా తుఫాన్ తీరని నష్టా న్ని మిగిల్చింది. మరోవైపు మార్కెట్లు, జిన్నిం గ్ మిల్లులు, సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్ద పత్తి కొనుగోళ్ళ ను సోమవారం నుం చి బంద్ పెట్టారు. దీంతో పత్తిని అమ్ముకు నేందుకు వచ్చిన రైతులకు నిరాశ తప్ప డం లేదు. డబ్బులు అత్యవసరమైన రై తులు త క్కువ ధరకు దళారులకు పంట ను విక్రయించుకోవాల్సిన దుస్థితి నెలకొం ది. పత్తి రైతుల కష్టాల పై విజయ క్రాంతి కథనం..ఖర్చులు బారెడు, లాభాలు చారెడుడజిల్లాలో తెల్ల బంగారం సాగు చేసిన రై తులకు కష్టాలు తప్పట్లేదు. పెరిగిన విత్త నాలు, ఎరువుల ధరలతో పాటు సాగుకో సం ఒక్కో ఎకరానికి రూ. 40 నుంచి రూ. 50 వేల దాకా ఖర్చు చేశారు. కనీసం ఎక రానికి 10 క్వింటాళ్ల దిగుబడి వస్తే, లాభా ల మాట ఎలా ఉన్నా కనీసం పెట్టుబడుల మందమైనా వచ్చే అవకాశముంటుందని రైతులు భావించారు. ఈ క్రమంలో పంట చేతికొచ్చే సమయంలో తుపాన్ ప్రభావం తో ఏకధాటిగా కురిసిన వర్షాలకు అనేక ఎకరాలలో ప త్తి పంట తీవ్రంగా దెబ్బతి న్నది. ఖమ్మం జిల్లాలో లక్షా 79వేల 287 ఎకరాలు, భద్రా ద్రి కొత్తగూడెం జిల్లాలో లక్షా 99వేల 720 ఎకరాల్లో ఈ ఏడాది పత్తి పంట సాగైంది. వర్షాభావం, తెగుళ్లు, తుపాను వంటి సమస్యలతో దిగుబడు లు గణనీయంగా పడిపోయాయి. కేంద్ర ప్రభుత్వం 8 శాతం తేమ ఉన్న ఏ గ్రేట్ పత్తి క్వింటాలుకు రూ.7521 నిర్ణ యించింది. 9 నుంచి 12 శాతం వరకు తేమ ఉంటే ఆ పత్తిలో తేమ శాతాన్ని బట్టి మద్దతు ధరను తగ్గించి కొనుగోలు చేస్తారు. జిల్లాలోని పలు జిన్నింగ్ మిల్లు ల్లో తేమ శాతం సాధారణ స్థాయిలో ఉ న్నప్పటికీ తేమ శాతం ఎక్కువ శాతం ఉందంటూ సాకు చూపిస్తూ పత్తి రైతు లను మోసం చేస్తున్నారనే ప్రచారం జరు గుతున్నది. మరోవైపు ధాన్యం మాదిరిగా పత్తి ఆరబెట్టుకునే పరిస్థితి ఉండదు.మా ర్కెట్కు అమ్మకానికి తెస్తే అయితే సీసీ ఐకి లేదంటే ప్రైవేట్గా ఆమ్ముకొని ఇంటి కి పోవాల్సిందే. ఒకసారి ఇంటి నుంచి వాహనంలో తెచ్చిన పత్తిని మళ్లీ తీసు కోపోవాలంటే కిరాయి మీద పడి రవాణా ఖర్చు తడిసి మోపెడు అవుతుంది. దీం తో తేమ పత్తి నల్లగా మారిందనే సాకుతో ప్రైవేట్ వ్యాపారులు క్వింటాకు రూ.1000 నుంచి రూ.2 వేలు తగ్గించి కొనుగోలు చేస్తు రైతుల నడ్డివిరుస్తున్నారు.ప్రభుత్వం డిమాండ్ ఉన్నచోట సకాలం లో సీసీఐ కేంద్రాలు ప్రారంభించకపోవడం దళారులకు కలిసి వచ్చింది. గ్రామాల్లో పలువురు ఫర్టిలైజర్ యజమానులు, వడ్డీ వ్యాపారులు, పత్తివ్యాపారుల అవతారం ఎత్తారు. ఏజెంట్లను నియమించుకుని తమ కు పరిచయం ఉన్న వారితో ఆయా ప్రాంతాలలో పత్తిని కొనుగోలు చేస్తున్నా రు. తమకు రవాణా ఖర్చులు తప్పడంతో పాటు అక్కడిక్కడే డబ్బులు చెల్లిస్తారనే ఉ ద్దేశంతో రైతు లు కూడా వారికే పత్తిని విక్రయించడానికి సుముఖత చూపుతు న్నా రు.దళారులు రైతులను మద్ద తు ధరలో రూ.2వేల వరకు ముంచుతు న్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైతులు కొట్లాది రూపాయలు నష్టపోయా రు. కాగా, పత్తిని తూకం వేసేటప్పుడు ఎలక్ట్రానిక్ కాంటాలను వినియోగిం చాల నే నిబంధన ఉన్నా, గ్రామాల్లో ఎక్కడా అవి కనిపించడం లేదు. అధికారుల నిర్ల క్ష్యం కారణంగా దళారులు పాతరకం కాం టాలను వినియోగిస్తున్నారు. పాత రకం బాట్లు వాడడంతో క్వింటాలుపై సుమారు 15 కిలోల పత్తిని అదనంగా తూకం వేస్తు న్నారని రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో తాము మరింతగా నష్టపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సీసీఐ కోనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని,దళారుల దందాకు అడ్డుకట్ట వేసి తమకు న్యాయం చేయా లని రైతులు కోరుతున్నారు.

# ఎయిర్ పోర్టు తరహాలో రైల్వేస్టేషన్

హైదరాబాద్, నవంబర్ 21, ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దార్శనికతతో, భారతీయ రైల్వేలు రైల్వే స్టేషన్లను భారీ స్థాయిలో పునరాభివృద్ధి చేయడం ద్వారా ఓ పెద్ద పరివర్తనను చేపడుతున్నాయి. 'అమృత్ భారత్ స్టేషన్ పథకం' (ఏబీఎస్ఎస్)కింద తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్లను రూ. 2,750 కోట్ల అంచనా వ్యయంతో పునరాభివృద్ధి చేస్తున్నారు. ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి, వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి ఇవి ఉపయోగపడతాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 2023 ? ఫిబ్రవరి 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేసినప్పుడు ఈ మిషన్‌కు గొప్ప విశిష్టత లభించింది. ఈ జాబితాలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనుల ప్రధాన పునారభివృద్ధి కూడా ఉంది .వీటిలో బేగంపేట, వరంగల్, కరీంనగర్.. ఈ 3 రైల్వే స్టేషన్లను ప్రధాన మంత్రి ప్రారంభించారు. మిగిలిన స్టేషన్లలో పనులు కొనసాగుతున్నాయి. రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృక్పథంతో నిరంతర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ (ఏబీఎస్ఎస్) అనే విధానాన్ని రూపొందించింది. ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణముగా వివిధ కీలక అంశాల అభివృద్ధి చేయాలనే ఆలోచనతో మాస్టర్ ప్లాన్ ప్రకారం రూపొందించి అమలుపరచడంప్రధాన ఉద్దేశ్యం .

మలక్‌పేట రైల్వే స్టేషన్ హైదరాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. దీనిని సబర్బన్ గ్రేడ్-3 (ఎస్.జి-3)గా వర్గీకరించబడింది. ఈ స్టేషన్ కాచిగూడ ? ఫలక్‌నుమా సబర్బన్ మార్గంలో ఉన్న మలక్‌పేట ప్రాంతం, దాని చుట్టుపక్కల ప్రయాణీకులకు సేవలు అందిస్తుంది.

ఎంఎంటీఎస్ సర్వీసులతోపాటు కాచిగూడ ? కర్నూలు తుంగభద్ర ఎక్స్‌ప్రెస్ ఒ కాచిగూడ ? గుంటూరు ఎక్స్‌ప్రెస్ వంటి ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఆగుతాయి.

అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏబీఎస్ఎస్) కింద సుమారు రూ. 26.5 కోట్లతో పునరాభివృద్ధి కోసం ఈ స్టేషన్‌ను ఎంపిక చేశారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అందించే సౌకర్యాలు ఇవే

స్టేషన్ ఆవరణ ప్రాంత అభివృద్ధి

పార్కింగ్ షెడ్ల ఏర్పాటు/స్థల మార్పిడి

స్థానిక కళలకు ప్రోత్సాహం, సెల్ఫీ పాయింట్లు, సూచిక బోర్డుల సదుపాయం

ప్రవేశ ద్వారాల ఏర్పాటు

రెండు ప్రవేశాలలో స్టేషన్ ముఖభాగానికి మెరుగుదలలు

12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి (ఎఫ్ఓబి ) ఏర్పాటు

ప్లాట్‌ఫారమ్‌లపై పై కప్పు ఏర్పాటు

2 ఎస్కలేటర్లు, 2 లిఫ్టుల ఏర్పాటు

ప్లాట్‌ఫామ్ ఉపరితలాన్ని మెరుగుపరచడం

ల్యాండ్ స్కేపింగ్

స్టేషన్ ముఖభాగం లైటింగ్

మెట్రోకు అనుసంధానం

రైళ్ళకు సంబందించిన సమాచార బోర్డుల ఏర్పాటు

చేపట్టిన రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనుల ప్రస్తుత స్థితి ఇదీ..

వాణిజ్య సముదాయం నిర్మాణం

టెర్రస్ స్లాబ్ నిర్మాణం పూర్తయింది. గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్మాణ పని, మొదటి అంతస్తులో ఆధునీకరించిన బుకింగ్ కార్యాలయం కోసం నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ప్లంబింగ్ పనులు మరియు, ప్లాస్టరింగ్ పనులు పురోగతిలో ఉన్నాయి.

ప్లాట్‌ఫామ్ ఉపరితల మెరుగుదలలు

ప్లాట్‌ఫామ్ సరిహద్దు గోడ పని, ప్లాట్‌ఫామ్ పై డక్ట్ పని పూర్తయింది. పార్కింగ్ షెడ్లు పునాది పనులు పూర్తయ్యాయి.గిర్డర్ లాంచింగ్, గ్యాంగ్‌వే బాటమ్ షీటింగ్, కానోపీ పూర్తయ్యాయి. స్లాబ్ రీన్ఫోర్స్‌మెంట్ పనులు పురోగతిలో ఉన్నాయి.తాపీ పని, ప్లాస్టరింగ్, ప్లంబింగ్ పూర్తయ్యాయి. చివరి దశ పనులు పురోగతిలో ఉన్నాయి. ప్లాట్‌ఫారమ్‌లపై పై కప్పు, లిఫ్టులు, ఎస్కలేటర్ల పనులను త్వరలో చేపడతారు. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి. జూన్ 2026 నాటికి మొత్తం నిర్మానం పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# వ్యక్తిగతంగా తీసుకుంటున్న నేతలు

కరీంనగర్, నవంబర్ 21, ఒకప్పుడు రాజకీయాలు హుందాగా ఉండేవి. నేతల మధ్య సంబంధాలు కూడా అదే స్థాయిలో ఉండేవి. రాజకీయాలలో వ్యక్తిగత కక్షలకు ఆస్కారం ఉండేది కాదు. పైగా నేతలు రాజకీయాలను కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే కొనసాగించేవారు. మిగతా సందర్భాలలో మానవ సంబంధాలను పెంపొందించుకోవడానికి ఇష్టపడేవారు.ఇప్పటి కాలంలో రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. రాజకీయాలను వ్యక్తిగత అంశంగా మార్చుకోవడం వల్ల నేతల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గు మంటున్నది. వ్యక్తిగత అంశాలను కూడా రాజకీయ నాయకులు వివిధ వేదికల వద్ద ప్రస్తావించడం.. కుటుంబ సభ్యుల వ్యవహారాలను కూడా బయటపెడుతుండడంతో రాజకీయాలు అంటేనే ఇబ్బందికరంగా మారిపోయాయి. నేతల భాష కూడా అత్యంత దారుణంగా ఉంటున్నది. ఇవన్నీ కూడా నేటి రాజకీయాలలో పతనమవుతున్న విలువలకు దర్పణంగా నిలుస్తున్నాయి. ఇలాంటి రాజకీయాలు ఇంకా ఎంతకాలం కొనసాగుతాయి.. ఇవన్నీ ఎక్కడ వరకు దారి తీస్తాయి అనే ప్రశ్నలకు ఎవరూ సమాధానం చెప్పలేకపోతున్నారు.తెలంగాణ రాజకీయాలలో ప్రస్తుతం కేటీఆర్ రేవంత్ రెడ్డి మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. ఇద్దరు నేతలు నువ్వా నేనా అన్నట్టుగా విమర్శలు చేసుకుంటున్నారు. ఇటీవలి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో రేవంత్ ను కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శిస్తే.. దానికి రెట్టింపు స్థాయిలో రేవంత్ కేటీఆర్ ను విమర్శించారు. అంతేకాదు రేవంత్ ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి కేటీఆర్ సొంత నియోజకవర్గం సిరిసిల్లలో ప్రధానంగా దృష్టి సారించారు. అక్కడ భూ అక్రమాలను బయటకు తీశారు. అయితే ప్రభుత్వం నియమించిన ఒక కలెక్టర్ వివాదాస్పదంగా వ్యవహరించడంతో రేవంత్ కాస్త ఇబ్బంది పడాల్సి వచ్చింది. చివరికి ఇటీవల ఓ మహిళ ఐఏఎస్ ను సిరిసిల్ల కలెక్టర్ గా నియమించారు. సిరిసిల్ల జిల్లాకు సంబంధించి ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. ఇందులో రేవంత్ రెడ్డి ప్రమేయం ఉండడంతో అది కాస్త చర్చకు దారి తీసింది.. బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందిరమ్మ చీరలను మహిళా సంఘాలకు పంపిణీ చేసే విషయంపై ముఖ్యమంత్రి మాట్లాడారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల కలెక్టర్ కూడా మాట్లాడారు. అయితే ఆమె ఇంగ్లీష్ లో మాట్లాడుతుండగా రేవంత్ రెడ్డి కల్పించుకున్నారు."కలెక్టర్ గారు మీకు తెలుగు వచ్చు కదా.. తెలుగులో మాట్లాడండి.. ఇక్కడ మొత్తం మహిళా సంఘాల వారు ఉన్నారు. వారికి కూడా అర్థం కావాలి కదా" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో వెంటనే స్పందించిన కలెక్టర్ తెలుగులో మాట్లాడటం మొదలుపెట్టారు. ఈ పరిణామం అందర్నీ ఆశ్చర్యానికి గురి చేసింది. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో చక్కర్లు కొడుతోంది. మరోవైపు ఈ వీడియో పై గులాబీ నేతలు రకరకాల విమర్శలు చేస్తున్నారు. వాటికి కాంగ్రెస్ నాయకులు కూడా అదే స్థాయిలో కౌంటర్ ఇస్తున్నారు.

# బిర్యానీ హోటల్స్ ఆస్తులు మాములుగా లేవుగా

## 20 కోట్ల క్యాష్...

హైదరాబాద్, నవంబర్ 21, మన దేశంలో ఎవరికైనా వ్యాపారం చేసే హక్కు ఉంది. వ్యాపారం ద్వారా లభించే ఆదాయానికి సంబంధించిన పన్ను సక్రమంగా చెల్లించాలి. ఇలా సక్రమంగా చెల్లించకుండా.. వ్యాపారం కోసం బ్యాంకుల దగ్గర రుణాలు తీసుకొని చాలామంది ఎగవేత కు పాల్పడుతుంటారు.. అలాంటి వారు దర్జాగా దేశాలు దాటి వెళ్లిపోతున్నారు.. ప్రజల సొమ్మును అప్పనంగా దోచుకుని విదేశాలలో దర్పాన్ని వెలగబెడుతున్నారు. ఇప్పటివరకు ఈ జాబితాలో విజయ్ మాల్యా, నీరవ్ మోడీ వంటి వారు ఉన్నారు. అయితే దేశంలో ఉంటూ.. దేశ సంపదను దోచుకునే వారు చాలామంది ఉన్నారు. ఐటీ అధికారులలో తనిఖీలలో వారు బయటపడ్డారు.

మనదేశంలో ఒకప్పుడు హోటళ్ల వ్యాపారం ఒక స్థాయి వరకే ఉండేది. కానీ ఇటీవల కాలంలో ఆ వ్యాపారం అంతకుమించి అనే స్థాయిలో పెరిగింది. చాలామంది జనాలు ఇంట్లో తినడం కంటే.. బయట తినడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో ఆయా హోటళ్ల గిరాకీ విపరీతంగా పెరిగింది. ఆదాయం కూడా అంతకుమించి అనే స్థాయిలో వస్తోంది. దీంతో హోటల్స్ నిర్వహించేవారు కోట్లకు పడగలెత్తుతున్నారు. అయితే వీరంతా కూడా వచ్చిన ఆదాయానికి తగ్గట్టుగా టాక్స్ చెల్లించడం లేదు. పైగా తాము పొందిన డబ్బును వివిధ మార్గాలలో పెట్టుబడులు పెడుతున్నారు. ఆ పెట్టుబడుల ద్వారా వచ్చిన డబ్బును కూడా ఇతర మార్గాలకు తరలిస్తున్నారు. తద్వారా ఇంకా తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు. అయితే వీరి వ్యవహార శైలి పట్ల ఆదాయపు పన్ను శాఖ అధికారులకు అనుమానం వచ్చింది. దీంతో వారు సోదాలు చేశారు. ఫలితంగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.ఆదాయపు పన్ను శాఖ అధికారులు కొద్దిరోజులుగా హైదరాబాద్ నగరంలో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. వాస్తవానికి ఈ వార్తలు మీడియాలో అంతగా రావడం లేదు. అంతర్గత వర్గాల ద్వారా తెలిసిన సమాచారం ప్రకారం హైదరాబాదులోని ప్రముఖ బిర్యాని హోటల్స్ పిస్తా హౌస్, షా గౌస్ యజమానుల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో భారీగా నగదు, బంగారం పట్టుపడ్డాయి. అధికారులు సోదాలు నిర్వహిస్తున్న సమయంలో 20 కోట్లు నగదు, పెద్ద మొత్తంలో నగదు, ఆస్తి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాదు ఈ హోటల్ నిర్వాహకులు భారీగా ఆదాయం వస్తున్నప్పటికీ.. అదే స్థాయిలో పన్నులు చెల్లించకపోవడంతో దాడులు జరిగినట్టు తెలుస్తోంది.ఈ హోటల్స్ నిర్వహించే వారికి పెద్ద పెద్ద వ్యక్తులతో పరిచయాలు ఉన్నాయి.. అందువల్లే ప్రభుత్వాలకు సక్రమంగా పన్నులు చెల్లించడం లేదని తెలుస్తోంది. అయితే వీరంతా ఆ నగదును వివిధ రూపాలలో దాచినట్టు సమాచారం. దాదాపు 35 బృందాలు నగరంలోని 30కి పైగా ప్రాంతాల్లో ఈ సోదాలు నిర్వహించాయి. హోటళ్లలో జరిపిన తనిఖీల్లో వ్యాపార లావాదేవీలకు సంబంధించిన కీలక పత్రాలతో పాటు, పెద్ద సంఖ్యలో హార్డ్‌డిస్కులను అధికారులు సీజ్ చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్‌ల ద్వారా వచ్చే ఆర్డర్లకు, సంస్థ చూపిస్తున్న లెక్కలకు మధ్య భారీ తేడాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు.ఈ మూడు హోటళ్లలోనూ ఆన్‌లైన్ ఆర్డర్లకు సంబంధించిన సరైన వివరాలు లేకపోవడాన్ని అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న హార్డ్‌డిస్కులలోని సమాచారం ఈ కేసు దర్యాప్తులో కీలకం కానుందని, పూర్తి విశ్లేషణ తర్వాత పన్ను ఎగవేత ఏ స్థాయిలో జరిగిందనే దానిపై స్పష్టత వస్తుందని ఐటీ వర్గాలు భావిస్తున్నాయి. పైగా కీలక ఆస్తి పత్రాలను కూడా అధికారులు గుర్తించారంటే వీరి దందా ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి మనం విజయ్ మాల్యా, నీరవ్ మోడీ గురించి మాట్లాడుకుంటాం. కానీ వారికి మించే స్థాయిలో ఇటువంటి హోటల్స్ నిర్వాహకుల అడ్డగోలు దందాలు ఉంటాయి.

# తెలంగాణలోనూ వైసీపీ ...

హైదరాబాద్, నవంబర్ 21, తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విస్తరిస్తారా? జగన్మోహన్ రెడ్డి అదే ప్రయత్నంలో ఉన్నారా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. అక్రమాస్తుల కేసుల్లో నిందితుడిగా ఉన్నారు జగన్మోహన్ రెడ్డి. ఈరోజు సిబిఐ కోర్టుకు హాజరయ్యారు. అనంతరం లోటస్ ఫండ్ నివాసానికి చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు భారీగా జనాలు తరలివచ్చారు. జగన్మోహన్ రెడ్డి ఎయిర్పోర్ట్ లో దిగగానే స్వాగతం పలికేందుకు సైతం భారీగానే వచ్చారు. ఒక విధంగా ఇది బలప్రదర్శన గానే ఉంది. మరోవైపు లోటస్ ఫండ్ లో జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు నాయకులు భారీగా బారులు తీరారు. తెలంగాణకు చెందిన ఓ మంత్రి సైతం జగన్మోహన్ రెడ్డిని కలిసినట్లు సోషల్ మీడియాలో ప్రచారం నడుస్తోంది.

అయితే జగన్మోహన్ రెడ్డిని స్వాగతించేందుకు భారీగా జన సమీకరణ చేయడం.. లోటస్ ఫండ్ కు భారీగా జనాలు తరలి రావడంతో తెలంగాణలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని విస్తరిస్తారా అన్న చర్చ అయితే ప్రారంభం అయింది.2012లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. తొలి ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అప్పటికే కెసిఆర్ తో చిన్నపాటి అవగాహన ఉంది. తెలంగాణలో కెసిఆర్, ఏపీలో చంద్రబాబు అధికారంలోకి వచ్చేసరికి జగన్మోహన్ రెడ్డి వైఖరిలో పూర్తిగా మార్పు వచ్చింది. చంద్రబాబును నిత్యం రాజకీయంగా వ్యతిరేకిస్తుంటారు కెసిఆర్.

అలా కెసిఆర్ కు దగ్గర అయ్యారు జగన్మోహన్ రెడ్డి. ఈ క్రమంలో తెలంగాణలో కేసీఆర్ పార్టీ ఎదిగేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దోహద పడింది. తెలంగాణలో కార్యకలాపాలు తగ్గించింది. 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోటీ చేయలేదు. ఆ పార్టీ శ్రేణులు పూర్తిగా తెలంగాణ రాష్ట్ర సమితికి మద్దతు ఇచ్చాయి. రెండోసారి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీలో జగన్మోహన్ రెడ్డికి సాయం చేయడం ప్రారంభించారు. అలా ఆ రెండు పార్టీలు పరస్పర రాజకీయ ప్రయోజనాలతో ముందుకు వెళ్లాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో కేసీఆర్ దెబ్బతిన్నారు. ఏపీలో జగన్మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోయారు. అయితే తెలంగాణలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివ్ చేయాల్సిన అనివార్య పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి ఎదురైంది.ప్రస్తుతం తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గమంతా కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్ళింది. అయితే సెటిలర్స్ రూపంలో ఉన్న రెడ్డి సామాజిక వర్గం మాత్రం గులాబీ బాస్కు అండగా నిలిచింది. అయితే రెడ్డి సామాజిక వర్గమంతా ఇప్పుడు రేవంత్ చేతిలో ఉండడంతో దానిని విచ్చిన్నం చేసేందుకు జగన్ పార్టీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

తద్వారా రెడ్డి సామాజిక వర్గంలో చీలికకు జగన్ ద్వారా ప్రయోగిస్తున్నారు కేసీఆర్. తెలంగాణలో జగన్మోహన్ రెడ్డి ఎంట్రీ ఇస్తే రెడ్డి సామాజిక వర్గంలో ఒక రకమైన మార్పు ఖాయం. కెసిఆర్ పై ద్వేషంతో రెడ్డి సామాజిక వర్గమంతా ఏకమై రేవంత్ రెడ్డికి అండగా ఉంది. దానిని వేరు చేసేందుకు కేసిఆర్ చేసిన ప్రయత్నాలు ఏవి వర్కౌట్ కాలేదు. అందుకే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పార్టీ ద్వారా రెడ్డి సామాజిక వర్గంలో చీలిక తేవాలని కేసిఆర్ భావిస్తున్నారు. అయితే ఆయన ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## - నేరేడుపల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్, కొప్పుల గ్రామాలల్లో వరి ధాన్యం కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



శాయంపేట మండలం, 21 నవంబర్: ఈరోజు(శుక్రవారం) ఉదయం శాయంపేట మండలం నేరేడుపల్లి, ప్రగతిసింగారం, వసంతాపూర్ మరియు కొప్పుల గ్రామాలల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి శ్రమించి పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రజా ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి, ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధరలు పొందాలని రైతులను ఎమ్మెల్యే కోరారు. రైతుల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఎవరూ ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా జరపాలని సంబంధిత శాఖల అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా



ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, రైతులు ఉన్నారు.ఎమ్మెల్యేను కలిసిన పెద్దకోడెపాక గ్రామ రజక కులస్తులుఈరోజు శుక్రవారం ఉదయం పెద్దకోడెపాక గ్రామ మడేలయ్య రజక సంఘం నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను హన్మకొండ లోని వారి గృహంలో కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలోని చాకలి రేవు కుడి చెరువు వద్ద కులదైవమైన మడేలయ్య ఆలయం నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, శ్రీ మడేలయ్య, శ్రీ సీతల దేవత, శ్రీ ఈదమ్మ, శ్రీ వినాయకుడు, శ్రీ నంది మరియు శ్రీ శివలింగం విగ్రహాలను బహుకరించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు.

# బస్సు బోల్తా.. ఆరుగురికి గాయాలు




నెల్లూరు జిల్లాలోని పెళ్లకూరు మండలం సమీపంలోని హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మార్నింగ్ స్టార్ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో ఆరుగురు గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించారు. బస్సులో 21 మంది ప్రయాణికులు ఉన్నారు.


# బెల్ట్ షాపులో బీర్లు తాగారు బంగారం, నగదు దోచుకున్నారు.

సిద్దిపేట రాత్రి దొంగల బీభత్సం బెల్ట్ షాప్ లో మందు తాగి యజమానులపై దాడి చేసి అరుపులు రాకుండా నోట్లో గుడ్డలు కుక్కి ఐదు తులాల బంగారం 66వేల నగదు ఎత్తుకెళ్లిన సంఘటన సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం నరసాయపల్లి గ్రామంలో చోటుచేసుకుంది

రాత్రి 8గంటలసమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనం పై వచ్చి మందు తీసుకొని బెల్ట్ షాప్ యజమాని ఇంటి స్లాబ్ పైన కూర్చొని చాలాసేపు మందు తాగారు. దాదాపు 10 గంటలకు మళ్ళీ బీర్లు కావాలంటూ ఇంట్లో కి వెళ్లి అడిగారు. బీర్లు తీసుకొని ఇక్కడే కూర్చొని తాగుతాము అని చెప్పడం తో షాప్ యజమాని ఇప్పటికే చాల టైం అయ్యింది బైటకు వెళ్లి తాగండి అని చెప్పడం తో వెంటనే షాప్ యజమాని కవిత నోట్ల గుడ్డలు కుక్కి అరుస్తే చంపేస్తాం అంటూ బెదించారు భర్త. వెంకటేషం ను బెడ్ రూమ్ లో వేసి బైట నుండి గడియ పెట్టి ఆమె ఒంటి పై ఉన్న నల్ల పూసల దండ పుస్తెల తాడు మొత్తం ఐదు తులాల బంగారం బీరువా లో ఉన్న 66వేల నగదు ఎత్తుకెళ్లారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# కర్ణాటక సంగీత సామ్రాట్ డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ

## -నేడు అయన వర్ధంతి



మంగళంపల్లి బాలమురళీకృష్ణ కర్ణాటక సంగీత గాయకుడుగా, వయొలిన్ విద్వాంసుడిగా, వాగ్గేయకారునిగా, సినీ సంగీత దర్శకుడిగా, గాయకునిగా ఆయన ప్రపంచానికి సూపరిచితుడు. ప్రపంచ వ్యాప్తంగా 25 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చాడు. 8 సంవత్సరాల అతి చిన్న వయసులోనే కచేరీ చేయడం ద్వారా బాలమేధావి అనిపించుకున్నారు. 1939నుంచీ అతను ప్రొఫెషనల్ కచేరీలు చేస్తూనే ఉన్నాడు. అతను వయొలిన్, మృదంగం, కంజీరా లాంటి వాయిద్యాలన్నీ బాగా వాయించగలడు. భక్తప్రహ్లాద సినిమాలో నారదుడిగా, సందెని సింధూరం అనే మలయాళం సినిమాలో నటించాడు. పలు చిత్రాలకు అతను సంగీతాన్ని అందించారు. జాతీయ స్థాయిలో ఉత్తమ సంగీత దర్శకునిగా నిలిచారు. పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్ అవార్డులూ, డాక్టరేట్లు వంటి బిరుదులను పొందాడు. ప్రపంచ స్థాయిలో చేవెలియర్ అఫ్ ఆర్డర్ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ గౌరవాన్ని ఫ్రాన్స్ ప్రభుత్వం నుండి అందుకున్నారు. బాలమురళీకృష్ణ 1930, జూలై 6న మద్రాసు రాష్ట్రం లోని, తూర్పు గోదావరి జిల్లా, రాజోలు తాలూకా శంకరగుప్తంలో మంగళంపల్లి పట్టాభిరామయ్య, సూర్యకాంతమ్మ దంపతులకు జన్మించాడు.

అతను కుటుంబీకులు వృత్తి రీత్యా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. తండ్రి పట్టాభిరామయ్య స్వగ్రామం సఖినేటిపల్లి మండలం అంతర్వేదిపాలెం. కొచ్చర్లకోట రామరాజు అతను మొదటి గురువు. తరువాత తమిళనాడులో పక్షితీర్థానికి చెందిన సుబ్రహ్మణం అయ్యర్ దగ్గర కొన్నాళ్ళు శిష్యరికం చేశాడు. ఉన్నట్టుండి అతను కనపడకుండా పోవడంతో మళ్ళీ పెద్దకల్లేపల్లికి వచ్చి సుసర్ల దక్షిణామూర్తి శాస్త్రి దగ్గర చేరాడు. అతను తదనంతరం అతను శిష్యుడైన పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గర ఉన్నత స్థాయి సంగీతం నేర్చుకుని విజయవాడలో స్థిరపడ్డాడు. అతను ప్రముఖ సంగీతకారుడు, వేణువు, వయొలిన్, వీణ విద్వాంసుడు. వయొలిన్ టీచర్ గా శంకరగుప్తంలో సంగీత తరగతులు నిర్వహించేవాడు. పుట్టిన 15వ రోజునే తల్లి సూర్యకాంతం మరణించడంతో అమ్మమ్మగారి ఊరు అయిన గుడిమెళ్ళంకలో తండ్రి ఆలనాపాలనలో పెరిగాడు. చిన్నతనంలోనే అతనిలోని సంగీత ప్రతిభను గుర్తించి అతని తండ్రి పారుపల్లి రామకృష్ణయ్య పంతులు దగ్గరకి శిష్యరికానికి పంపారు. పట్టాభిరామయ్య కూడా అతను దగ్గరే సంగీతం నేర్చుకోవడం విశేషం. 1938 జూలైలో ఎనిమిదేళ్ళ ప్రాయంలో విజయవాడలో తన గురువు పారుపల్లి రామకృష్ణయ్య, అతను గురువు సుసర్ల దక్షిణామూర్తి పేరున ఏర్పాటు చేసిన సద్గురు ఆరాధనోత్సవాలు సందర్భంగా మొట్టమొదటి సారిగా కచేరి చేశాడు. ఇదే కార్యక్రమంలో అతని గానానికి ముగ్ధుడైన హరికథ విద్వాంసుడు ముసునూరి సత్యనారాయణ అతని పేరు మురళీకృష్ణకు ముందు బాల అని చేర్చి బాలమురళీకృష్ణ అని పిలిచాడు. బాలమురళీకృష్ణ తన వృత్తి జీవితాన్ని చాలా చిన్న వయసులో ప్రారంభించాడు. ఇప్పటి వరకు ప్రపంచవ్యాప్తంగా 25,000 కచేరీలు చేశాడు. సంగీతంలోని అన్ని విభాగాలలోను విస్తారమైన పాండిత్యము, మంత్రముగ్ధులను చేసే గాత్రం, కంపోసింగ్ లో ప్రత్యేక శైలి అతన్ని సంగీత సామ్రాజ్యంలో అత్యున్నత శిఖరాలకు చేర్చింది. హిందుస్తానీ సంగీతంలోని సంగీతకారులతో కలిసి పనిచేశాడు. జుగల్ బందీ తరహా కచేరీల రూపకల్పనకి ఆద్యుడు. ఈ తరహా కచేరీ మొట్టమొదట పండిట్ భీమ్ సేన్ జోషితో కలిసి ముంబయిలో నిర్వహించారు. పండిట్ హరిప్రసాద్ చౌరాసియా, కిషోరీ అమోన్కర్, మొదలగు వారితో కూడా జుగల్ బందీ కచేరీలు చేసాడు. ఈ కచేరీలు అతనికి దేశం మొత్తంలో ప్రజాదరణ తీసుకురావడమే కాక, సంగీతం ద్వారా దేశ సమైక్యతను పెంపొందించడానికి దోహదపడ్డాయి. బాలమురళీకృష్ణ వయోలిన్, వయోలా, వీణ, మృదంగం మెదలగు సంగీతవాయిద్యాలు వాయించడంలో ప్రావీణ్యం సంపాదించాడు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు అందుకొన్నాడు. ఇతను తిరుపతి తిరుమల దేవస్థానము, శృంగేరీ పీఠాలకు ఆస్థాన విద్వాంసుడు తన చిన్నప్పుడు గురువు పారుపల్లి రామక్రిష్ణయ్య వెంట తమిళనాడు అంతా తిరిగాడు. అప్పట్లో ప్రతి ఊళ్ళోనూ రసికమణి అని పేరుమోసిన ఒక ధనవంతుడైన సంగీతప్రియుడుండేవాడు. అతని మెప్పు పొంది, వాళ్ళింటో కచేరీ చేస్తేనే యువ కళాకారులకి గౌరవం దక్కేది. చిన్నవయసులో గురువు వెంట వెళ్ళిన బాలమురళి వారందరి ముందరా గాత్రం వినిపించి బహుమతులూ, ప్రశంసలూ పొందడంతో అతనికి అనేక స్థానిక అవకాశాలు లభిస్తూ ఉండేవి. క్రమంగా ఈ పాతకాలపు పద్ధతులన్నీ వెనకబడడంతో సంగీతసభల ప్రాబల్యం పెరిగింది. బాలమురళీకృష్ణ అమెరికా, కెనడా, బ్రిటన్, ఇటలీ, ఫ్రాన్స్, రష్యా, శ్రీలంక, మలేశియా, సింగపూర్, అనేక ఇతర దేశాలలో కచేరీలు చేశాడు. తెలుగులోనే కాక సంస్కృతం, కన్నడం, తమిళం, హిందీ, బెంగాలీ, పంజాబీ భాషలలో కూడా పాటలు పాడాడు. ఫిబ్రవరి 18 న అనకాపల్లిలో చివరిసారిగా కచేరీ చేశాడు. 1957 జనవరి 12న విడుదలైన వరలక్ష్మి పిక్చర్స్ వారి సతీ సావిత్రి సినిమా ద్వారా అతను గాయకుడుగా, సంగీత దర్శకుడిగా చిత్రరంగానికి పరిచయమయ్యాడు.

తర్వాత అతను గాత్రధర్మానికి అనువైన చిత్రాల్లో సంగీత దర్శకులు అతనుచేత పాడిస్తూ వచ్చారు. 1967లో రోజా రమణి ప్రహ్లాదుడిగా, ఎస్. వి. రంగారావు హిరణ్యకశిపుడిగా నటించిన భక్త ప్రహ్లాద చిత్రంలో అతను నారదుడిగా నటించాడు. అదే సినిమాలో అతను ఆది అనాదియు నీవే దేవా, నారద సన్నుత నారాయణా, వరమొసగే వనమాలి పాటలు కూడా పాడాడు. అలాగే నర్తనశాల చిత్రంలో అతను పాడిన సలలిత రాగ సుధారస సారం, శ్రీరామాంజనేయ యుద్ధంలో మేలుకో శ్రీరామా, ముత్యాల ముగ్గు సినిమాలో శ్రీరామ జయరామ, గుప్పెడు మనసు చిత్రంలో మౌనమె నీ బాస ఓ మూగ మనసా, మేఘసందేశం చిత్రంలో పాడనా వాణి కల్యాణిగా మొదలైన పాటలు బహుళ ప్రజాదరణ పొందాయి. కన్నడ సినిమా మధ్వాచార్యకు అతను అందించిన సంగీతానికి గాను 1986లో ఉత్తమ సంగీత దర్శకునిగా, హంసగీతెలో ఆలపించిన గీతానికి 1975లో ఉత్తమ సినీ గాయకునిగా జాతీయ సినిమా పురస్కారాలు పొందారు. చెన్నై లోని తన స్వగృహంలో బాలమురళీకృష్ణ నవంబర్ 22, 2016 మధ్యాహ్న భోజనం తరువాత నిద్రించి నిద్రలోనే అనాయాస మరణం పొందాడు.


## సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని



సికింద్రాబాద్ వాహనదారులు, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రహదారుల అభివృద్ధి, విస్తరణ కోసం కృషి చేస్తున్నట్లు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్ నగర్ లోని ఫతే నగర్ ఫ్లై ఓవర్ వద్ద 30 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్నసిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యత తో సకాలంలో జరిగే విధంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఫతే నగర్ ఫ్లై ఓవర్ విస్తరణ కోసం స్థల సేకరణలో భాగంగా గుర్తించిన ప్రాపర్టీ ల కు సంబంధించి ఉన్న అడ్డంకులను కూడా పరిష్కరించి సిసి రోడ్డు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్థానికులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రాగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అక్కడే ఉన్న సంబంధిత అధికారులను ఆదేశించారు. అమీర్ పేట లోని కనకదుర్గమ్మ ఆలయం నుండి ఫతే నగర్ వరకు గల రహదారి నిత్యం ఎంతో రద్దీగా ఉంటుందని వివరించారు. ఇరుకైన రహదారి కారణంగా వాహనదారులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తెలంగాణ ప్రభుత్వం లో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసి ఇబ్బందులను తొలగించిన విషయాన్ని గుర్తు చేశారు. అమీర్ పేట, సనత్ నగర్, బేగంపేట, బాలనగర్, కూకట్ పల్లి, బోయిన్ పల్లి తదితర ప్రాంతాలకు ఎక్కువగా ఫతే నగర్ ఫ్లై ఓవర్ నుండి రాకపోకలు సాగిస్తుంటారని, ఫ్లై ఓవర్ ఇరుకుగా మారడంతో తరచు ట్రాఫిక్ నిలిచిపోతుందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయించి నట్లు చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు విడుదల చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. వెంటనే పనులు చేపట్టి ప్రజల సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# భారతీయ వీరనారి, దళిత బహుజనుల ముద్దు బిడ్డ ఝల్కారీబాయి

## -నేడు ఆమె జయంతి



ఝల్కారీబాయి భారతీయ మహిళా సైనికురాలు. 1857 సిపాయి తిరుగుబాటు సందర్భంగా జరిగిన ఝాన్సీ యుద్ధంలో ప్రముఖపాత్ర పోషించింది. ఈమె ఝాన్సీ లక్ష్మీబాయి సైన్యంలోని మహిళా విభాగంలో ఈమె సైనికురాలు. భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో సిపాయి తిరుగుబాటుగా, 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం'గా ప్రసిద్ధిగాంచిన 1857-58 నాటి వీరోచిత పోరాట ఘట్టంలో ఝాన్సీరాణి లక్ష్మీబాయికి ప్రతిరూపంగా కీలక భూమికను పోషించిన ఘనత దళిత బహుజన భూమిపుత్రిక ఝల్కారిబాయికే దక్కుతుంది. బుందేల్‌ఖండ్ ప్రాం తంలో ప్రజలు పాడుకునే జానపద బాణీల్లో ఝాన్సీలక్ష్మీబాయి సరసన ఝల్కారిబాయి సాహసాలను పాటల రూపంలో నేటికీ గుర్తుచేసుకోవడం విశేషం. ఝాన్సీ సమీపంలోని భోజ్‌లా గ్రామంలో కోరీ కులానికి చెందిన సదోవర్ సింగ్, జమునాదేవి దంపతులకు నిరుపేద వ్యవసాయకూలీ కుటుంబంలో 1830 నవంబర్ 22న జన్మించిన ఝల్కారిబాయి వీరనారిగా ఎదిగి, నేడు దళిత బహుజనుల ఆత్మగౌరవ పతాకగా మారింది. చిన్న వయసులోనే తల్లి మరణించడంతో తండ్రి పెంపకంలో గుర్రపుస్వారీ, కత్తిసాము వంటి యుద్ధ విద్యలు నేర్చుకుంది. అడవిలో పశువులను మేపుతున్న ఝల్కారిపై దాడి చేసిన చిరుత పులిని కేవలం చేతికర్రతో చాకచక్యంగా హతమార్చిన ఘటన సంచలనం రేపింది. ఝాన్సీలక్ష్మీబాయి సైన్యంలో ఆయుధ విభాగంలో పనిచేస్తున్న పూరణ్‌సింగ్‌ను వివాహం చేసుకున్న ఝల్కారిబాయి, తదనంతర కాలంలో లక్ష్మీబాయికి సన్నిహితమై సైన్యంలో చేరి 'దుర్గావాహిని' మహిళా సాయుధ దళానికి నాయకత్వం వహించింది. సిపాయి తిరుగుబాటు సందర్భంగా శత్రుసేనలతో జరిగిన యుద్ధంలో ప్రముఖ పాత్రను పోషించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. 1858 ఏప్రిల్ 3న బ్రిటిష్ జనరల్ హగ్ రోజ్ నాయకత్వంలో బ్రిటిష్ సేనలు ఝాన్సీ రాజ్యాన్ని చుట్టుముట్టాయి. ఆ దాడి నుంచి లక్ష్మీబాయి సురక్షితంగా తప్పించుకుని కల్పి ప్రాంతంలో పోరాడుతున్న తిరుగుబాటు నాయకులను కలుసుకోవడానికి అనువుగా, ఝల్కారీబాయి తానే ఝాన్సీలక్ష్మీబాయినంటూ కోట ముందు ప్రత్యక్షమై బ్రిటిష్ సేనలను ముప్పుతిప్పలు పెట్టింది. ఆ దాడిలో ఝాన్సీలక్ష్మీబాయి రూపంలో బందీగా పట్టుబడ్డ ఝల్కారిబాయిని గుర్తుపట్టిన బ్రిటిష్ సేనలు, తదనంతర కాలంలో ఆమెను విడిచిపెట్టారా లేదా చంపేశారా అన్నది చెప్పడానికి స్పష్టమైన ఆధారాలు లేవు. ఝల్కారిబాయి సాహసంతో స్ఫూర్తి పొందిన దళిత బహుజన రాజకీయ పార్టీల కార్యకర్తలు నేడు క్షేత్రస్థాయిలో ఝల్కారిబాయి జీవితాన్ని, పోరాట ఘట్టాలను నాటకాలు, కథలుగా మలచి ఊరూరా ప్రచారం చేస్తున్నారు. భారత ప్రభుత్వం, ఆమె జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంపును విడుదల చేయడం గమనార్హం.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం ముష్టిబండ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సును టాటా ఇంట్రా వాహనం ఢీకొంది. ఘటనలో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. దాంతో అశ్వారావుపేట - ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. గాయపడిన వారిని దమ్మపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య



వనస్థలిపురం పిఎస్ పరిధిలోని సాహెబ్ నగర్ గ్రామానికి చెందిన పారంద శ్రీకాంత్ హయత్ నగర్ చెందిన నలుగురు ఫైనాన్సర్స్ దగ్గర రెండు లక్షల రూపాయలు అప్పు తీసుకున్నాడు. ఇటీవల శ్రీకాంత్ కి పెళ్లి నిశ్చయం అయింది అప్పు ఇచ్చిన వారు రోజు శ్రీకాంత్ కాల్ చేస్తూ పెళ్లి ఎలా చేసుకుంటావని ఫోన్లో బెదిరించడంతో మీ ఇంటికి తాళాలు వేసి రోడ్డు మీదకు లాగుతాము ఇజ్జత్ తీస్తామని చెప్పడం తో మనోవేదనతో గురి అయి మరణమే శరణ్యం అని భావించిఈరోజు సెల్ఫీ వీడియో తీసి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డ శ్రీకాంత్ కేసు నమోదు చేసుకుని దర్యాప్ చేస్తున్న వనస్థలిపురం పోలీసులు....

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గోన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ పట్టణంలోని స్థానిక గ్రంథాలయం ప్రాంగణంలో గురువారం నాడు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య హాజరై గ్రంథాలయ అభివృద్ధికి పుస్తకాల ప్రాధాన్యతను వివరించారు.

గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల్లో పాఠనాభిరుచిని పెంపొందించేందుకు గ్రంథాలయ శాఖ నిర్వహించిన వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థిని?విద్యార్థులకు స్వయంగా బహుమతులు, మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ."పుస్తకాలు మనసుకు దివిటీలు. భవిష్యత్ తరాలు జ్ఞానం వైపు నడవాలంటే ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా నిలవాలి. నందిగామ గ్రంథాలయం మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సహాయం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు.




హైదరాబాద్ కు విచ్చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి బేగంపేట విమానాశ్రయంలో సాదర స్వాగతం పలికిన మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి.

# రామగుండంలో ఆటో డ్రైవర్ల దౌర్జన్యం.

## పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు.
## రామగుండంలో రాపిడోలకు అనుమతి లేదు.
## చోద్యం చూస్తున్న స్థానిక పోలీసులు.

గోదావరిఖని : రామగుండంలో ఆటో డ్రైవర్ల దౌర్జన్యం రోజురోజుకు మితిమీరుతుందని స్థానిక ప్రజలు, ప్రయాణికులు అనుకుంటున్నారు. ఏక్కడ లేని విధంగా చార్జీలు వసూలు చేస్తూ ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రామగుండం లోని ఆటో డ్రైవర్లు తమ ఇష్టానుసారంగా రేట్లు పెంచి ప్రయాణికుల నుండి అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

ముఖ్యంగా రామగుండంలోని రైల్వే స్టేషన్ కు ముందున్న ఆటో డ్రైవర్లు ప్రయాణికులపై దౌర్జన్యానికి దిగడమే కాకుండా ప్రయాణికులతో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని కొందరు మహిళలు అంటున్నారు. అంతేకాకుండా స్థానిక ఆటో డ్రైవర్లు మద్యం సేవించి ఆటోలు నడుపుతున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ ముందు విపరీతమైన ఆటోలు ఉండడంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని వాహనదారులు అంటున్నారు. రామగుండంలో ఆటో డ్రైవర్లు రోడ్డుపైన ఇష్టా రీతిగా ఆటోలు తిప్పుతూ ప్రయాణికులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని అంటున్నారు.

ఇష్టం వచ్చినట్లు పెంచిన ఆటో చార్జీలు.

రామగుండం రైల్వే స్టేషన్ అడ్డా దగ్గర ఉన్న ఆటో డ్రైవర్లు తమకు ఇష్టం వచ్చినట్లు చార్జీలు పెంచడమే కాకుండా ప్రయాణికుల పట్ల ముఖ్యంగా మహిళల పట్ల అసభ్యకరంగా మాట్లాడడమే కాకుండా తాము చెప్పిన రేట్లు ఇవ్వాలంటూ దౌర్జన్యం చేస్తున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో ప్రయాణికుల వద్ద అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని ప్రయాణికులు అంటున్నారు.

పరిమితికి మించి. రామగుండం రైల్వే స్టేషన్ అడ్డా డ్రైవర్లు ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను కూర్చో పెడుతున్నారని అంతేకాకుండా ఆటో డ్రైవర్లు చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడుపుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆటో డ్రైవర్లు తమ ఆటోలో ఇష్టానుసారంగా సౌండ్ సిస్టంను ఏర్పాటు చేస్తూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. ఆటో డ్రైవర్లు విధిగా వేయాల్సిన ఖాకి చొక్కాను ధరించకుండా వాహనాలు నడుపుతున్నారని, రామగుండంలో ఇంత జరుగుతున్న ఆటో డ్రైవర్ల పై స్థానిక పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం కారణంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికులపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు.

మా అడ్డాలో రాపిడోలకు అనుమతి లేదు.

రామగుండం నియోజకవర్గంలో యువతకు, నిరుద్యోగులకు రాపిడో ఉపాధి అవకాశం కల్పిస్తున్న తరుణంలో కొందరు అల్లరి మూకలు , స్థానిక ఆటో డ్రైవర్లు రాపిడో డ్రైవర్లను వేధిస్తున్నారని రాపిడో డ్రైవర్లు అంటున్నారు. రామగుండం రైల్వే స్టేషన్ పరిధిలో రాపిడులకు అనుమతి లేదని స్థానిక ఆటో డ్రైవర్లు, అందరూ అల్లరి మూకలు రాపిడో డ్రైవర్ల పై దాడి చేస్తున్నారని, రైడును క్యాన్సల్ చేపిస్తున్నారని రాపిడో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రామగుండం రైల్వే స్టేషన్ సమీపంలోని ఆటో డ్రైవర్లు ప్రయాణికులను ఇబ్బందుల గురి చేయడమే కాకుండా అధిక మొత్తంలో చార్జీలు వసూలు చేస్తూ పరిమితికి మించి ఆటోలు నడుపుతున్న మహిళలు, ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న స్థానిక పోలీసులు జోక్యం కల్పించుకోకపోవడంపై స్థానిక ప్రజలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు.

# గిరిజన రైతులకు ఉచితంగా శెనగలు పంపిణి




కొత్తపల్లి మండలం గిరిజన రైతులకు గిరిజన ఉప ప్రణాళిక కింద ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల వారిచే శనగలు ఉచిత పంపిణీ.??ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, నంద్యాల శాస్త్రవేత్తలు డాక్టర్ మంజునాథ్, డాక్టర్ నీలిమ మాట్లాడుతూ ఔ:వఉ 776, శనగరకాన్ని ప్రథమ శ్రేణి ప్రదర్శన కోసం గిరిజన ఉప ప్రణాళిక కింద 40 కేజీల విత్తనాన్ని గిరిజన రైతులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అని తెలియచేసారు. ?? మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు మేలేన రకాలను ఎంచుకోవాలని, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులకీ అనుగుణంగా కొత్త రకాలను అందిస్తున్నారని తెలియజేశారు. ?? ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ మంజునాథ్,డాక్టర్ నీలిమ, మండల వ్యవసాయ అధికారి అమిరున్నిసా బేగం, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నారపు రెడ్డి, ఖంఅూ చైర్మన్ నాగేశ్వరరావు, క్లస్టర్ కన్వీనర్ అమర్నాథ్, నారాయణ, గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మిరప రైతులకు శిక్షణ



.సి.బెలగల్ .నవంబర్21 సి బెళగల్ మండల పరిధిలోని కంబదహల్ గ్రామంలోశుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప పంట రైతులకు శిక్షణ కార్యక్రమంనిర్వహిం చారు. ఈ కార్యక్రమానికిజిల్లా ఏరువాక కేంద్ర కోఆర్డినేటర్ డాక్టర్ సుజాత మరియు ఉద్యాన అధికారి కోడుమూరు మదన్మో హన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.రైతు సేవ కేంద్ర సిబ్బంది సునంద, హనీఫ్ మరియు కంబదహాలు మిరప రైతులు పాల్గొన్నారు. మిరప పంటకు సంబంధించి యాజమాన్య పద్ధతులపై మరియు సమగ్ర సస్యరక్షణ చర్యలపై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు.ముఖ్యంగా చలి వాతావరణం లో వచ్చే బూడిద తెగులు మరియు మచ్చ తెగుళ్లలో పై అవగాహన కల్పిస్తూ రైతులు అప్రమత్తంగా ఉండాలనీ అదేవిధంగా రసం పీల్చే పురుగుల ఉధృతి తెలుసుకోవడానికి నీలం మరియు పసుపు బట్టలను రైతులు కచ్చితంగా తమ పొలాలలో పెట్టుకోవాలని సూచించారు.

# గ్రామాలలో పకడ్బందీగా విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలి

## వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



రాజన్న సిరిసిల్ల శుక్రవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా తంగళ్ళ పల్లి పోలీస్ స్టేషన్ తనిఖీకిలో భాగంగా స్టేషన్ పరిసరాలను , వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి,స్టేషన్ భౌగోళిక మ్యాప్ పరిశీలించి క్రైం హాట్స్పాట్స్ అడిగి తెలుసుకున్నారు అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు క్షుణ్ణంగా రివ్యూ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసి స్టేషన్ పరిధిలోని శాంతిభద్రతల పరిస్థితులు నేరాల స్థితిగతులపై సవివరంగా అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణం స్పందించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది, అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ ఓపెన్ చేయాలని ఆదేశించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఇప్పటినుండే తగిన కార్యాచరణ ప్రారంభించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు.స్టేషన్ పరిధిలో క్రిటికల్, నాన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో విజిబుల్ పోలీసింగ్ పకడ్బందీగా అమలు చేస్తూ శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిఘా కఠినతరం చేస్తునే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నెరాల నియంత్రణ పై చైతన్య పరచాలని,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని ప్రతి రోజు విస్తృతంగా వాహన తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలన్నారు.ఎస్పీ వెంట సిరిసిల్ల రూరల్ సిఐ మొగిలి, ఎస్ఐ ఉపేందర్, సిబ్బంది ఉన్నారు.

# 18 మంది స్కూల్ పిల్లలను ఎక్కించుకున్న ఆటోపై కేసు నమోదు

## వనపర్తి రూరల్ ఎస్సై:జెలెందర్ రెడ్డి.



వనపర్తి పిల్లల ప్రాణాలకే ప్రథమ ప్రాధాన్యత చిన్న నిర్లక్ష్యమే పెద్ద ప్రమాదానికి దారితీస్తుంది!సురక్షిత ప్రయాణం ? ప్రతి బిడ్డ హక్కు; దాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత. రూరల్ ఎస్సై, ట్రాఫిక్ ఎస్సై సంయుక్త తనిఖీల్లో ఉల్లంఘన పట్టుబాటు.వాహనాన్ని ఆర్టీవోకి అప్పగించి చట్టపరమైన చర్య. గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి రూరల్ పోలీసుల నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ఓ ఆటోలో సామర్థ్యానికి మించి 18 మంది రాక్ వుడ్ స్కూల్ పిల్లలను ప్రమాదకరంగా తీసుకెళ్తున్న ఆటోను రూరల్ ఎస్సై మరియు ట్రాఫిక్ ఎస్సై లు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని, వాహనంపై కేసు నమోదుచేసి ఆర్టీవో విభాగానికి అప్పగించారు.వనపర్తి పోలీసులు ప్రజలకు పాఠశాల విద్యార్థులను తరలించే ప్రతి డ్రైవర్, వాహన యజమాని తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలి. ఆటోలు లేదా ఇతర వాహనాల్లో సామర్థ్యానికి మించి పిల్లలను ఎక్కించడం చట్టవిరుద్ధమే కాకుండా వారి ప్రాణాలకు ముప్పు కలిగించే ప్రమాదకర చర్య. పిల్లల భవిష్యత్తు వారి తల్లిదండ్రులకే కాదు? సమాజానికీ అమూల్యం. అందుకే తల్లిదండ్రులు, పాఠశాల నిర్వాహకులు తమ పిల్లలు ఎక్కడి వాహనాల్లో వెళ్తున్నారు, ఎలా తీసుకెళు ్తన్నారు అన్న విషయంపై అప్రమత్తంగా ఉండాలి. రవాణా నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తప్పవని విద్యార్థుల భద్రతను ప్రమాదంలో పడేసే ఇటువంటి నిర్లక్ష్యంపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదనివనపర్తి పోలీసులు స్పష్టం చేస్తున్నారు.

# నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుంది

హైదరాబాద్ , నవంబర్ 21 ఒక పార్టీలో కొనసాగుతూ, ముఖ్యమంత్రిని కలవకపోతే నియోజకవర్గం 30 ఏళ్లు వెనక్కి పోతుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసమే తాము ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన కృష్ణమోహన్ రెడ్డి, అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ నేపథ్యంలో సభాపతి ఆయనకు నోటీసులు జారీ చేయగా, ఆయన వివరణ ఇచ్చారు.పార్టీ మారిన అంశంపై తాను స్వయంగా రెండుసార్లు విచారణకు హాజరయ్యానని ఆయన వెల్లడించారు. తనను అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరగాలంటే ముఖ్యమంత్రిని కలవడం తప్పనిసరి అని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యక్తిగత పనుల కోసం తాను ఎప్పుడూ ముఖ్యమంత్రిని కలవలేదని ఆయన స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు పార్టీలకు అతీతంగా ఓట్లు వేస్తారని ఆయన అన్నారు. పార్టీ ఫిరాయింపు అనేది పూర్తిగా సభాపతి విచక్షణపై ఆధారపడి ఉంటుందని, తీర్పు తనకు అనుకూలంగానే ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. అభివృద్ధి అజెండాతో ముందుకు సాగే పార్టీతోనే తన భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, అదే విధంగా గద్వాల ఓటర్లు కూడా అభివృద్ధిని కోరుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు

విజయవాడ, నవంబర్ 21 వ్యవసాయ రంగంలో పెనుమార్పుల ద్వారా సాగును లాభసాటి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపడుతోందిఇందులో భాగంగా పంచ సూత్రాల ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో ఈ నెల 24 నుంచి కార్యక్రమాలు చేపట్టనుంది. 24వ తేదీ నుంచి 29వ ప్రతీ రైతు ఇంటికి ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లనున్నారు. డిసెంబర్ 3వ తేదీన రైతు సేవా కేంద్రాల పరిధిలో వర్క్ షాపులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, మార్కెటింగ్ శాఖ అధికారులు పాల్గొననున్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులతో పాటు రైతు సేవా కేంద్రాల సిబ్బంది సహా 10 వేలమందితో ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అన్నదాతల సంక్షేమం కోసం, సాగు విధానంలో తీసుకురావాల్సిన మార్పులపై ముఖ్యమంత్రి ప్రకటించిన పంచ సూత్రాలపై రైతులకు అవగాహన కల్పించే అంశంపై టెలికాన్ఫరెన్స్‌లో ఆయా శాఖలకు దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి మీకోసం రైతన్నా పేరుతో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రైతు సేవా కేంద్రాల్లో పనిచేసే సిబ్బంది ఈ కార్యక్రమంలో కీలక భూమిక పోషించనుంది. ఈ సందర్భంగా టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ....'17 నెలలుగా రైతుల్ని, వ్యవసాయాన్ని ముందుకు ముందుకెళ్తున్నాం. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ కింద దాదాపు 46.50 లక్షల మందికి పైగా రైతులకు రెండు విడతలుగా రూ.14 వేలు జమ చేశాం. రెండు విడతల్లో కలిపి రూ.6,310 కోట్లు రైతులకు చెల్లించాం. బిందు సేద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. పొలం పిలుస్తోంది కార్యక్రమం కూడా చేపడుతున్నామని తెలిపారు. ఇలాంటి వాటితో పాటు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయడం ద్వారా అన్నదాతలకు మరింత మేలు చేకూర్చేలా పంచ సూత్రాలను ప్రకటించాం. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతు అనే అంశాలతో పంచ సూత్రాల విధానాన్ని చేపట్టాం. ఈ పంచసూత్రాలను ప్రతి రైతుకే కాకుండా రైతు కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలి. రైతులతో పాటు పాడి రైతులు, పౌల్ట్రీ, గొర్రెల పెంపకం దారులు, ఆక్వా, ఉద్యాన, సెరీ కల్చర్ రైతలకూ అవగాహన కల్పించాలి. ఈ కార్యక్రమాన్ని రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది ముందుండి చేపట్టాలి. దీంతో పాటు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించాలి. ప్రతి రైతు సేవా కేంద్రాల్లో యాక్షన్ ప్లాన్ చేయాలని ఆదేశించారు. రైతులకు వ్యవసాయం గిట్టుబాటు అయ్యేలా ఆధునిక పద్ధతుల ద్వారా పంటలకు మరింత విలువ జోడించేలా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇంటింటికీ వెళ్లి వివరించాలి. శాస్త్రీయ వ్యవసాయంతోనే రైతుకు గిట్టుబాటు అవుతుంది. ప్రకృతి సేద్యాన్ని మరింతగా ప్రోత్సహిస్తున్నాం. దీని వల్ల భూసార రక్షణతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుంది. ఇప్పటికే ఆయా ఉత్పత్తులకు సర్టిఫికేషన్‌తో పాటు ట్రేసబిలిటీ చేస్తున్నాం. రైతు బజార్లలోనూ ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను మరింత ప్రమోట్ చేయాలన్నారు. కడపలో ప్రకృతి సాగును కూడా పరిశీలించాను... ఆ సాగు రైతులు చాలా సంతృప్తిగా ఉన్నాయి. ప్రైవేట్ ఎరువుల షాపుల కంటే గ్రోమోర్ కేంద్రాల్లోని ఎరువుల ధర తక్కువగా ఉంది. రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తే ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. రైతుల ఏ పంటలు సాగు చేశారు... వారికి ఎటువంటి సాయం కావాలనేది నేరుగా తెలుసుకోవాలి. సాగులో పురుగుమందుల వినియోగం వల్ల జరిగే నష్టాలను రైతులకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరించాలి. దీంతో పాటు తక్కువ వినియోగం వల్ల కలిగే లాభాలను, సేంద్రీయ సేద్యం ద్వారా పండించిన ఉత్పత్తులకు విదేశాల్లో డిమాండ్ ఏ స్థాయిలో ఉందనేది వివరించాలి. పూర్తి వాటర్ మేనేజ్మెంట్ ద్వారా రిజర్వాయర్లను నింపగలిగాం. అలాగే సమర్థ నీటి నిర్వహణ, భూసార పరీక్షలు, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం ఇస్తున్న మద్దతు వంటి విషయాలను రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# లిక్కర్ నిందితులకు 5వరకు రిమాండ్

హైదరాబాద్, నవంబర్ 21 పీ మద్యం కుంభకోణం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసుకు సంబంధించి నిందితుల రిమాండ్ గడువు శుక్రవారంతో ముగియడంతో, అధికారులు వారిని కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న న్యాయస్థానం, డిఫాల్ట్ బెయిల్ పొందిన వారిని మినహాయించి మిగతా నిందితులందరికీ డిసెంబర్ 5 వరకు జ్యుడీషియల్ రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.అంతకుముందు, ఈ కేసులో నిందితులుగా ఉన్న రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, అనిల్ చోక్రా, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వెంకటేశ్ నాయుడు, బూనేటి చాణక్యను విజయవాడ జిల్లా జైలు నుంచి ఏసీబీ కోర్టుకు తరలించారు. మరో ఇద్దరు నిందితులు నవీన్ కృష్ణ, బాలాజీ కుమార్ యాదవ్‌ను గుంటూరు జైలు నుంచి తీసుకొచ్చి న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచారు.నిందితుల రిమాండ్ ముగియడంతో తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ నెలకొనగా, న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించడంతో వారు తిరిగి జైలుకు వెళ్లాల్సి వచ్చింది. కేసు విచారణ కీలక దశలో ఉన్నందున రిమాండ్ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరినట్లు తెలుస్తోంది.

# ఎండిఎం డ్రగ్స్ పట్టివేత

గుంటూరు నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎండిఎం మత్తు పదార్థాలను పోలీసులు పట్టుకున్నారు. సౌత్ డీఎస్పీ బాణోదయ మాట్లాడుతూ ఈగలు టీం ఇచ్చిన సమాచారం మేరకు 11 గ్రాముల మత్తు పదార్థాలు స్వాధీనం చేసుకున్నాం. ఈ కేసు లో విశాల్ (22)బత్తుల శ్రీనివాస్ (23) లను అరెస్ట్ చేశామని అన్నారు. దర్యాప్తులో బెంగుళూరు కి చెందిన సంజయ్ నుండి విశాల్, శ్రీనివాస్ 11 గ్రాముల 30,000 రూ ఎండిఎం మత్తు పదార్థాన్ని గుంటూరు కి చెందిన ఖాజా అనే వ్యక్తికి సరఫరా చేస్తూ పట్టుబడ్డారు. ఈ సరఫరా కి గాను వీరికి ఖాజా 2000 రూ సుపారీ ఇస్తున్నాడు. ఈ కేపులో ఖాజా, మరో నిందితుడు విజయ్ సాగర్ పరారీలో ఉన్నారని అన్నారు.

# ఐసీఎఫ్ఏఐ లా స్కూల్‌లో వరల్డ్ టెలివిజన్ డే వేడుకలు




హైదరాబాద్, నవంబర్ 21: ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్‌హెచ్‌ఈ హైదరాబాద్‌లో నవంబర్ 21న ఉదయం 11:00 గంటలకు వరల్డ్ టెలివిజన్ డే ను పురస్కరించుకొని ప్రత్యేక గెస్ట్ లెక్చర్ మరియు ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డా. కె. పావనీ మరియు డా. కె. రాకేశ్ సమన్వయం చేసి విజయవంతంగా నిర్వహించారు.

కార్యక్రమం స్వాగతం మరియు ప్రారంభ ప్రసంగంతో ఆరంభమై, ఆలోచనాత్మక మరియు జ్ఞానపూరిత చర్చలకు పునాది వేసింది. డైరెక్టర్ ప్రొఫ్. డా. పి. రవిశేఖరరాజు ప్రారంభోపన్యాసం అందిస్తూ, టెలివిజన్ అతి ముఖ్యమైన కమ్యూనికేషన్ మాధ్యమంగా ఎలా మారిందో, ఆధునిక మీడియా ప్రపంచంలో దాని ప్రాధాన్యత ఎలా పెరిగిందో వివరిస్తూ మాట్లాడారు.

దీనతర్వాత డీన్ ప్రొఫ్. Prathap రెడ్డి వరల్డ్ టెలివిజన్ డే యొక్క ప్రాధాన్యతను ఉద్ఘాటిస్తూ, విద్య, అవగాహన మరియు సామాజికాభివృద్ధిలో టెలివిజన్ కీలక పాత్రను వివరించారు. అసిస్టెంట్ డీన్ డా. ఏ. అరుణ్ కుమార్ మాట్లాడుతూ, మీడియా-సంబంధిత విద్యా కార్యక్రమాలు మరియు అంతరశాఖీయ విద్యలో స్కూల్ చేస్తున్న నిరంతర కృషిని వివరించారు.

ఫ్యాకల్టీ నిపుణులు ఇటీవల ప్రారంభించిన BAJ LL.B. ప్రోగ్రామ్‌పై సమగ్ర అవలోకనం అందించి, దాని లక్ష్యం, నిర్మాణం మరియు భవిష్యత్‌కు సిద్ధమైన మీడియాలా ప్రొఫెషనల్స్ తయారీలో సంస్థ నిబద్ధతను వ్యక్తం చేశారు.

కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన శ్రీమతి గీతా భాస్కర్ ధాస్యం (సీఈఓ-INDFAMజు, విజువల్ ఆర్టిస్ట్, లైఫ్ స్కిల్స్ ట్రైనర్) ఆకట్టుకునే కీలక ప్రబోధం అందించారు. విజువల్ స్టోరీ టెల్లింగ్, మీడియా ప్రభావం మరియు టెలివిజన్‌లో అభివృద్ధి చెందుతున్న కళాత్మక కోణాలపై ఆమె అందించిన ఆలోచనాత్మక విశ్లేషణ విద్యార్థులను విశేషంగా ఆకర్షించింది.

అనంతరం డీన్, అసోసియేట్ డీన్, అసిస్టెంట్ డీన్ మరియు ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు శ్రీమతి గీతా భాస్కర్ ధాస్యాన్ని సత్కరించారు.

కార్యక్రమం ముగింపు ప్రసంగాలు మరియు ధన్యవాదాలతో ముగియడంతో, వరల్డ్ టెలివిజన్ డే కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:** శుక్రవారంనాడు నాంపల్లి మండలం తహసీల్దార్ నాయీముద్దీన్ హైదరాబాద్ జిల్లా తహసీల్దార్ ల సంఘము కోశాధికారి గా నియామకం అయిన సందర్బంగా గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బద్దం సతీష్ గౌడ్, జై శెంకర్, యూవజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చేతన్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## నవంబర్ 27న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి. తెలంగాణ ఉద్యమకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల పోరం కళాకారుల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్లపోశెట్టి మాట్లాడుతూ నవంబర్ నెల 27వ తేదీ గురువారం రోజున మధ్యాహ్నం హైదరాబాదులో జరుగు అన్ని రాజకీయ పార్టీల ప్రజాసంఘాల ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశమునకు 33 జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్లు, కోఆర్డినేటర్లు, అన్ని మండలాల అధ్యక్షులు, మహిళ కళాకారునిల విభాగం అధ్యక్షురాలు, కవులు, రచయితలు, సాహితీవేత్తలు, ఉద్యమకారులు పాల్గొని రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క సభ్యుడు పూర్తి బాధ్యతతో పాల్గొనుటకు కృషి చేయవలసిందిగా తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం లక్ష్యం కోసం పనిచేస్తూనే ఉంటుంది, ఎన్ని అవమానాలు, కుట్రలు జరుగుతున్న, తప్పుడు ప్రచారాలు చేస్తున్న అనుకున్న లక్ష్యం చేరేవరకు వెనుకడు వేసేది లేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల పోరం అధ్యక్షులు బొజ్జ కనకయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్, కళా సంస్థల న్యాయ సలహాదారులు నేరెళ్ల తిరుమల గౌడ్,రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, సీనియర్ కళాకారులు ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, కనపర్తి హనుమాన్లు, నారాయణ, శంకరయ్య, లక్ష్మీ రాజం, చందు, రాజేశం గౌడ్, రవి గౌడ్, వినీత్, వెంకట నర్సు, సత్తయ్య, అచ్చయ్య, రమేష్, రవి రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** తెలంగాణా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్‌గా నియమితులైన సచిన్ సావంత్ హైదరాబాద్ గాంధీభవన్ కు విచ్చేసిన సందర్భంగా ఏఐసీసీ ఎబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరెడ్డి ,బాబురావ్ దిలావర్ తదితరులు పాల్గోన్నారు.



## ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని మర్యాద పూర్వకంగా కలిసిన..సత్యం శ్రీరంగం.

**కూకట్పల్లి( ప్రజాబలం) నవంబర్ 21:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల పరిశీలకుడిగా నూతనంగా నియమించబడ్డ ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్ ని గాంధీ భవన్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, కైలాష్ కుమార్, అనంతరం ఇరువురి భేటీలో పలు అంశాల గురించి సుదీర్ఘంగా చర్చించారు.

## బస్సు ప్రమాదంలో గాయపడిన వారికి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్

**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 21(ప్రజాబలం)** వికారాబాద్ జిల్లానవంబర్ 3 తేదీన జరిగిన మీర్జాగూడ బస్సు ప్రమాదంలో గాయపడిన ధారూర్ మండలం కేరెళ్లి గ్రామంలోని బేగరి జయసుధ, కొండాపూర్ ఖుర్ధులో యశ్వంత్ రెడ్డి, ధారూర్ మండల కేంద్రానికి చెందిన బేగరి నాగలక్ష్మి, చెంగోల్ నందిని, వికారాబాద్ పట్టణంలోని మధు కాలనీకి చెందిన అబ్దుల్ రజాక్, మెథడిస్టు కాలనీ లోని చెన్గోముల్ ప్రేరణ, ఎన్నెపల్లి లోని వెంకటయ్య, గోనే రవి, ధన్నారం తాండాలోని బుజ్జి బాయి ల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి రెండు లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందజేసిన రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## జిల్లాస్థాయి చెకుముకి పరీక్షలకు షైన్ విద్యార్థుల ఎంపిక.



**బోనకల్ ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం)** బోనకల్ మండలం చెకుముకి సైన్స్ మండల స్థాయి పరీక్షలో షైన్ స్కూల్ విద్యార్థులు అత్యధిక మార్కులతో ముందు స్థానం లో నిలిచారు వీరికి ఎంఈఓ దామాల పుల్లయ్య చేతుల మీదుగా సర్టిఫికెట్ షీల్డ్ అందించడం జరిగింది కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ తమ విద్యార్థులు, అర్షియా 8వ తరగతి,రోహిత్ కుమార్ 9 వ తరగతి యశ్వంత్ కృష్ణ10వ తరగతి ఈ ముగ్గురు జిల్లా స్థాయి పరీక్షలకు ఎంపిక అయినట్లు తెలిపారు.ఎంపిక అయిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కరెస్పాండంట్ అన్సార్ పాషా, డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేషన్ నాగేశ్వరావు, గణిత బోధకులు నాగుల్ మీరా ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# బాధితులను పరామర్శించిన మల్లి బాబు యాదవ్ పుచ్చకాయల కాయల వీరభద్రం



**ఇల్లందు ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం)** ఇల్లందు నియోజక వర్గం కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు సునీత అత్తయ్య గారు మరియు మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు లక్ష్మీనారాయణ గారి మాతృమూర్తి బొడ్డు సక్కుబాయి మరియుదివంగత మాజీ కాంగ్రెస్ నాయకులు ధరావత్ లాకు సతీమణి ధరావత్ మీరి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో శుక్రవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది పార్టీ కార్యకర్తలుతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎంత తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే ఇండ్ల బిల్లులు అంత త్వరగా మంజూరు అవుతాయని ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,రాబోయే గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ బానోతు నరసింహ నాయక్ నల్లమోతు మల్లికార్జున్ తోటకూరి శివయ్య నల్లమోతు రవి బొడ్డు లక్ష్మీనారాయణ శీలం పుల్లయ్య గబ్రు నాయక్ కేలోత్ భాస్కర్ పుచ్చకాయల సత్యనారాయణ భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావతలాలు, లాకు ప్రేమ్ కుమార్ భూక్య రవి, సోమన బోయిన మల్లికార్జున్, బాదావత్ నాగరాజు, బానోత్ మంగీలాల్, బానోత్ రాము, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు



# వయోవృద్ధుల సంక్షేమ చట్టంపై అవగాహన కలిగి ఉండాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21** : వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,డిసిపి ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి. చంద్రయ్య,బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్,, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు,జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

...ప్రజావాణి కార్యక్రమంలో వయోవృద్ధులకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై వృద్ధులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఫిర్యాదుదారులకు రక్షణ కల్పించడానికి ఎవరూ లేని పక్షంలో ఓల్డ్ ఏజ్ హెూమ్స్/ స్వచ్ఛంధ సంస్థల సహాయంతో సంరక్షించడం జరుగుతుందని, ట్రిబ్యునల్ లో దరఖాస్తు చేసుకున్న వారికి సహాయం అందించడం జరుగుతుందని, వయోవృద్ధుల దరఖాస్తులను పోలీసు, రెవెన్యూ సిబ్బంది సానుకూల దృష్టితో చూడవలసిన అవసరం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం సంబంధించిన విధివిధానాలు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. వయోవృద్ధులు %tgseniorcitizens.gov.in% వెబ్సైట్ ద్వారా వారి సంరక్షణకు సంబంధించిన దరఖాస్తు,ట్రిబ్యునల్ కు అప్పీలు,ఎవిక్షన్ ఆర్డర్, అప్పిలేట్ అథారిటీకి దరఖాస్తు చేసుకోవచ్చని,ఈ వెబ్సైట్ ద్వారా సీనియర్ సిటిజన్స్ యాక్ట్ చట్టాన్ని డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. వయావృద్ధులు శారీరకంగా, మానసికంగా కలిగే ఇబ్బందులను ఫిర్యాదు చేయవచ్చని, రెవెన్యూ, పోలీస్,సంక్షేమ శాఖల సమన్వయంతో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణ కొరకు అనేక చర్యలు తీసుకుంటుందని, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ప్రభుత్వ సేవలు వినియోగించుకోవచ్చు అని తెలిపారు.పదవీ విరమణ పొందిన తర్వాత వచ్చే డబ్బులను ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ఖర్చు చేయాలని, ఏదైనా సలహాలు సూచనల కొరకు అధికారులు ఎప్పుడు సిద్ధంగా ఉంటారని తెలిపారు. తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జాతీయస్థాయిలో జల సంరక్షణలో భాగంగా అవార్డు పొందిన జిల్లా కలెక్టర్ ను తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు శాలువాతో సన్మానించారు. వయోవృద్ధులను సత్కరించారు.జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా కలెక్టర్ పై ప్రత్యేక పాట పాడి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వయోవృద్ధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న నిధులను మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ కు వినతి.. కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 21:** కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు.కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్పల్లికి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు , శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్న ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జెడ్సీ ని కలిసిన వారిలో ఏమ్మెల్యేతో పాటు అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్ ఉన్నారు.

# గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లస్ పై క్షేత్రం స్థాయిలో పరిశీలన



**ప్రజాబలం ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 21 :** ఆదిలాబాద్ జిల్లాలో సత్నల మండలంలోని జామిని గ్రామంలోని డి ప్రహేలద్ రైతు పంట సేన్ లో గంగా కావేరి సీడ్స్ వారి జీకె సూపర్ బోల్ ఫ్లస్ పై క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి సుమారు 397 మంది రైతులు రావటం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంపెనీ జోనల్ మేనేజర్ అనిల్ కుమార్ సార్ రైతులతో రైతులతో మాట్లాడుతూ... గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లస్ విత్తనం చెట్టు ఏపుగా పెరిగిన పక్కాన కోమ్మలు కల్గిగి వుండి పెద్ద పెద్ద కాయలతో దగ్గరి దగ్గరగా కాయలతో,అధిక సంఖ్యలో కాయలతో నిండిన వుండి ఒక కాయలో ఐదు పచ్చులతో వుండి ఒక పచ్చులలో 8 నుండి 9 గింజలు కల్గి వుండటం వల్ల అధిక బరువు రావటం జరిగిందని తెలిపారు,ఈ రకం రైతుల పత్తి తియడం సులువుగా వుంటుంది అన్నారు.ఈ సందర్భంగా రైతు మాట్లాడుతూ...గత మూడు సంవత్సరాలుగా గంగా కావేరి సీడ్స్ వెయటం జరుగుతుందని రైతు తెలుపారు.ఈ సంవత్సరం 45 ఎకరాలలో 105 ప్యాకెట్లు జీ కే సూపర్ బోల్ ఫ్లస్ అనే విత్తనం వేయడం జరిగిందని తెలుపారు.గత సంవత్సరం నుండి నాకు మంచి దిగుబడి వస్తుంది అందుకే ఈ రకం పెట్టను,ఎలాంటి వాతావరణం తట్టు కోనె శక్తి కల్గి వుండి మంచి దిగుబడి వస్తుంది తెలుపారు.ఈ కార్యక్రమం ఎ ఎస్ ఎమ్ గాలి రవింధర్,సెల్స్ ఎగ్జిటివ్ ఎమ్ స్వామి,ఎస్ వేణుగోపాల్,ఎమ్ డి ఓ స్రావన్,సురేష్,విజెయ్, చూట్టు గ్రామంలో అధిక సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు



# అక్షరాల తోవ ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 20 (ప్రజాబలం)** సామాజిక చైతన్యం బాధ్యతాభావం ప్రస్తుత సమాజంపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో 'అక్షరాల తోవ సాహిత్య సంస్థ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ఖమ్మం ఆక్స్ఫర్డ్ విద్యాలయంలో శుక్రవారం నిర్వహించారు విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అనే అంశంపై 8, 9, 10వ తరగతి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సోషల్ మీడియా సద్వినియోగం, దుష్ప్రభావాలపై చక్కగా విశ్లేషించారు ఈ పోటీలో విజేతలుగా పదో తరగతి విద్యార్థులు బి.దివ్య, షేక్ ఉజ్మానా, నిషిత, తొమ్మిదో తరగతి విద్యార్థులు ఎస్.నిస్విత, ఎన్.షర్మిలా ఠాగూర్ నిలిచారు. విజేతలకు పాఠశాల కరెస్పాండెంట్ జాఫర్ మతీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు ప్రదానం చేశారు జనవరి 2026లో జరిగే అక్షరాల తోవ 8వ వార్షికోత్సవ సభలో ఈ విజేతలను సన్మానించనున్నట్లు నిర్వాహకులు నామా పురుషోత్తం దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు ఎస్డీ. హబీబ్, బి. ఉమా రాణి తదితరులు పాల్గొన్నారు



# తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 21 :** తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా కృషి చేస్తుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని దండేపల్లి మండల కేంద్రంలో గల వెంకటేశ్వర కాటన్ మిల్లు లో సి సి ఐ ద్వారా చేపట్టిన పత్తి కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్, అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ... తెలంగాణ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఎకరానికి 14 నుండి 16 క్వింటాళ్ల పత్తి దిగుబడి వచ్చే అవకాశం ఉందని, ప్రభుత్వ నిబంధనలలో పేర్కొన్న 7 క్వింటాళ్ల అంశాన్ని సడలించి రైతులు ముందుగా నమోదు చేసుకున్న ప్రకారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.సి.ఎం.డి. తో మాట్లాడి ఎల్ 1, ఎల్2, ఎల్3 అంశాలకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు ప్రతిపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో కేటాయించిన 10 కొనుగోలు కేంద్రాలలో 6 కేంద్రాలు ప్రారంభించబడి కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, ప్రతిరోజు 4 నుండి 5 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాస్తవ ప్రచారాన్ని మానుకొని రైతు సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా 7 క్వింటాళ్ల అంశాన్ని పరిశీలించి రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసే దిశగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో చెన్నూర్,లక్షెట్టిపేట, బెల్లంపల్లి ప్రాంతాలలో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, జైపూర్ ప్రాంతంలో కొనుగోలు ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.రైతులకు లబ్ధి చేకూరేలా పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, కౌలు రైతులు తమ పట్టాదారుల సమన్వయంతో వ్యవసాయ విస్తరణాధికారుల వద్ద వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు.పంట సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ధృవపత్రాలు జారీ చేసే సమయంలో అధికారులు జాగ్రత్త వహించాలని,వివరాలు సక్రమంగా ఉన్నట్లయితే టి. ఆర్. జారీచేసి పత్తి కొనుగోలు చేయాలని తెలిపారు.రైతులు కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకుని నిర్ణీత సమయానికి కొనుగోలు కేంద్రాలకు నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని తీసుకువచ్చే విధంగా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కొనుగోలు కేంద్రం నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగిన పనులు- తీరని సమస్యలు

**నత్త నడకన కొనసాగుతున్న మాసానిపల్లి బీటీ రోడ్డు పనులు**

**మాసానిపల్లి కోదూరు రోడ్డు పనులలో జాప్యం**

**రూ,2.38, కోట్ల నిధులతో చేపట్టిన పనులు**

**ప్రయాణంలో వాహనదారులకు తీవ్ర ఇక్కట్లు**



కంకర వేసి వదిలేసిన మసానిపల్లి బీటీ రోడ్డు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ మండల పరిధిలోని, మాసన్ పల్లి, గ్రామం మీదుగా కోదూరు, చౌరస్తా వరకు వెళ్లేందుకు, చేపడుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, నత్త నడకన సాగుతున్నాయి, మండల పరిధిలోని, ఆయా గ్రామాల్లో ఇబ్బందులు లేని చోట, పనులు పూర్తి చేయగా, కొన్నిచోట్ల చెట్లు, వర్షాలకు కంకర కొట్టుకు పోవడం, కాంట్రాక్టర్ డబ్బులు చెల్లింపులో జాప్యం, తదితర కారణాలతో, పనులు ఆలస్యంగా జరుగుతున్నట్లు తెలిసింది, జోగిపేట, మీదుగా మసానపల్లె, గ్రామానికి వెళ్లేందుకు, నిత్యం వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి, ఇలాంటి పరిస్థితులలో, పనులు ఆలస్యం అవడంతో, కంకర వేసిన రోడ్డుపై గుంతలు, ఏర్పడి కంకరతో ఉన్న రోడ్డుపై ప్రయాణించాలంటే, ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు, అసలే చలికాలం కావడంతో, రోడ్డుపనులు పూర్తికాక, గ్రామ ప్రజలు జాతీయ రహదారి 161 డాకూర్, మీదుగా, సర్వీసు రోడ్డుపై నుంచి, గ్రామానికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది, సర్వీస్ రోడ్డుపై వాహనాల రద్దీ కారణంగా, రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు,మాసన్ పల్లి,గ్రామం నుండి కోదూరు, చౌరస్తా వరకు, నిర్మాణం చేపడుతున్న ఈ బీటీ రోడ్డుకు ప్రభుత్వం, 2.38, కోట్ల రూపాయలను మంజూరు చేసింది, దీంతో పాత రోడ్డును తొలగించి, అవసరమైన చోట నూతన బ్రిడ్జిలు, అనుకూలంగా ఉన్నచోట నూతన బీటీ రోడ్డు పనులు, చేపట్టేందుకు రోడ్డును తవ్వి, సుమారు రెండు కిలోమీటర్ల వరకు, కంకర వేసి వదిలేశారు, కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి, డబ్బులు చెల్లింపుల్లో జాప్యం జరగడంతోనే పనులు ఆగినట్లు, సమాచారం, మాసన్ పల్లి, గ్రామానికి వెళ్లేందుకు నిర్మాణం చేపడుతున్న బీటీ రోడ్డు పనులను, త్వరగా పూర్తి చేయాలని గ్రామ ప్రజలు, ఈ కంకర రోడ్డుపై వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు పనులు నిలిచిపోవడంతో రోడ్డు అద్వానంగా తయారైందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఈ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావుపుట్టినరోజు వేడుకాలు



**ప్రజాబలం జిల్లా ప్రతినిధి నవంబర్ 21 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ లో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్న మండల మరియు పట్టణ నాయకులు,పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా కేక్ కట్ చేసుకొని తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు.నాయకులు మాట్లాడుతూ...మ సురేఖ అమ్మ పార్టీపై నిబద్ధతను,ప్రజల పట్ల ఉన్న సేవా తపనను ప్రశంసించారు.ఆమె నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇంకా బలోపేతం అయింది అని సామాజిక సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.ఆమె మంచిర్యాల జిల్లా కె ఉక్కు మహిళ గా, పేదల పెన్నిధి సురేఖమ్మ అని తెలిపారు,లక్షెట్టిపేట పట్టణంలో వేడుకల వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్టీఏ మెంబెర్ అంకతి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగళి రమేష్,మాజీ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేలా రాజు, సీనియర్ నాయకుడు కందుల మోహన్, మరియు వివిధ వార్డ్ అధ్యక్షులు,మాజీ సర్పంచులు,కార్యాకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా డి.సి.సి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ జన్మదిన వేడుకలు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 21:** మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి కొక్కిరాల సురేఖ ప్రేమ్‌సాగర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం పి.సి.సి సభ్యులు నూకల రమేష్ ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూకల రమేష్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీకి సురేఖమ్మ ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. ఆమె అధ్యక్షతలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలను అత్యధిక మెజారిటీలతో గెలిపించడంలో ఆమె కృషి ఎంతో గొప్పదని పేర్కొన్నారు. భారత్ జోడో యాత్ర, ఆజాద్ కి గౌరవ్ యాత్ర, రాజీవ్ సద్భావన యాత్రల సందర్భంగా ఆమె వందల కిలోమీటర్ల మేర పాదయాత్ర చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అహర్నిశలు కార్యకర్తలకు అండగా నిలబడుతూ, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలు సురేఖమ్మ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి ముజాహిద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిద్ధం జనార్దన్, సీనియర్ జిల్లా నాయకులు నర్సోజీ, యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్, రంజిత్, నవీన్, కిరణ్, సతీష్, సురేష్, అనిరుద్, సంతోష్ తదితర నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి నియామకం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలన సంస్కరణలో భాగంగా శుక్రవారం రోజున 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఈ బదిలీలలో భాగంగా వేములవాడ ఏఎస్పీగా రుత్విక్ సాయి నియమితులయ్యారు. ఆయన వెంటనే బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించింది. వేములవాడలో ప్రస్తుతం అడిషనల్ ఎస్పీగా పనిచేస్తున్న శేషాద్రిని రెడ్డిని జగిత్యాల జిల్లాకు బదిలీ చేశారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వం భారీగా ఐపీఎస్ అధికారులను బదిలీలు చేసినట్లు సమాచారం.

# సామినేని హంతకులను అరెస్టు చేయాలి

**ఖమ్మం సీపీకి అఖిలపక్షాల నేతల వినతి పత్రం**

**21 రోజులైనా అరెస్టు చేయలేదని సీపీఐ (ఎం), బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ (ఎంఎల్,) మాస్ లైన్, న్యూ డెమోక్రసీ నేతల విన్నపం**



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 21(ప్రజాబలం బ్యూరో)** సీపీఐ (ఎం) రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హంతకులను తక్షణమే అరెస్టు చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అఖిలపక్షాల నేతలు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. అక్టోబర్ 31వ తేదీ ఉదయం 5.30 గంటల ప్రాంతంలో చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన సీపీఐ (ఎం) నాయకులు సామినేని రామారావును ఆయన ఇంటి వద్దనే కొట్టంలో హత్య చేశారని తెలిపారు. అదే గ్రామానికి చెందిన బొర్రా ప్రసాద్, కంచుమర్తి రామకృష్ణ, మద్దినేని నాగేశ్వరరావు, కంద్రా పిచ్చయ్య, కొత్తపల్లి వెంకటేశ్వర్లుతో పాటు మరికొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు కత్తులతో పొడిచి అతి దారుణంగా హత్య చేశారని రామారావు భార్య స్వరాజ్యం ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రామారావు ఉన్నంత కాలం గ్రామంలో సీపీఐ (ఎం) ను ఓడించటం సాధ్యం కాదని, రాజకీయ కక్షతో ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కుట్ర పన్ని కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. రామారావు హత్య జరిగి ఇప్పటికీ 21 రోజులు అవుతున్నా.. ఆయన సతీమణి స్వరాజ్యం హంతకులను స్వయంగా చూశానని చెబుతున్నా వారి పేర్లతో సహా పిటిషన్ ఇచ్చినా ఇప్పటివరకు నిందితులను అరెస్టు చేయకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. రామారావు నిస్వార్థ ప్రజానాయకులు, పాతర్లపాడు గ్రామానికి రెండుసార్లూ ఏకగ్రీవ సర్పంచ్ గా పని చేశారని వివరించారు. ఆయన సతీమణి సైతం ఒకసారి సర్పంచ్ గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. పేదలకు సొంత భూములు పంచిన చరిత్ర వారికి ఉందన్నారు. రైతు సంఘం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శిగా.. సుమారు 50 ఏళ్లపాటు సీపీఐ (ఎం) నాయకునిగా ఆయన కొనసాగిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రస్తుతం తన స్వగ్రామంలో ఉంటూ గ్రామాభివృద్ధికి పాటుపడుతున్న రామారావును అన్యాయంగా హతమార్చారని తెలిపారు. హంతకులతో పాటు హత్యకు కుట్ర దాల్చిన వారిని అరెస్టు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సీపీని కలిసి వినతి పత్రం సమర్పించిన అఖిలపక్ష నేతల్లో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, బీఆర్ ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు ఆవుల అశోక్, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ, సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, బండి రమేష్, వై. విక్రం తదితరులు ఉన్నారు

# వనజీవి కీర్తిని విశ్వావ్యాప్తం చేసేందుకే బయోపిక్

**సినీ నడుటు బ్రహ్మోజీ దర్శుకుడు వేముగంటి**

**ఖమ్మంలో వనజీవిరామయ్య సినిమా షూటింగ్ ప్రారంభం**



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం)** ఖమ్మం చెట్లే సమస్త జీవకోటి మనుగుడకు ప్రాణాధారంగా తలచి, తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో వనజీవిరామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను చిత్రంగా రూపొందిస్తున్నట్లు సినీ ధర్శకుడు వేముగంటి, నటుడు బ్రహ్మోజీ పేర్కొన్నారు. శుక్రవారం నగర శివారు ఇల్లెందురోడ్డులో గల నేచర్ వ్యాలీ వెంచర్లో వనజీవిరామయ్య చిత్ర షూటింగ్ ప్రారంభమైంది. దీనికి నగర మేయర్ పునుకొల్లు నీరజ ముఖ్య అతిధిగా పాల్గొని క్లాప్ కొట్టి షూటింగ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో డైరెక్టర్ వేముగంటి, నటుడు బ్రహ్మోజీలు మాట్లాడారు. కుటుంబాన్ని కంటే మొక్కలను పెంచడం కోసం తన జీవితాన్ని ధారపోసిన మహానుబావుడు వనజీవి రామయ్య అన్నారు. అటువంటి గొప్పవ్యక్తి ఆధర్మాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రకృత పరిరక్షణ ఫిల్మ్ ఈ బాధ్యతను తీసుకుందన్నారు. ఇన్నాళ్లూ చేసిన క్యారెక్టర్లు అన్నింటికీ చిన్నంగా ప్రస్తుతం వనజీవిరామయ్య పాత్ర ఉటుందని నటుడు బ్రహ్మోజీ పేర్కొన్నారు. సొసైటీకి ఏమైనా చేయాలనే ఉద్దేశంతో ఏమీ ఆశించకుండా స్టోరీ వినగానే ఉచితంగా



గొప్పవ్యక్తి జీవిత వ్యక్తి పాత్రను సినిమాగా చేసేందుకు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఈ సినిమాను ఆస్కార్ స్థాయికి తీసుకెళ్లేలా తీస్తున్నట్లు డైరెక్టర్ వేముగంటి పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వనజీవి రామయ్య సతీమణి పాత్రలో చేసే మహిళా నటి నాగరాణి, వనజీవి రామయ్య సతీమణి జానకమ్మ, నిర్మాతలు చంద్రశేఖర్, రమణ, మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్, గేయ రచయిత గుణాయాది, సరిపూడి సతీష్, మట్టా సతీశ్ తదితరులు పాల్గొన్నారు

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మర్పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు . శ్రీకాంత్ రెడ్డి.



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 21(ప్రజాబలం) వికారాబాద్,జిల్లా మర్పల్లి/**మండలంలోని నర్సాపూర్ గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త అయిన మాదిగ. నర్సింలు తల్లి నాగమ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం నాడు ఆకస్మికంగా మృతి చెందింది. ఇట్టి విషయం ఆ గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మర్పల్లి మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నాదిరిగ. శ్రీకాంత్ రెడ్డి మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, అంత్యక్రియ ల నిమిత్తం5000 రూపాయలు ఆర్థిక సహాయంగా పంపగా నర్సాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అడివన్న, ఆ గ్రామ మాజీ సర్పంచ్ అనిల్ కుమార్లు యువ నాయకుడు పవన్,మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి శ్రీకాంత్ రెడ్డి పంపించిన 5000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో , మదర్ సాబ్, శ్రీధర్, యాసీన్, అహ్మద్, చంద్రమౌళి, రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన శ్రీకాంత్ రెడ్డికి నర్సాపూర్ గ్రామ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మల్లి బాబు యాదవ్ పుచ్చకాయల వీరభద్రం



**ఇల్లందు ప్రతినిధి నవంబర్ 21 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం లోని గోవింద్రాల గ్రామానికి చెందిన తాజా మాజీ ఎంపీటీసీ బొడ్డు సునీత లక్ష్మీనారాయణ అత్తయ్యబొడ్డు సక్కుబాయి పండితాపురం కాంగ్రెస్ నాయకులు ధరావత్ లాకు సతీమణి ధరావత్ మీరి లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మరణించడంతో శుక్రవారం నాడు జరిగిన దశదినకర్మ కార్యక్రమాలలో మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పాల్గొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది పార్టీ కార్యకర్తలుతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఎంత తొందరగా ఇండ్లు నిర్మించుకుంటే ఇండ్ల బిల్లులు అంత త్వరగా మంజూరు అవుతాయని,ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,రాబోయే గ్రామ పంచాయతీల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్, బానోతు నరసింహ నాయక్, నల్లమోతు మల్లికార్జున్ తోటకూరి శివయ్య నల్లమోతు రవి బొడ్డు లక్ష్మీనారాయణ, శీలం పుల్లయ్య గబ్రు నాయక్, కేలోత్ భాస్కర్ పుచ్చకాయల సత్యనారాయణ భూక్య నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావతలాలు, లాకు ప్రేమ్ కుమార్ భూక్య రవి, సోమన బోయిన మల్లికార్జున్, బాదావత్ నాగరాజు, బానోత్ మంగీలాల్, బానోత్ రాము, నాగేశ్వరరావు మరియు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల హార్దిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం.

## వేములవాడ రూరల్ మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీకి శ్రీకారం.

## రేషన్ కార్డు కలిగిన ప్రతిపాయలకు చీరను అందిస్తాం.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మహిళల హార్దిక ఉన్నతితో రాష్ట్ర ప్రగతి సాధ్యం అని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం రోజున వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామాలలో మహిళా ఉన్నతి, తెలంగాణ ప్రగతి పేరిట ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి కింద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని వివరించారు.

ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరా మహిళా శక్తి పేరుట చీరలు పంపిణీ చేస్తున్నమని తెలిపారు. ఆనాడు పేద ప్రజలకు గరీబి హటావో, బ్యాంకుల జాతీయకరణ లాంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేశారని తెలిపారు.

తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు. జిల్లాలో 1,45,000 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు.



ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా ముందుకు సాగుతున్నమని స్పష్టం చేశారు. పేదలకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ 10 లక్షల రూపాయలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నమని ఆయన పేర్కొన్నారు.

ముంపు గ్రామాల సమస్యల పరిష్కారానికి కృషి.

ముంపు గ్రామాల ప్రజలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. ప్రజా ప్రభుత్వంలో ముంపు గ్రామాల పరిధిలో 4696 ఇందిరమ్మ ఇండ్ల కింద 5లక్షల రూపాయలు మంజూరు పత్రాలు ప్రజలకు పంపిణీ చేశామని తెలిపారు. ముంపు గ్రామాల ప్రజల బాధలు తెలిసినవాడిగా ముంపు గ్రామాల సమస్యలకు పరిష్కారం చూస్తానని పేర్కొన్నారు.

రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల కుప్పగా మార్చారని ఆయన మండిపడ్డారు. అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమం ఆపలేదని పేర్కొన్నారు.

దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సొంత ఇంటి కల సహకారం కోసం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, జిల్లాలో నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని, లబ్ధిదారులకు 4 విడతల్లో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందుతుందని తెలిపారు.

ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి ఆర్డర్లతో సిరిసిల్ల వస్త్ర పరిశ్రమసాధికారితకు ఉపయోగపడుతుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన మహిళలకు అందజేస్తే చీరలు జిల్లాలో ఉత్పత్తి కావడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

ఎస్ హెచ్ జి లో ప్రస్తుతం 18బి59 ఏండ్ల వారికి అవకాశం ఉందని, ప్రభుత్వం ఇప్పుడు 15బి18 ఏండ్ల కిశోర బాలికలకు, 60 ఏండ్ల వయసు పైబడిన వారికి కూడా సంఘాలు ఏర్పాటు చేసే అవకాశం కల్పించిందని తెలిపారు. సంఘాల్లోని మహిళలకు రుణ బీమా, ప్రమాద బీమా అమలు చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, ఫ్యాక్స్ చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, డిఆర్డిఓ శేషాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, పిల్లి కనకయ్య, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ లోని సంస్కృత కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ప్రభుత్వ విప్.

## విద్యార్థుల అల్పాహారం పై ఆగ్రహం వ్యక్తం చేసిన విప్ ఆది.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంస్కృత కళాశాలను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం విద్యార్థులకు అందించే అల్పాహారం కిచిడి నాణ్యతను ఆయన స్వయంగా నాణ్యతను పరిశీలించారు. నాణ్యతలేని కిచిడి విద్యార్థులకు తయారు చేయడం పట్ల నిర్వాహకులపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.



విద్యార్థులకు అల్పాహారం మరియు భోజనం నాణ్యమైన ఆహారం అందించాలని ఆయన అధికారులకు సూచించారు. విద్యార్థుల ఆహార నాణ్యత పై ఎలాంటి రాజి లేదు అని, విద్యార్థులకు అందించే ఆహారం విషయంలో నాణ్యత దెబ్బతింటే కఠిన చర్యలు తప్పవని ఆయన సంస్కృత కళాశాల సిబ్బందిని హెచ్చరించారు.

# స్థానిక ఎన్నికలు పార్టీ పర రిజర్వేషన్లతో జరుపుటకు ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ బీసీ నేతలు అంబేద్కర్, జ్యోతిబాపూలే వినతి పత్రాలు సమర్పణ.

## పార్టీ పర రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపే నిర్ణయాన్ని విరమించుకోవాలి.

## డిసెంబర్ 1 నుండి 9 వరకు జరుగు ప్రజా పాలన వేడుకలను అడ్డుకుంటాం.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బి ఫారాలు, పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలను 42% బీసీలకు పార్టీ పరంగా రిజర్వేషన్ కల్పిస్తామని క్యాబినెట్లో నిర్ణయం తీసుకొని, ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేయడానికి నిరసిస్తూ శుక్రవారం రోజున వేములవాడ బీసీ సంఘం కార్యాలయం ముందున వివిధ బీసీ సంఘాల నేతలు నల్ల బ్యాడ్జీలు ధరించి, భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే గార్ల చిత్రపటాలకు వినతి పత్రాలు సమర్పించి, పంచాయతీ ఎన్నికల్లో పార్టీ పర రిజర్వేషన్లు ఉపసంహరించుకోవాలని, చట్టబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బీసీ నేతలు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా పొలాస నరేందర్ మాట్లాడుతూ కామారెడ్డి బహిరంగ సభలో స్థానిక ఎన్నికలలో, విద్య, ఉపాధి, ఉద్యోగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామని బిసి డిక్లరేషన్ చేసి, అధికారంలోకి వచ్చాక కేంద్రం మెడలు వంచైనా బీసీలకు 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా, శాస్త్రీయంగా, రాజ్యాంగబద్ధంగా కల్పించి తీరుతామని పదే పదే పలు సందర్భాలలో తెలియజేయడం జరిగిందని, ఇప్పుడేమో కేంద్రానికి పంపిన బీసీ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, కోర్టులో అంగీకరించడం లేదని సీఎం చేతులెత్తేసి, పార్టీ గుర్తులు, బి ఫారాలు లేని పంచాయతీ ఎన్నికలు 42 శాతం పార్టీ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకొని ఎన్నికల ఏర్పాట్లను ముమ్మరం చేస్తుండడం విడ్డూరంగా ఉందని నరేందర్ అన్నారు. పార్టీపర రిజర్వేషన్లు ఆలోచనను విరమించుకోవాలని, బీసీలను నయవంచన చేయాలని చూస్తే బీసీలు ఊరుకునేది లేదని, రిజర్వేషన్లను పోరాడి చట్టబద్ధంగా సాధిస్తామని, మేమెంతో మాకంతా వాటా-కోట సాధించి తీరుతామని, ఆయన పేర్కొన్నారు.




అసెంబ్లీ సాక్షిగా అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్తామన్న సీఎం ఢిల్లీకి తీసుకువెళ్లి ప్రధానిని, రాష్ట్రపతిని కల్పించి కేంద్రంపై ఒత్తిడి పెంచి అవసరమైతే ఢిల్లీని దిగ్బంధించాలని, గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత తరహాలో చట్టబద్ధంగా రిజర్వేషన్లను సాధించాలని, వెనుకడుగు వేయవద్దని, బీసీలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చాలని, కోర్టులతో న్యాయపోరాటం, కేంద్రంతో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లు చట్టబద్ధంగా సాధించాలని ప్రభుత్వానికి నరేందర్ విజ్ఞప్తి చేశాడు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాది, తెలంగాణ ఉద్యమ నేత బీసీ నేత నేరెళ్ల తిరుమల గౌడ్, పట్టణ బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు తూపుకారి సత్తయ్య, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల వెంకటేష్, జిల్లా బీసీ నేతలు కదారి రాములు, చింతలకోటి రామస్వామి గౌడ్, మారం కుమార్, లింగంపల్లి దేవయ్య, ఉయ్యాల భూమయ్య, బుర్ర దశ గౌడ్, దురిశెట్టి చంద్రకాంత్, రాపల్లి రమణ, నుగురి ప్రకాశం, ముద్ర కొల గణేష్, కత్రోజు ప్రభాకర్, గోగికారి శ్రీను, సంకుర్తి భూమయ్య, మోతుకు బాలయ్య, దేవయ్య, రాజు, అన్నారపు నరసయ్య, కోరెపు రాజు, మహబూబ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# యువత సమాజ సేవలో భాగస్వామ్యులు కావాలి - శ్రీశ్రీ దేవాంత రామానుజియర్ స్వామి

,- హైదరాబాద్... ప్రముఖ సామాజికవేత్త మణిదీప్ జన్మదిన వేడుకాలు సోమాజిగూడ కత్రియా హోటల్లో ఘనంగా జరిగాయి.యువతరం అనేక సమస్యలతో పోరాడుతున్న నేటి భారతావనిలో ఒక దృఢ సంకల్పం యువత మార్పు కోసం మణిదీప్ అతిపిన్న వయసులోనే ట్రస్టును ఏర్పాటు చేసి సామాజిక సేవకు పూనుకున్నారు. కరోనా మహమ్మారి సమయంలో బయటికి రావడానికి భయపడ్డా ప్రజానీకానికి నేనున్నానంటూ, అండగా నిలబడి చలిలో పడుకునే యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశారు.అటువంటి వ్యక్తిత్వం ఉన్న మనిషి మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేలా ప్రముఖ వేద పండితులు చినజీయర్ స్వామి నుండి మొదలుకొని వారి శిష్యులందరూ ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీస్సులు ఇవ్వడంతో పాటు యువత చెడు మార్గాన్ని వదిలి మణిదీప్ లాంటి యువ సామాజికవేత్తను స్ఫూర్తిగా తీసుకొని విద్యా ఉద్యోగంలో రాణించడంతోపాటు సమాజ సేవలో కూడా వారి వంతు పాత్ర పోషించేలా ప్రతి యువకుడు యువతీ కృషి చేయాలని ఈ సందేశం ప్రతి కుటుంబం అందిపుచ్చుకోవాలని సేవా మార్గం తో కలిగే సంతృప్తి సంపాదనలో ఉండదనే విషయాన్ని గుర్తిరగాలని సందేశాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు,రెడ్ క్రాస్ సొసైటీ భీమిరెడ్డి,నగరంలోని వివిధ స్వచ్ఛంద సేవకులు, ఇదే హోటల్లో ఓ కార్యక్రమానికి విచ్చేసిన విదేశీ యువతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com